## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اسۡتَجَابُوۡا لِرَبِّہِمۡ وَاَقَامُوا الصَّلٰوۃَ ۪ وَاَمۡرُہُمۡ شُوۡرٰی بَیۡنَہُمۡ ۪ وَمِمَّا رَزَقۡنٰہُمۡ یُنۡفِقُوۡنَ

అనువాదం: తమ ప్రభువు పిలుపుపై ఉపస్థితులగు వారు ప్రార్థన (నమాజ్)ను స్థిరపరుచువారి సమస్య పరస్పర సలహాతో పరిష్కరింపబడును. మేము వారికి ప్రసాదించిన దానిలో నుండి ఖర్చు చేయుదురు. ( అష్షోరా: 39)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)


సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 10

సంచిక : 07-08

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

13-20 ఫిబ్రవరి 2025 క్రీ, శ. 13-20 తబ్లీఘ్ 1404 హి, శ. 14-21 షహబాన్ 1446 హి,ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

# భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అనుహ్.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:**

بِاِلْہَامِ اللّٰہِ تَعَالٰی وَاِعْلَامِہٖ عَزَّوَجَلَّ "సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُہٗ وَعَزَّ اِسْمُہٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అమ్మవాయిల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. ముద్దుల కుమారుడు, గౌరవించబడు కుమారుడు. مَظْہَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ۔ مَظْہَرُ الْحَقِّ وَالْعَلَاءِ۔ کَاَنَّ اللّٰہَ نَزَلَ مِنَ السَّمَاءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వర త్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు అతని ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. (وَکَانَ اَمْرًا مَّقْضِیًّا)

**(మజ్మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100. ప్రకటన 20 ఫిబ్రవరి 1886 )**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

విషయ సూచిక


భవిష్యవాణి ముస్లేహ్ మౌవూద్ రజి 1

సంపాదకీయం 2

జుమా ప్రసంగం 30 ఆగష్టు 2024 3

మస్జిద్ ఫజల్ శంకుస్థాపన, నిర్మాణం, ప్రారంభోత్సవం : 9

చిన్న చిన్న విషయాలకే విడాకులు తీసుకోవడం సరికాదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి. 14

జుమా ప్రసంగం ముస్లేహ్ మౌవూద్ దినోత్సవంను పురస్కరించుకొని 16


## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా గారి వైభవోపేతమైన స్థాయి మరియు అంతస్థు.

ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి స్వీకరించబడిన దుఆకు ఒక గొప్ప వైభవంతమైన నిదర్శనం. హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం గారి దుఆల వలన బహిర్గతమైన హుజూర్ (అ) గారి మరికొన్ని సంకేతాలు కూడ ఉన్నాయి. ఉదా॥ లేఖ్రామ్ సంకేతం, నిస్సందేహముగా ఈ సంకేతము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనం నకు ఒక బలమైన ఆధారము. కాని ముస్లేహ్ మౌవూద్ సంకేత బహిర్గతంనకు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇతర దుఆల ఆమోదిత సంకేతాలకు చాలా పెద్ద వ్యత్యాసం ఉన్నది. ఈ సంకేతం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 40 రోజుల వరకు తమ నగరం నుండి దూరంగా ఉన్నటువంటి మరొక ప్రాంతంలోని ఇంట్లో ఒంటరిగా, ప్రపంచంతో సంబంధాలను వీడి హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆస్థానంలో విలపిస్తూ దుఆలు చేశారు. మరియు దైవ స్మరణలో లీనమైపోయారు. వాటి ఫలితముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ కరుణాప్రదమైన సంకేతాన్ని అనుగ్రహించాడు. దుఆలు ఆమోదించబడిన ఫలితముగా బహిర్గతమైన ఇతర సంకేతాలు కూడ నిస్సందేహముగా ఆయాస్థానాల దృష్ట్యా గొప్పవే అయినను ఈ సంకేత పరిణామాలు మాత్రం చాలా విశృత స్థాయిలో వ్యాపించి ఉన్నాయి. వాటిని అంచన వేయడం చాలా కష్టం.

దుఆల ఫలితముగా ఇలాంటి సంకేతాలు ప్రపంచ చరిత్రలోనే మూడు సార్లు బహిర్గతమైనట్లుగా మనకు తెలుస్తుంది. (1) మొదటి సంకేతం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ. ఈ అవతరణ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి దుఆల ఫలితముగా జరిగింది. ఈ సంకేతం ఈ క్రింద పేర్కొనబడే సంకేతాలన్నింటిలో అత్యంత వైభవమైనది, ఉన్నత స్థాయికి చెందినది.

(2) రెండవ సంకేతం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ సంకేతం. ఈ సంకేతం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కోసం చేసిన దుఆల ఫలితముగా వెలుగులోకి వచ్చింది. ఈ సంకేతం ఇలాంటి ప్రత్యేక సంకేతాలు మరియు స్థాయి దృష్ట్యా రెండవ స్థాయికి చెందనది.

(3) ఈ ప్రపంచంలో ఆమోదించబడిన దుఆల ఫలితముగా బహిర్గతమైన మూడవ వైభవోపేతమైన సంకేతము ముస్లేహ్ మౌవూద్ రజి జనన సంకేతం. ఈ సంకేతం తన స్థాయి పరంగా మూడవ స్థానంలో ఉన్నది. ఈ దుఆ ఫలితముగా జన్మించిన ఆ మహోన్నతుడు ఎంతటి గొప్పవాడో. ఆ గొప్పదనాన్ని 40 రోజుల దుఆల తరువాత హుజూర్ అలైహిస్సలాం పై హొషియార్ పూర్‌లో అవతరించిన ఆ దైవవాణి యొక్క ఈ పదాల ద్వారా మనం అర్థం చేసుకోవచ్చును. ఆ దైవవాణిని ఫిబ్రవరి 20వ తేదినాటి పత్రికా ప్రకటనలో ప్రచురించడం జరిగింది. దేవుని వాక్యములో విపరీతములు ఉండవు. కావున మనం ముస్లేహ్ మౌవూద్ రజి ఘనతను సరైన విధముగా అంచనా వేయదలచినచో మనం ముందుగా ఆ భవిష్యవాణి పదాలను చదవవలసి ఉంటుంది. ఆ మహోన్నతుని విశిష్టతలను, మహత్యములను, లక్ష్యములను ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. కావున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత దుఆల ఫలితముగా ఈ ప్రపంచంలో అవతరించిన మహోన్నతుడు ముస్లేహ్ మౌవూద్ యే. వారిని గూర్చిన ప్రస్తావనయే ఈ భవిష్యవాణి పదాలలో గలదు. ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారే అని సంకేతాలు, ఆధారాలతో నిరూపించడమే కాకుండా అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు కూడ పెద్ద ఎత్తున హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియే ఈ భవిష్యవాణికి అర్హులు అని సాక్ష్యాన్నిస్తున్నాయి. ఎందుకనగా ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి పక్షంలోనే ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడుతున్నాయి, పూర్తి గావించబడ్డాయి. వాటిని పరిశీలించిన ఏ న్యాయబద్ధుడు కూడ వాటిని ఈ విషయాన్ని తిరస్కరించలేడు. అంతేగాకా ఈ భవిష్యవాణిలో ప్రస్తావించబడిన అంశాలన్నింటిని పూర్తిచేయడం ఏ మానవునికి సాధ్యం కాదు. కేవలం అల్లాహ్ తాలాయే పూర్తి చేయగలడు. కావున అల్లాహ్ తాలాయే ఈ అంశాలన్నింటిని పూర్తి చేసి, భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి ఈ మహ్మూద్‌యే (నా తల్లిదండ్రులు అంకితం అవుదురు గాకా!) అని ఆకాశం నుండి సాక్ష్యాన్ని ఇచ్చాడు. మొత్తానికి ఒక వ్యక్తి యొక్క సత్యతకు అన్నిటికంటే గొప్ప సాక్ష్యం దేవుని సహాయ సహకారాలు. ఈ సహాయ సహకారాలు ఎంతో స్పష్టముగా హుజూర్ (రజి)కు అందించబడ్డాయి.

హజ్రత్ మహ్మూద్ అయ్యదహుల్లాహ్ తాలాయే ముస్లేహ్ మౌవూద్ అని సాక్ష్యమునిచ్చు మరొక అంశమేమనగా దేవుని వ్యవహార శైలి. దేవుడు తన వాగ్దాతలతో గతంలో వ్యవహరించినట్లుగానే హుజూర్ (రజి)తో కూడ వ్యవహరించాడు. ప్రపంచ సంస్కరణ కోసం దేవుని నుండి అవతరించునట్టి వాగ్దాతల పట్ల దేవుని సాంప్రదాయమేమనగా వారి జాతికి చెందిన ప్రముఖ నాయకులు వారికి వ్యతిరేకముగా నిలబడడం. పైగా వారందరు కలిసి అట్టి వాగ్దాతను అపజేయుడిగా మార్చుటకు తమసాయశక్తుల ప్రయత్నించడం. హజ్రత్ మూసా అలైహిస్సలాం కాలంలో అందరి కంటే గొప్ప వ్యక్తిగా ఫిర్ఔన్ భావించబడేవాడు. కావున అతడే హజ్రత్ మూసా (అ)ను వ్యతిరేకించుటకు ముందు నిలబడ్డాడు. అంతేగాకా అతడు హజ్రత్ మూసా (అ) మరియు వారి జాతి ప్రజలను నాశనం చేయుటకు తన సాయశక్తుల ప్రయత్నించాడు. అదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలంలో యూద మతస్థుల మతగురువు, ప్రముఖ నాయకుడి పేరు కాయిఫా. అతడు హజ్రత్ ఈసా (అ)ను హింసించుటకు చాలా ప్రయత్నించాడు. అదే విధముగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మక్కాకు చెందిన ఖురైష్‌ల నాయకుడిగా అబూజహల్ ఉండేవాడు. అతడు కూడ హుజూర్ (స) ను వ్యతిరేకించే బాధ్యతను తన నెత్తిన వేసుకున్నాడు. మరల చూసుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో ముసల్మానులకు నాయకత్వంను మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు నజీర్ హుస్సేన్ దెహల్విలు వ్యతిరేకించు బాధ్యతలను తమ నెత్తిన వేసుకున్నారు. కావున దేవుని దైవవాణిలో వారి పేర్లు ఫిర్ఔన్ మరియు హామాన్ అని పేర్కొనబడ్డాయి. మరల చూసినచో ఏ విధముగానైతే గతంలో ఆయా కాలానికి చెందిన అవతారులకు భిన్నముగా ఆ కాలపు నాయకులు, ప్రముఖ వ్యక్తులు ఎలా నిలబడ్డారో అదే విధముగా ఆఁ పూర్తిగా అదే విధముగా దేవుని సాంప్రదాయానికి అనుగుణంగా మహ్మూద్ కాలం రావడంతో అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన చాలా సుప్రసిద్ధమైన వ్యక్తిహుజూర్ (రజి)కు వ్యతిరేకముగా నిలబడ్డాడు. ఈ విధముగా ఆ వ్యతిరేకుడు కూడ తన వ్యవహారశైలితో " ఇప్పుడు నిలబడు వ్యక్తియే అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు (అలైహిస్సలాతు వస్సలాం) తెల్పిన వాగ్దాత " అని ప్రకటన చేశాడు.

హజ్రత్ ఫజ్లే ఉమర్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలాఆ బినస్రిహిల్ అజీజ్ గారి నిజమైన వైభవాన్ని బహిర్గతం చేయు మరొక అంశం ఏమిటనగా, (20 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

జర్మనీ జల్సాకు ముందు జుమా ప్రసంగంలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను గూర్చిన ఘట్టాల ప్రస్తావన కొనసాగుచుండెను. ఆ క్రమంలో హజ్రత్ ఆయిషా రజి గారి ఇఫ్క్ ఘటనను ప్రస్తావించడం జరిగింది.

ఈ విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా హెచ్చరికలతో కూడిన శిక్షా భవిష్యవాణులను ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం మరియు దుఆలు, దాన ధర్మాల వలన క్షమించివేయు స్వభావంను తనలో కల్గియున్నాడు. కావున మానవులను కూడ అట్టి విధమైన సుగుణాలను అలవర్చుకొమ్మని నేర్పించాడు.

"హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారిపై నిందారోపణ మోపడానికి గల ప్రధాన కారణము ఏమిటి? అని మనం ఆలోచించాలి.

ఈ నిందారోపణ చేయడానికి గల కారణాలు రెండే రెండు ఉండవచ్చును. ఒకటి నవూజ్‌బిల్లాహ్ ఈ ఆరోపణ నిజమై ఉండాలి. కాని ఈ విషయాన్ని ఏ విశ్వాసి కూడ ఒక్క క్షణం కోసం కూడ నిజమని స్వీకరించడు. ప్రత్యేకించి అల్లాహ్ తాలా తన వైపు నుండి ఇలాంటి దుశ్చర్యలను ఖండించిన తరువాత ఎవరు కూడ ఆమోదించరు.

ఇకపోతే రెండవ కారణం బహుశా ఇదై ఉండవచ్చును. అనగా కొందరు వ్యక్తులకు తలవంపులు తీసుక రావడం కోసం హజ్రత్ ఆయిషా రజిపై నిందారోపణ చేయవచ్చును. కావున ఇప్పుడు ఎవరెవరికి నష్టాన్ని కల్గించడం వలన కపట విశ్వాసులకు లేదా వారి నాయకులకు ప్రయోజనం చేకూరుతుందో, ఎవరి ఎవరిపై ఈ విధముగా కపట విశ్వాసులు తమ ప్రతీకారాన్ని తీర్చుకోవచ్చునో చుద్దాం.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి హజ్రత్ ఆయిషా రజితో ఇలా అన్నారు. "ఓ ఆయిషా రజి! నా తరువాత అబూబకర్ రజిను నా ప్రతినిధిగా నియమించాలని నేను అనుకున్నాను. కాని అల్లాహ్ మరియు విశ్వాసులు అబూబకర్ రజిను కాకుండా మరెవరిని ఎన్నుకోరని అర్థమైనది. అందుకే నేను ఏమి మాట్లాడడం లేదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " ప్రవక్తలు అలైహిముస్సలాంల పరిస్థితులు కూడ ఇలాగే ఉంటాయి. అల్లాహ్ తాలా ఏదేని విషయాన్ని గూర్చి సమాచారం అందించినచో వారు దాని నుండి దూరముగా వెళ్ళిపోతారు లేదా దానికి అనుగుణముగా నడుచుకుంటారు. చూడండి!. ఆయిషా రజి యల్లాహు అల్‌హా పై మోపిన నిందారోపణలో అల్లాహ్ తాలా ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి సమాచారంను అందించలేదు.

హజ్రత్ ఆయిషా రజిపై నిందారోపణ చేయడం వలన ముగ్గురు వ్యక్తులకు కొరడా శిక్షను విధించడం జరిగింది. వారిలో ఒకరు హస్సాన్ బిన్ సాబిత్ కాగా, వీరు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలపు గొప్ప కవి. మరొకరు మిస్తహ, వీరు హజ్రత్ ఆయిషా రజి గారి పిన్నాన్న మరియు హజ్రత్ అబూబకర్ రజి గారి పిన్నమ్మ కుమారుడు. అతడు ఎంత పేదవాడనగా, హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లోనే ఉండేవారు. అక్కడే భోజనం చేసేవారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి దుస్తువులు కుట్టించేవారు, మరొక మహిళ కూడ వారికి తోడుగా ఉన్నారు.

జర్మనీ జల్సాను గూర్చి కేవలం ఈ విషయాన్ని గూర్చియే ప్రస్తావించుతాను. జల్సాలో పాల్గొన్నవారు, అన్యమతస్థులు, మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నవారు అందరు చాలా గొప్పగా మంచి అనుభూతులను వ్యక్తపరిచారు. ఎంతో సంతోషాన్ని ప్రదర్శించారు. ఏర్పాట్ల విషయంలో కూడ చాలా ప్రశంసించారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 ఆగష్టు 2024 ( 30 జహూర్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

జర్మనీ జల్సాకు ముందు జుమా ప్రసంగంలో ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రను గూర్చిన ఘట్టాల ప్రస్తావన కొనసాగుచుండెను. ఆ క్రమంలో హజ్రత్ ఆయిషా రజి గారి ఇఫ్క్ ఘటనను ప్రస్తావించడం జరిగింది. ఈ విషయంను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా హెచ్చరికలతో కూడిన శిక్షా భవిష్యవాణులను ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం మరియు దుఆలు, దాన ధర్మాల వలన క్షమించివేయు స్వభావంను తనలో కల్గియున్నాడు. కావున మానవులను కూడ అట్టి విధమైన సుగుణాలను అలవర్చుకొమ్మని నేర్పించాడు. ఖుర్ఆన్ షరీఫ్ మరియు అహదీస్‌ల ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ ఆయిషా రజి యల్లాహు అన్‌హా గారిని గూర్చి కపట విశ్వాసులు కేవలం తమ దుర్గుణాల కారణముల వాస్తవానికి భిన్నముగా వారిపై నిందారోపణ చేశారు. ఈ దుష్టత్వంలో కొంతమంది అమాయ అనుచరులు కూడ వారిలో కలిసిపోయారు. అలాంటి వారిలో హజ్రత్ అబూబకర్ రజి గారి ఇంట్లో ప్రతి రోజు రెండు పూటలు భోజనం చేయునట్టి ఒక అనుచరుడు గలడు. హజ్రత్ అబూబకర్ రజి అతడు చేసిన తప్పువలన హెచ్చరికతో కూడిన శిక్షను ప్రకటిస్తూ అతడు చేసిన ఇట్టి పనికి శిక్షగా నేను ఇకపై అతనికి భోజనం పెట్టను అని ప్రమాణం చేశారు. అప్పుడు **వల్ యఅఫూ వల్ యస్ఫహూ అలలా తుహిబ్బూన అన్ యఘ్ఫిరల్లాహు లకుం వల్లాహు ఘఫూరు ర్రహీం (అన్నూర్ :23)** అనే సూక్తి అవతరించింది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి తమ ప్రమాణంను రద్దు చేసుకొని మొదట ఏర్పాటు చేసినట్లుగానే క్రమంగా భోజనం ఏర్పాట్లు చేశారు. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "ఈ కారణం చేతనే ఇస్లామీయ సుగుణాలలో ప్రత్యేకమైన గుణమేమనగా, ఒకవేళ ఎవరినైన భయపెట్టుటకు ఏదేని ప్రమాణం చేసినచో, దానిని రద్దు చేసుకోవడం కూడ ఉత్తమమైన గుణముగానే భావించబడుతుంది. ఉదా॥ ఒకవేళ ఎవరైన తన సేవకుని తప్పుకు శిక్షగా 50 కొరడాలు ఝుళిపిస్తాను అని ప్రమాణం చేసినచో, ఆ సేవకుడు తన తప్పును స్వీకరించి క్షమాపణలు కోరినచో, అతనిని క్షమించి వేయడం ఇస్లాం సాంప్రదాయం అనబడుతుంది. అంతేగాకా ఇది అల్లాహ్ సుగుణాలను మానవుడు అలవర్చుకోవడం అనబడుతుంది. అంతేగాని ఆ శిక్షను తగ్గించకూడదు. పూర్తిగా క్షమించివేయాలి. ధర్మబద్ధమైన వాగ్దాన తప్పిదం పాపం అవతుంది కాని,

భయపెట్టుటకు చేసిన ప్రమాణాన్ని వీడినచో అది పాపము అనబడదు. ”

**(జమీమా బరాహీనే అహ్మదియ్య భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 21, పేజి 181)**

హజ్రత్ మిర్జా బషీర్ సాహెబ్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో నిందారోపణ ఘటనను గూర్చి బుఖారికి చెందిన కథనమును ఆధారము చేసుకోని ఈ విధముగా వ్రాసారు. “ ఈ ఘటన విషయంలో మిగిలిన కథనాల కంటే ఈ కథనము చాలా స్పష్టముగా, చాలా వివరముగా పేర్కొనబడింది. ఈ ఘటనను గూర్చి ఇతర కథనాలలో ముక్కలు ముక్కలుగా ఉన్నటు వంటి వృత్తాంతం ఈ కథనములో మాత్రం ఒకేచోట సమకూర్చబడింది. ఈ కారణమే గాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కుటుంబ జీవనం గూర్చి కూడ మనకు వివరముగా తెలుస్తుంది. ఇటు వంటి అవకాశాన్ని ఏ రచయిత చేయి జార్చుకోలేదు. కథనము దృష్ట్యా చూసినను ఎంతో ఉన్నతమైనదిగా, ఎలాంటి అనుమానాలకు చోటు లేనిదిగా కనిపిస్తుంది. ఇక కపట విశ్వాసుల వైపు నుండి ప్రారంభించబడిన ఈ నిందారోపణ ఎంత పెద్ద కుట్రనో ఆలోచించవలసిన విషయం. ఇందులో కేవలం ఒక పవిత్రురాలి, అత్యున్నతమైన నిష్టాపరత, ధార్మికత కల్గిన మహిళమూర్తిపై ఆరోపణ చేయడమే ఉద్దేశం కాదు. నిజానికి పరోక్షముగా పవిత్రుడైన ఇస్లాం సంస్థాకుల గౌరవ మర్యాధలను, ప్రతిష్టలను నాశనం చేయాలని, ఇస్లామీయ సమాజంలో ఒక భయంకరమైన భూకంపాన్ని సృష్టించాలని వేసుకున్న పన్నాగం ఇది. కపట విశ్వాసులు ఈ నీచమైన, నికృష్టమైన ఆరోపణను ఎంత వ్యూహాత్మకముగా ప్రచారం చేశారంటే వారి ప్రచార ధాటికి కొంత మంది అమాయక అనుచరులు కూడ వారి కుట్రలకు ప్రభావితులై వారి చెరలో చిక్కి మోసపోయారు. ” వారి ఎత్తుగడలలో, మోసాలలో చిక్కుకున్నారు. “ అలాంటి వారిలో ప్రముఖ కవి అయినా హస్సాన్ బిన్ సాబిత్ రజి , హమ్నా బిన్త్ జహష్ సోదరి జైనబ్ బిన్ జహష్ మరియు మిస్తహ బిన్ ఉసాసాల పేర్లు ప్రత్యేకముగా వినిపిస్తాయి. అయినా హజ్రత్ ఆయిషా రజి గారి ఉత్తమ సుగుణాలను చూసినచో వారు రజి ఆ అమాయక అనుచరులందరిని క్షమించి వేశారు. వారిని గూర్చి తమ మనస్సులో ఎలాంటి కోపాన్ని, ఆక్రోషాన్ని దాచుకోలేదు. ఈ క్రమంలోనే ఒక కథనములో ఇలా గలదు. తరువాత కాలంలో హస్సాన్ బిన్ సాబిత్ రజి హజ్రత్ ఆయిషా రజిను గారిని పలుకరించుటకు ఎప్పుడు వెళ్ళిన కూడ హజ్రత్ ఆయిషా రజి గారు మాత్రం ఎంతో సంతోషంగా, చురుకుగా, మర్యాదగా వారిని పలుకరించేవారు. ఒకసారి వారు హజ్రత్ ఆయిషా రజి గాని పలుకరించుటకు వచ్చారు. ఆ సమయంలో మస్రూఖ్ అనే పేరుగల ఒక ముసల్మానుడు కూడ అక్కడే ఉన్నాడు. మస్రూఖ్ చాలా ఆశ్చర్యముతో ఇలా అడిగాడు. “ ఆం ! మీతో మాట్లాడడానికి మీరు హస్సాన్ కు అనుమతినిస్తున్నారా?. ” అందుకు హజ్రత్ ఆయిషా రజి “ వదిలి వేయుము. పాపం అతడు కంటి సమస్యలలో చిక్కుకున్నాడు. ఇది ఏమైనా తక్కువ శిక్షయా? ” అని సమాధానం ఇచ్చారు. వారి కన్నులకు ఏదో జబ్బు చేసి చూపు పోయింది. మరల హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. “హస్సాన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పొగడుతూ, అవిశ్వాసులకు వ్యతిరేకముగా పద్యాలు పాడిన విషయాన్ని నేను మర్చిపోలేను .”

ఆ తరువాత వారు రజి హస్సాన్ రజికు అనుమతిని ఇవ్వగా వారు వచ్చి కూర్చున్నారు. ఆ తరువాత హజ్రత్ ఆయిషా రజి గారిని పొగుడుతూ ఒక పంక్తిని పాడారు.

**హసానున్ రజానున్ మా తుజన్ను బిరీబహీన్**

**వ తుస్‌బిహు ఘర్‌సా మిన్ లుహూమిల్ ఘవాఫిలి**

అనగా వారు ఒక పవిత్రమైన, పరిశుద్ధమైన మహిళమూర్తి మరియు వివేకం, విజ్ఞానం కల్గినవారు.

అన్ని రకాల అనుమానాలు, సంకోచాల నుండి ఎంతో ఉన్నతమైన స్థాయి గలవారు మరియు అమాయక, అజ్ఞాన మహిళల మాసంను భుజించని వారు.

అనగా మహిళలను గూర్చి ఎలాంటి ఆరోపణలు చేయరు, వారిని గూర్చి ఎలాంటి చెడు మాట్లాడరు. హజ్రత్ ఆయిషా రజి ఈ పంక్తిని విన్న తరువాత ఇలా అన్నారు. వలాకిన్ అన్‌త. మరొక కథనములో లస్‌త కజాలిక అని పలికినట్లు గలదు. అనగా నీ పరిస్థితి ఏమిటి?. నీవు ఇలాంటి విశిష్టతలను కల్గి లేవు కదా! అనగా నీవు నాలాంటి అమాయకురాలిపై ఆరోపణ చేయువారిలో ఉన్నావు కదా! అని అర్థం. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి మరల ఇలా వ్రాసారు: ప్రాచ్య శాస్త్రవేత్త అయినా ముయూర్ సాహెబ్ పై కథనమును ఆధారం చేసుకోని ఈ విధముగా వ్రాసాడు. ముయూర్ యొక్క అరబీ పరిజ్ఞానం మరియు అసూయ ను ఈ కవిత్వపు పంక్తి అనువాదం ద్వారా అర్థం చేసుకోవచ్చును. ఈ పంక్తికి తప్పుడు మరియు వ్యాకరణమునకు భిన్నముగా అనువాదం చేశాడు. హస్సాన్ రజి హజ్రత్ ఆయిషా రజి గారి సున్నితమైన శరీరాకృతిని గూర్చి పొగిడాడు అని, అందుకు హజ్రత్ ఆయిషా రజి అతని ఇట్టి కవిత్వంపై అతనిని మందలించారు అని పేర్కొన్నాడు. ”

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా వ్రాసారు. “ ....ముయూర్ సాహెబ్ ఈ ఘటనను ప్రస్తావించుతూ మరికొన్ని తప్పులు చేశాడు. ఉదా॥ అతడు ఇలా వ్రాసాడు. సఫ్వాన్ రజి మరియు హజ్రత్ ఆయిషా రజి మార్గ మధ్యలో సైన్యం వద్దకు చేరుకోలేదు. తరువాత వారు వేరుగా మదీనాకు చేరుకున్నారు. వాస్తవానికి ఇది కూడ తప్పు. నిరాధారమైన ఆరోపణ. ఎందుకనగా హదీస్ మరియు చారిత్రాత్మక గ్రంథాలలో సఫ్వాన్ రజి మరియు హజ్రత్ ఆయిషా రజి కొన్ని గంటల వ్యవధిలోనే మార్గ మధ్యలో ఉన్నటు వంటి సైన్యం వద్దకు చేరుకున్నారు అని ఎంతో స్పష్టముగా ఏకీభవిస్తూ పేర్కొనబడింది. ” మరల అతడు ఇలా వ్రాసాడు “కాని అసలైన అపవాదు నుండి ముయూర్ సాహెబ్ హజ్రత్ ఆయిషా రజి గారి నిరపరాధిత్వంను అంగీకరించడం అతి పెద్ద భాగ్యం.” ఈ విషయాన్నే ఇలా వ్రాసాడు. “ ఆయిషా రజి పూర్వపు మరియు తదుపరి జీవితం మనకు తెల్పునదేమనగా వారు ఈ ఆరోపణల నుండి పవిత్రముగా బయటపడ్డారు. ” వాస్తవానికి విజ్ఞతతో చూసినా, పరిస్థితులను చూసిన ఈ ఆరోపణ అసత్యమైనదని, పూర్తిగా తప్పుడు ఆరోపణ అని నిరూపితమైనది. ఎందుకనగా హజ్రత్ ఆయిషా రజి సైన్యం నుండి తప్పిపోయారు, ఆ తరువాత సఫ్వాన్ రజి వెంట కొంత సమయంలోనే సైన్యం వద్దకు చేరుకున్నారు అనే ఏకీభవ కథనము ముందు ఆరోపణ చేయువారి వద్ద ఎలాంటి ఖచ్చితమైన ఆధారము, సాక్ష్యము లేనేలేదు. అనగా వారి వద్ద ఎలాంటి సాక్ష్యం లేదు, ఆధారము లేదు. పైగా ఆరోపణ నిరూపణ కానంత వరకు అది నిజమని ఎవరు కూడ భావించరు. ప్రత్యేకించి పరిశుద్ధ తత్వంపై జీవనంను కొనసాగించిన వారిని గూర్చి. కాని ముసల్మానుల సంతృప్తి కొరకు మరియు భవిష్యత్తులో ఇలాంటి వ్యవహారాలు ఎదురైనప్పుడు పరిష్కరించుటకు ఒక క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించుటకై అల్లాహ్ తాలా దైవవాణిని అవతరింపజేశాడు. ఆ దైవవాణి ఈ ఘటనను ఖండించడమే గాకుండా హజ్రత్ ఆయిషా రజి మరియు సఫ్వాన్ బిన్ ముఅత్తల్ గార్ల పవిత్రతను బహిర్గతం చేసింది. ఇంకా చెప్పాలంటే భవిష్యత్తులో ఇలాంటి వ్యవహారాలు ఎదురైనప్పుడు తగిన పరిష్కారం కొరకు ఒక చట్టాన్ని ప్రపంచం ముందు ప్రవేశపెట్టింది. అట్టి చట్టం ఆయా వ్యక్తుల గౌరవ మర్యాదలు, సమాజంలో శాంతి భద్రతలు , దేశపరంగా నైతిక లక్షణాలను కాపాడుటకు గొప్పగ ఆధారంగా నిలిచింది. ”

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పేజి 567-568)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు హజ్రత్ ఆయిషా రజి పై నిందారోపణలు చేయడానికి గల ప్రధాన కారణమును గూర్చి ఇలా పేర్కొన్నారు.

“హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారిపై నిందారోపణ మోపడానికి గల ప్రధాన కారణము ఏమిటి? అని మనం ఆలోచించాలి. వారికి హజ్రత్ ఆయిషా రజితో శత్రుత్వం ఉన్నది అనేది మాత్రం కారణం కాజాలదు. ఇంట్లో కూర్చొని ఉన్నటు వంటి ఒక మహిళా మూర్తి, నిజానికి వారికి రాజకీయంతో ఎలాంటి సంబంధం లేదు, న్యాయపరమైన శాఖతో సంబంధం లేదు, పదవి దారురాలు కాదు, సంపదను పంచిపెట్టేవారు కాదు, యుద్ధాలలో పాల్గొనేవారు కాదు, శత్రువు జాతులపై దండ యాత్ర చేసేవారు కాదు, నా ప్రభుత్వంలో కీలకమైన పాత్రలేదు, ఆర్థికపరమైన విషయాలలో జోక్యం చేసుకునేవారు కాదు, ఎవరి పట్ల ఎలాంటి రాగద్వేషాలు లేవు. ” వీటిలో ఏ ఒక్క విషయంతో సంబంధమే లేదు. “ కావున హజ్రత్ ఆయిషా రజితో ప్రత్యక్షముగా కుట్రలు చేయడానికి కూడ ఎలాంటి కారణం లేదు. ఈ నిందారోపణ చేయడానికి గల కారణాలు రెండే రెండు ఉండవచ్చును. ఒకటి నవూజ్‌బిల్లాహ్ ఈ ఆరోపణ నిజమై ఉండాలి. కాని ఈ విషయాన్ని ఏ విశ్వాసి కూడ ఒక్క క్షణం కోసం కూడ నిజమని స్వీకరించడు. ప్రత్యేకించి అల్లాహ్ తాలా తన వైపు నుండి ఇలాంటి దుశ్చర్యలను ఖండించిన తరువాత ఎవరు కూడ ఆమోదించరు. ఇకపోతే రెండవ కారణం బహుశా ఇదై ఉండవచ్చును. అనగా కొందరు వ్యక్తులకు తలవంపులు తీసుక రావడం కోసం హజ్రత్ ఆయిషా రజిపై నిందారోపణ చేయవచ్చును. కావున ఇప్పుడు ఎవరెవరికి నష్టాన్ని కల్గించడం వలన కపట విశ్వాసులకు లేదా వారి నాయకులకు ప్రయోజనం చేకూరుతుందో, ఎవరి ఎవరిపై ఈ విధముగా కపట విశ్వాసులు తమ ప్రతీకారాన్ని తీర్చుకోవచ్చునో చుద్దాం. చిన్న పాటి ఆలోచన ద్వారా కూడ ఈ విషయం అర్థమవుతుంది. ” కొద్దిగా ఆలోచించిన కూడ వాస్తవం అర్థమవుతుంది. “ హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాపై

నిందారోపణ చేసి ఇద్దరు వ్యక్తులపై ప్రతీకారం తీర్చుకోవచ్చును. ఒకరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొకరు హజ్రత్ అబూబకర్ రజి. ఎందుకనగా ఒకరు హజ్రత్ ఆయిషా రజి గారికి భర్త, మరొకరు తండ్రి. వీరువురికి చెడ్డపేరు తీసుకరావడం వలన రాజకీయ పరంగా మరియు శత్రుత్వం పరంగా కొంత మందికి ప్రయోజనం చేకూరుతుంది. లేదా వారి తలవంపులతో ఇతరులకు మేలు కలుగవచ్చును. అంతేగాని హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారికి చెడ్డపేరు తీసుకరావడం వలన ఎవరికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఒకవేళ ఎవరికైన ప్రయోజనం కల్గదలచినచో ఎక్కువలో ఎక్కువగా వారి సవితులకు ఉండవచ్చును. " అనగా వారి సవితి అనగా హుజూర్ (స) గారి ఇతర సతీమణులకు ఉండవచ్చునని భావించవచ్చును. " హుజూర్ (స) గారి ఇతర సతీమణులు బహుశా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హాగారి స్థాయిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో నుండి తగ్గించి, తమ ప్రేమను హుజూర్ (స) మనస్సులో నింపుకోవాలని భావించినచో భావించుకోవచ్చును. కాని చరిత్రను చూసినచో హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా గారిపై హుజూర్ (స) గారి మరే సతీమణి కూడ ఇలా వ్యవహరించినట్లు సాక్ష్యాలు లభించవు. పైగా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా గారే స్వయముగా ఇచ్చిన సాక్ష్యమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇతర సతీమణులలో ఎవరినైతే నేను నాకు పోరుగా భావించానో, నాకు పోటిగా భావించానో వారు హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్ రజి గారు. వారిని కాకుండా నేను మరెవరికి కూడ నాకు పోటిగా భావించేదానిని కాదు. " ఎందుకనగా వారే అతి చేసేవారు. " కాని హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారు ఇలా తెలిపారు. నేను జైనబ్ రజి గారి ఉపకారంను ఎన్నడు మర్చిపోలేను. ఎందుకనగా ఎప్పుడైతే నాపై నిందారోపణ చేయబడిందో అప్పుడు అందరి కంటే ముందుగా ఆ ఆరోపణను ఖండించిన వారు హజ్రత్ జైనబ్ రజి గారే. (సీరతుల్ హలబియ్యా ఘుజ్వతు బనీ ముస్తలిఖ్) . కావున ఒకవేళ హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా గారితో ఎవరికైన శత్రుత్వం ఉన్నచో అది హుజూర్ (స) గారి ఇతర సతీమణులకే ఉండవచ్చును. ఒకవేళ వారు తలచుకున్నచో ఇందులో పాల్గొనవచ్చును. త ద్వారా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా గారి స్థాయిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దృష్టిలో నుండి దిగజార్చవచ్చును. ఆపై తమ స్థాయిని పెంచుకోవచ్చును. " అనగా ఇతరులు తమ గౌరవాన్ని పెంచుకోవచ్చును. " కాని చరిత్రను చూసినచో తెలియునదేమనగా ఈ వ్యవహారంలో హుజూర్ (స) గారి ఏ సతీమణి పాల్గొనలేదు. అంతేగాక ఒకవేళ ఎవరినైన అడిగినచో " అనగా హజూర్ (స) గారి సతీమణులలో ఎవరిని అడిగినా కూడ వారు " హజ్రత్ ఆయిషా రజిను పొగిడేవారు. మొత్తానికి చూసినచో ఏ పురుషుడికి కూడ ఏ స్త్రీతో ఎలాంటి శత్రుత్వం ఉండదు. కావున హజ్రత్ ఆయిషా రజిగారిపై నిందారోపణ చేయడానికి గల కారణం ఒకటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ఈర్ష్యయే కారణమై ఉండాలి. లేదా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి పట్ల ఉన్నటు వంటి ఈర్ష్యయే కారణమై ఉండాలి. ఇక వాటి ఆంతర్యమును చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు లభించినటు వంటి స్థాయి, ఘనతను ఆరోపణలు చేయు వారు ఏ విధముగాను లాక్కోనలేరు. ఆరోపణ చేయువారికి ఉన్న భయమేమిటనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ఎక్కడ మనం మన ఆశయాలను నెరవేర్చుకోలేమో అనే భయమే ఉండి ఉంటుంది. అంతేగాకుండా హుజూర్ (స) తరువాత ఖలీఫాగా ఎన్నుకోబడుటకు ఎవరైన అర్హులు ఉన్నచో వారు హజ్రత్ అబూబకర్ రజి గారే. కావున వారు ఈ భయాన్ని అర్థం చేసుకోని ఉద్దేశపూర్వకముగానే వారు హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణలు చేశారు. తద్వారా హజ్రత్ ఆయిషా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దృష్టిలో నుండి దిగజారిపోవలెను. అలా దిగజారిపోవడం వలన ముసల్మానులలో హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి పేరు ప్రతిష్టలు కూడ దిగజారిపోతాయి , ఫలితముగా ముసల్మానులు వారి విషయంలో ఆపోహకు గురైపోతారు, వారి పట్ల ఉన్నటు వంటి అభిమానంను వదిలివసుకుంటారు. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫా అయ్యే అవకాశం చేజారిపోతుంది అని ఆరోపకులు భావించారు. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా హజ్రత్ ఆయిషా రజిపై మోపిన ఆరోపణను ఖండించిన తరువాత ఖిలాఫత్‌ను గూర్చిన ప్రస్తావనయే చేశాడు. " ఖుర్‌ఆన్ షరీఫ్‌లోని అన్నూర్ అధ్యాయంలో వివరముగా గలదు.

హదీస్‌లలో ఎంతో స్పష్టముగా కూడ ఈ విషయం ప్రాస్తవించబడింది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఎవరికైన ఉన్నత స్థానం ఉన్నచో అది అబూబకర్ రజికే ఉన్నదని అనుచరులు పరస్పరం మాట్లాడు కునేవారు, చర్చించుకునేవారు.

**(అబూ దావూద్, కితాబు సున్నత్ బాబ్ ఫీ తఫ్‌జీల్)**

హదీస్‌లలో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి హజ్రత్ ఆయిషా రజితో ఇలా అన్నారు. "ఓ ఆయిషా రజి! నా తరువాత అబూబకర్ రజిను నా ప్రతినిధిగా నియమించాలని నేను అనుకున్నాను. కాని అల్లాహ్ మరియు విశ్వాసులు అబూబకర్ రజిను కాకుండా మరెవరిని ఎన్నుకోరని అర్థమైనది. అందుకే నేను ఏమి మాట్లాడడం లేదు. "

**(ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబతు బాబ్ మిన్ ఫజాఇల్ అబూ బకర్ రజి)**

అనగా అబూబకర్ రజినే ఎన్నుకుంటారు.

మొత్తానికి అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మాయీన్‌లు కూడ ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరెవరికైన గొప్ప ప్రాముఖ్యత గలదని భావించుచున్నచో వారు అబూబకర్ రజి యే అని, వారే హుజూర్ (స) గారి ఖలీఫాకు అర్హులు అని ఖచ్చితముగా భావించుకోసాగారు.

మక్కా జీవితం ఎలా ఉండేదనగా, అక్కడ ప్రభుత్వమును గాని, ఒక క్రమబద్ధీకరణ వ్యవస్థను ఏర్పాటు చేయడంను గూర్చిన ఊహాగానలే లేకుండెను. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత ప్రభుత్వంను ఏర్పాటు చేయడమైనది. కావున కపట విశ్వాసుల మనస్సులలో హుజూర్ (స) తరువాత ఎవరైన ఖలీఫాగా ఎన్నుకోబడి ఇస్లామీయ ప్రభుత్వాన్ని చాలా కాలం వరకు ఎక్కడ పాలిస్తారో, మనం ఎక్కడ శాశ్వితముగా నాశనమైపోతామో అనే భయం పట్టుకున్నది. " వ్యతిరేకులు ఇలా ఆలోచించారు. " ఎందుకనగా హుజూర్ (స) మదీనాకు రావడం వలన వారి ఆశలన్నియు ఆవిరైపోయాయి. చరిత్ర పరంగా చూసినచో మదీనాలో అరబ్‌కు చెందిన రెండు తెగలు ఉండేవి. ఒకటి ఔస్, రెండవది ఖజ్‌రజ్, వీరు పరస్పరం ఎప్పుడు పోరాడుకునేవారు. హత్యలు చేస్తూ రక్తపాతాన్ని సృష్టించేవారు. ఈ పరస్పర యుద్ధాల వలన తమ తెగల ప్రభావం ఇతరులపై నుండి తగ్గుతుందని గ్రహించిన వారు, పరస్పరం సంధిని కుదుర్చుకున్నారు. పైగా మనం ఒకరం మరొకరితో కలిసి మెలసి ఉందాం, మనలో ఒకరిని తమ రాజుగా ఎన్నుకుందాం అని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయం తరువాత వారు ఏర్పాట్లు కూడ చేసుకోసాగారు. ఈ క్రమంలో వారు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కొరకు కిరీటంను కూడ తయారు చేయమని చెప్పారు. ఈ మధ్య సమయంలో నే మదీనాకు చెందిన కొందరు హజ్ యాత్రికులు మక్కా నుండి తిరిగి మదీనాకు వచ్చారు. ఆపై చివరి కాలపు ప్రవక్త మక్కాలో అవతరించారు. మేము వారి బైఅత్ చేసి వస్తున్నాము అని వారికి తెలిపారు. అందువలన అక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వ ప్రకటనను గూర్చి చర్చలు, సంభాషణల పరం కొనసాగింది. కొన్ని రోజుల తరువాత మరికొంత మంది కూడ మక్కాకు వెళ్ళారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసి వచ్చారు. ఆపై వారు మీరు మా శిక్షణ కొరకై, ప్రచారం కొరకై ఎవరైన ఒక ముఅల్లిమ్‌ను పంపించమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభ్యర్థించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరుడిని ముబల్లిఘ్‌గా నియమిస్తూ మదీనాకు పంపించారు. ఫలితముగా మదీనాకు చెందిన చాలమంది ఇస్లాంను స్వీకరించారు. ఆ రోజులలోనే మక్కాలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు హుజూర్ (స) గారి అనుచరులను చాలా తీవ్రముగా బాధించసాగారు. అందువలన మదీనా ప్రజలు మీరు మదీనాకు రండి అని ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలిసి మదీనాకు ప్రస్థానం చేసి వచ్చారు. **(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, నబజ్ మిన్ జికరుల్ మునాఫికీన్ వ బదఅల్ ఇస్లాముల్ అన్సారి ఉక్బతుల్ ఊలా)** మరోవైపు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కొరకు తయారు చేయించబడుతున్న కిరీటం అలాగే ఉండిపోయింది. ఎందుకనగా ఎప్పుడైతే వారికి " అనగా మదీనా వారికి " ఇహపరలోకాల చక్రవర్తి లభించినప్పుడు మరొక రారాజు అవసరం వారికి లేకుండెను.

అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఎప్పుడైతే ఈ స్థితిని చూశాడో, అనగా అతడు రాజు అయ్యే అవకాశాలు కనుమరుగు కాసాగాయో అప్పుడు అతనికి తీవ్ర ఆగ్రహం కల్గింది. చూడడానికి అతడు ఇస్లాంను స్వీకరించినా కూడ ఎల్లప్పుడు అతడు ఇస్లాంకు నష్టంను కల్గించుటకే ప్రయత్నించేవాడు. ఇప్పుడు అతడు మరేదియు చేయలేడు కావున అతని మనస్సులో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత తాను మదీనాకు చక్రవర్తిగా కొనసాగవచ్చుననే

ఆశలు కలుగసాగాయి. కాని అల్లాహ్ తాలా అతని ఇట్టి ఆశలను కూడ నీరు గార్చినాడు. ఎందుకనగా అతని కుమారుడు చాలా స్వచ్ఛత గల విశ్వాసి. ఇలా చూసినచో ఒకవేళ అతడు చక్రవర్తి అయినా కూడ అతని తరువాత మరల అధికారం ముసల్మానుల చేతికి వస్తుంది. ఇవియే గాకుండా అల్లాహ్ తాలా అతనికి మరొక జట్కాను ఇచ్చాడు. అనగా ముసల్మానులలో ఒక వ్యవస్థ ప్రారంభమైనది. అందువలన ఇస్లామీయ ప్రభుత్వం ఎలా ఉంటుంది?, మీరు తరువాత ఇస్లాం పరిస్థితి ఎలా ఉండబోతుంది?, ఈ విషయంలో ముసల్మానులు ఏమి చేయాలి? అని ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక రకాలుగా ప్రశ్నించసాగారు. ఈ పరిస్థితిని చూసిన తరువాత అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్‌కు ఇంకా భయం పట్టుకున్నది. ఒకవేళ ఇస్లాం ప్రభుత్వం ఈ ఈ విధానాల పరంగా స్థాపించబడినచో , వాటిలో తన పాత్ర ఏమియు ఉండదు అని భావించి అతడు ఈ పరంపరను అడ్డుకోవలని భావించాడు. అందువలన అతడు ఆలోచించడం ప్రారంభించగా, అతనికి కనిపించిన దృశ్యమేమనగా, ఒకవేళ ఇస్లామీయ ప్రభుత్వాన్ని ఇస్లామీయ విధానాల పరంగా ఎవరైన ఏర్పాటు చేయదలచినచో అతడు అబూబకర్ రజి చేయగలడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ముసల్మానుల చూపులు కూడ వారి రజి వైపు మళ్ళుతాయి. పైగా ముసల్మానులు వారి రజిని ముసల్మానులందరిలో గొప్పవారిగా భావిస్తున్నారు. అందువలన వారి రజికి తలవంపులు తీసుకరావడం మరియు ప్రజల దృష్టిలో వారిని దిగజార్చడం, ఇంకా చెప్పాలంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో నుండి కూడ వారిని తప్పించడం వంటివి చేయడంలోనే తనకు ప్రయోజనం ఉంటుందని అతడు భావించాడు. తన దుష్టసంకల్పంను నెరవేర్చుకోవడానికి అతనికి చక్కటి అవకాశం హజ్రత్ ఆయిషా రజి గారు ఒక యుద్ధంలో వెనుకబడిపోయిన సందర్భంగా కలిసి వచ్చింది. అందువలన ఆ దుష్టుడు వారిపై అత్యంత నీచమైన నిందారోపణ చేశాడు. ఆ ఆరోపణ ఖుర్ఆన్‌కరీంలో సూచన ప్రాయంగా పేర్కొనబడినప్పటికి హదీస్‌లలో వివరముగా పొందుపర్చడం జరిగింది. ఈ నిందారోపణ ద్వారా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ యొక్క ఉద్దేశమేమనగా, తద్వారా హజ్రత్ అబూబకర్ రజి ప్రజల దృష్టిలో నుండి దిగజారిపోతారు. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కూడ వారి సంబంధాలు త్రెగిపోతాయి. ఫలితముగా ఇస్లామీయ వ్యవస్థ స్థాపించ బడడంలో బలహీనత ఏర్పడుతుంది. ఆ వ్యవస్థ తప్పకుండా ఏర్పడుతుందని, ఒకవేళ ఏర్పడినచో తన ఆశలన్ని అడియాశలై పోతాయని కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబైకు తెలుసు. .... కపట విశ్వాసులు తన మరణాన్ని ఎల్లప్పుడు దూరంగానే భావిస్తుంటారు. పైగా వారు ఇతరుల మరణాన్ని గూర్చి అంచనాలు వేస్తుంటారు. అందువలన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కూడ తన మరణానికి ఇంకా చాలా సమయం ఉన్నదని భావించసాగాడు. అంతేగాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలోనే అతడు కాళ్ళను రాకుతూ మరణిస్తాడని తెలుసుకోలేక పోయాడు. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత తానే అరబ్‌కు చక్రవర్తిని అవుతానని కలలు కనసాగాడు. కాని అతనికి అబూబకర్ రజి గారి నిష్టాపరత, ధార్మికత, సత్కర్యపు స్ఫూర్తి, వైభవం ముసల్మానులలో ఆమోదయోగ్యం కావడాన్ని చూశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివించుటకు రాని సమయంలో అబూబకర్ రజి హుజూర్ (స)కు బదులుగా నమాజ్ చదివించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏదైన ఫత్వాను అడిగి తెలుసుకునే అవకాశం లభించనప్పుడు ముసల్మానులు హజ్రత్ అబూబకర్ రజిను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ దృశ్యాలను చూసిన తరువాత భవిష్యత్తులో చక్రవర్తిని అవుతానని భావించుకుంటున్న అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌కు తీవ్ర కలవరం మొదలైంది. అందువలన ఇందుకు పరిష్కారంను అన్వేషించడం ప్రారంభించాడు. ఈ సమస్యను పరిష్కరించడం కొరకు, హజ్రత్ అబూబకర్ రజి గారి వైభవాన్ని, గౌరవాన్ని ముసల్మానుల మనస్సులో నుండి చేరపడానికి అతడు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హాపై నిందారోపణ చేశాడు. హజ్రత్ ఆయిషా రజిపై ఆరోపణ చేయడం వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ ఆయిషా రజిపై అయిష్టత పెరుగుతుంది. దాని ఫలితముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి గారి స్థాయి తగ్గిపోతుంది. వారికి ఉన్నటు వంటి గౌరవం తగ్గిపోతుంది. భవిష్యత్తులో వారు ఖలీఫాగా ఎన్నుకోబడరు అని భావించాడు. ”

**(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పేజి 519-524, అన్నూర్ అధ్యాయపు 36వ సూక్తి విశ్లేషణలో)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు నిందారోపణ ఘటనకు మరియు హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్‌కు ఉన్న అనుబంధాన్ని గూర్చి మరల ఇలా తెలిపారు. “అన్నూర్ అధ్యాయం ఆరంభం నుండి చివరి వరకు ఒకే అంశం ప్రస్తావించబడింది. ముందుగా హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారిపై చేయబడిన నిందారోపణను గూర్చి ప్రస్తావించడం జరిగింది. నిజానికి హజ్రత్ అబూబకర్ రజికు భంగం కల్గించడానికి మరియు వారి రజికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య ఉన్నటు వంటి అనుబంధాన్ని దెబ్బతీయడం కోసమే హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారిపై నిందారోపణ చేయడం జరిగింది. ఫలితముగా ముసల్మానుల దృష్టిలో వారి గౌరవం పడిపోతుంది. అప్పుడు వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ఖలీఫా కాలేకపోతారు. ఎందుకనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ గ్రహించిన విషయమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ముసల్మానులు ఎవరినైన ఎక్కువగా అభిమానిస్తున్నచో వారు అబూబకర్ రజి గారే. కావున ఒకవేళ అబూబకర్ రజి ద్వారా ఒక్కసారి ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభ మైనచో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ రాజు కావాలనుకునే కోరిక కలగానే మిగిలిపోతుంది. అందుకే అల్లాహ్ తాలా ఈ నిందారోపణను ఖండించిన వెంటనే ఖిలాఫత్‌ను గూర్చిన ప్రస్తావన చేశాడు. ఆపై ఇలా అన్నాడు. ఖిలాఫత్ రాజరికం కాజాలదు. అది కేవలం దైవ తేజస్సును సుస్థిరపర్చుటకు గల ఒక ఆధారం. అందుకే దాని స్థాపన బాధ్యతను అల్లాహ్ తాలా తన ఆధీనంలో ఉంచుకున్నాడు. ఆ అనుగ్రహం కనుమరుగైనచో ప్రవక్తుత్వ తేజస్సు మరియు దైవ తేజస్సు కూడ కనుమరుగు అవుతాయి.

కావున అతడు ఆ తేజస్సును తప్పకుండా సుస్థిర పర్చుతాడు. తాను కోరుకున్న వారిని ఖలీఫా ఎన్నుకుంటాడు. ఇంకా చెప్పదలచినచో అతడు ముసల్మానులలో ఒకరినే కాకుండే అనేక మందిని ఖిలాఫత్ ఆస్థానంపై కూర్చోబెట్టి అట్టి తేజస్సుతో కూడిన కాలాన్ని సుదీర్ఘం చేస్తానని అల్లాహ్ వాగ్దానం కూడ చేశాడు. ఒకవేళ మీరు నిందారోపణ చేయాలనుకున్నచో నిస్సందేహముగా చేయండి. మీరు ఖిలాఫత్‌ను అంతం చేయలేరు, అబూబకర్ రజిను ఖిలాఫత్ నుండి దూరం చేయలేరు. ఎందుకనగా ఖిలాఫత్ ఒక తేజస్సు. అది అల్లాహ్ తాలా యొక్క తేజస్సు బహిర్గం అవడానికి ఒక మాధ్యం. దానిని మానవుడు తన వ్యూహాలతో ఎలా అంతం చేయగలడు?. ”

**(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పేజి 526, అన్నూర్ అధ్యాయం సూక్తి 36 యొక్క విశ్లేషణ)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “ ప్రవక్తలు అలైహిముస్సలాంల పరిస్థితులు కూడ ఇలాగే ఉంటాయి. అల్లాహ్ తాలా ఏదేని విషయాన్ని గూర్చి సమాచారం అందించినచో వారు దాని నుండి దూరముగా వెళ్ళిపోతారు లేదా దానికి అనుగుణముగా నడుచుకుంటారు. చూడండి!. ఆయిషా రజి యల్లాహు అల్‌హా పై మోపిన నిందారోపణలో అల్లాహ్ తాలా ముందుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి సమాచారంను అందించలేదు. పరిస్థితి ఎక్కడికి వచ్చిందనగా హజ్రత్ ఆయిషా రజి తమ పుట్టింటికి వెళ్ళారు. ఒకవేళ తప్పు జరిగినచో ప్రాయశ్చిత్తం చేసుకో అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ సలహా ఇచ్చారు. ఈ ఘటనలను చూసినచో స్పష్టముగా అర్థమయ్యే విషయమేమనగా హుజూర్ (స)కు ఎంతో ఆవేధన ఉండేది. కాని వాస్తవం హుజూర్ (స)కు కొంత సమయం వరకు తెలియదు. ఎప్పుడైతే అల్లాహ్

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

తాలా తన దైవవాణి ద్వారా వారి నిరపరాధిత్వంను ప్రకటించాడో అనగా **అల్ ఖబీసాతు లిల్ ఖబీసీన వల్ ఖబీసూన లిల్ ఖబీసాతి వత్తయ్యిబాతు లిత్తయ్యిబీన వత్తయ్యిబూన లిత్తయ్యిబాతి** (అన్నూర్:27) అప్పుడు ఈ నిందారోపణ చేయడానికి గల అసలు కారణం తెలిసిపోయింది. దీని ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతిష్ట ఏమైన దెబ్బ తిన్నదా? ఏ మాత్రం తినలేదు. ఇలాంటి ఆలోచనలు చేయువాడు దుష్టుడు, దుర్మార్గుడు అనబడుతాడు. ఇలాంటి ఆలోచనలు అవిశ్వాసం వరకు తీసుకవెళ్ళుతాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇతర ప్రవక్తలలో ఎవరు కూడ తమకు గోప్యవిషయాలు తెలుసునని వాగ్దానం చేయలేదు. గోప్య విషయాలు కేవలం వైభవోపేతుడైన అల్లాహ్‌కే తెలుయును. ఈ ప్రజలు ప్రవక్తల సంప్రదాయాలను గూర్చి తెలుసుకున్నచో లేదా అవగాహనను పెంచుకున్నచో ఇలాంటి మూర్ఖత్వపు ఆరోపణలు ఎన్నడు చేయారు." (మల్ఫూజాత్ సంపుటి 3, పేజి 316, ప్రచురణ 2022) హుజూర్ (అ) పై ఆరోపణలు చేయు వారి నోటిని కూడ హుజూర్ (అ) మూసివేయించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగల నాయకుల మధ్య సంధిని కుదుర్చిన ప్రస్తావన కూడ గలదు. వారి ఇరువురి మధ్య కోపతాపాలు ఎక్కువగానే పెరిపోయాయి. ఒక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజుల తరువాత హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి గారి చేతిని పట్టుకొని, కొంత మంది అనుచరులను వెంట తీసుకోని బయలుదేరినారు. ఆపై హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంత సమయం ముచ్చటించారు. హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి భోజన ఏర్పాట్లు చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి మరియు ఇతర అనుచరులు కలిసి ఆ భోజనాన్ని భుజించారు. ఆ తరువాత హుజూర్ (స) అక్కడి నుండి బయలుదేరినారు. ఆ తరువాత కూడ హుజూర్ (స) కొన్ని రోజుల వరకు వేచి ఉన్నారు. కొన్ని రోజుల తరువాత హుజూర్ (స) మరల హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి చేతిని పట్టుకొని మరి కొంత మంది అనుచరులను వెంట తీసుకోని బయలుదేరినారు. అలా హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఇంటికి చేరుకున్నారు. కొంత సమయం వరకు ముచ్చటించారు. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి భోజన ఏర్పాట్లు చేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి, ఇతర అనుచరులు అందరు కలిసి భోజనం చేశారు. ఆ తరువాత హుజూర్ (స) తిరిగి వచ్చారు. హుజూర్ (స) అలా ఎందుకు చేశారనగా, ఏ విషయం వలన వారి మధ్య ఆంతర్యం పెరిగిందో దానిని హుజూర్ (స) శాశ్వతముగా దూరం చేశారు.

**(కితాబుల్ ముఘాజీ వఖ్ది, సంపుటి 1, పేజి 371, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )**

అనగా ఒకసారి ఒకరిని తీసుకోని మరొకరి ఇంటికి వెళ్ళారు. రెండవసారి రెండవ వ్యక్తిని తీసుకోని మొదటి వ్యక్తి ఇంటికి వెళ్ళారు. తద్వారా వారి ఇరువురి మనస్సులో ఉన్నటువంటి కోపతాపాలను దూరం చేశారు. అక్కడ భోజనం చేశారు. వారు ఒకరు మరొకరికి భోజనం ఏర్పాట్లు చేశారు. అలా వారి కోపతాపాలు కూడ దూరమైపోయాయి. ఇరువురి మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడం, సంధిని కుదర్చడం కోసం హుజూర్ (స) ఇలాంటి మార్గాలను ఎంచుకునేవారు.

కథనాలలో ఆరోపణలు చేయువారి సంఖ్య రకరకాలుగా పేర్కొన్నారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి కథనము ప్రకారం హజ్రత్ ఆయిషా రజి నిందారోపణ చేయువారి సంఖ్య ముగ్గురు అని గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి గారి మరొక కథనము ప్రకారం వారి సంఖ్య 3 నుండి 10 మంది వరకు ఉంటుంది అని గలదు. ఇబ్నే ఉయయ్య వారి సంఖ్య 40 మంది అని పేర్కొన్నారు. ముజాహిద్ 10 నుండి 15 మంది అని పేర్కొన్నారు.

**(సేకరణ, అల్ జామిఉల్ ఎహ్‌కాముల్ ఖుర్‌ఆన్, తఫ్సీర్ ఖర్తబీ, సంపుటి 2, అన్నూర్ అధ్యాయం సూక్తి 12, పేజి 2169 దార్ ఇబ్నే హజమ్)**

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

నిందారోపణలో పాల్గొన్న వారి శిక్షను గూర్చి ఇలా పేర్కొనడం జరిగింది. సునన్ అబూ దావూద్‌లో ఒక కథనము ఇలా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇద్దరు పురుషులకు మరియు ఒక మహిళకు కొరడా శిక్షను విధించారు. వారు అశ్లీల సంభాషణలు చేశారు. వారిలో హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ మరియు మిస్‌తఅ బిన్ ఉసాస ఉన్నారు. నుఫైలీ ఇలా అన్నారు. శిక్షించబడిన ఆఆ ఒక్క మహిళ పేరు హమ్నా బిన్త్ జహష్.

**(సునన్ అబూ దావూద్, కితాబుల్ హుదూద్ బాబ్ హదపుల్ ఖజఫ్ హదీస్ 4475)**

అల్లామా మావర్ది ఇలా పేర్కొన్నారు. నిందారోపణ చేసిన వారికి కొరడా శిక్ష విధించిన విషయంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఒక కథనము మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిలో ఏ ఒక్కరిని కూడ కొరడాతో శిక్షించలేదు అని గలదు. మరొక కథనములో మాత్రం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ ఉబై, మిస్తఅ బిన్ ఉసాస, హస్సాన్ బిన్ సాబిత్, హమ్మా బిన్త్ జహష్‌లకు కొరడా శిక్ష విధించినట్లు గలదు. ఇమాం ఖుర్తబీ ఇలా పేర్కొన్నారు. కథనములో ఉన్నటు వంటి అంశం చాలా సరైనది. పైగా ఉలమాలు కూడ స్వీకరించినది. ఆ అంశం ఏమిటనగా హస్సాన్ మిస్తఅ మరియు హమ్నా లను కొరడాలతో శిక్షించడం జరిగింది. కాని ఇబ్నే అబీని శిక్షించినట్లు మరెక్కడ ప్రస్తావన లభించదు.

**(అల్ జామిఅల్ ఎహ్‌కాముల్ ఖుర్‌ఆన్, తఫ్సీరు ఖర్తబీ, సంపుటి 2, పేజి 2170-2171 దారే ఇబ్నే హజమ్)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఒక జుమా ప్రసంగంలో ఈ అంశాన్ని గూర్చి ఇలా తెలిపారు. " హజ్రత్ ఆయిషా రజిపై నిందారోపణ చేయడం వలన ముగ్గురు వ్యక్తులకు కొరడా శిక్షను విధించడం జరిగింది. వారిలో ఒకరు హస్సాన్ బిన్ సాబిత్ కాగా, వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలపు గొప్ప కవి. మరొకరు మిస్తఅ, వీరు హజ్రత్ ఆయిషా రజి గారి పిన్నాన్న మరియు హజ్రత్ అబూబకర్ రజి గారి పిన్నమ్మ కుమారుడు. అతడు ఎంత పేదవాడనగా, హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లోనే ఉండేవారు. అక్కడే భోజనం చేసేవారు. హజ్రత్ అబూబకర్ రజి వారికి దుస్తువులు కుట్టించేవారు, మరొక మహిళ కూడ వారికి తోడుగా ఉన్నారు. ఈ ముగ్గురిని కొరడాతో శిక్షించడం జరిగింది. "

**(ఖుత్బాబాతే మహ్‌మూద్ రజి. సంపుటి 18, పేజి 279-280)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు అన్నూర్ అధ్యాయపు 36వ సూక్తిని విశ్లేషిస్తూ ఇబ్నే సులూల్‌ను కూడ కొరడాతో శిక్షించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హుజూర్ రజి ఇలా తెలిపారు. **లికుల్లిమ్‌రిన్ మ్మిన్‌హుం మ్మాక్‌తసబ మినల్ ఇస్‌మి** ఆ నిందారోపణ చేయువారిలో ఎవరు ఎంత శాతం కారకులో వారికి అంత శాతం శిక్ష లభిస్తుంది. కావున నిందారోపణ చేయుటకు కుట్ర చేసిన వారికి 80, 80 కొరడా దెబ్బలు శిక్షగా విధించడం జరిగింది. మరల ఇలా తెలిపారు. **వల్లజీ తవల్లా కబ్‌రహూ మిన్‌హుం లహే అజాబున్ అజీమ్** కాని వారిలో ఒక వ్యక్తి అందరి కంటే ఎక్కువ దుష్టుడు. ఈ అల్లరికి అసలైన కారకుడు అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్. అతనిని కొరడాలతో శిక్షించడమే కాకుండా అతనిని మేము స్వయముగా శిక్షిస్తాము. కావున అతనికి ఈ హెచ్చరికతో కూడిన భవిష్యవాణి ప్రకారం ముందుగా అతనిని కొరడాతో శిక్షించడం జరిగింది. (అల్ సీరతుల్ హలబియ్యతు బాబ్ ముఘాజియా సల్లల్లాహు అలైహి వసల్లం ఘజ్వతు బనూ ముస్తలిఖ్) ఆ తరువాత అల్లాహ్ తాలా వైపు నుండి అతనికి శిక్ష లభించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలోనే అతడు ప్రాకుతూ , ప్రాకుతూ నాశనమైపోయాడు. "

**(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పేజి 524, అన్నూర్ అధ్యాయం సూక్తి 36 యొక్క విశ్లేషణ.)**


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఇక్కడితో ఈ ప్రస్తావన ముగుస్తుంది. జర్మనీ జల్సాను గూర్చి కేవలం ఈ విషయాన్ని గూర్చియే ప్రస్తావించుతాను. జల్సాలో పాల్గొన్నవారు, అన్యమతస్థులు, మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నవారు అందరు చాలా గొప్పగా మంచి అనుభూతులను వ్యక్తపరిచారు. ఎంతో సంతోషాన్ని ప్రదర్శించారు. ఏర్పాట్ల విషయంలో కూడ చాలా ప్రశంసించారు. అలా ఈ విధముగా మరియు మీడియా ద్వారా , వార్తల ద్వారా కొన్ని మిలియన్ ప్రజల వరకు అహ్మదియ్యత్ మరియు ఇస్లాంను గూర్చి నిజమైన బోధనల సందేశం చేరుకున్నది. ఈ విధముగా చూసినచో జల్సా కూడ ఒక గొప్ప ప్రచార మాధ్యమంగా నిలుస్తుంది. మనం చేరుకోలేని చోటుకు ఈ జల్సా ద్వారా మన ప్రచారం చేరుకుంటుంది. ఇస్లాం సందేశం చేరుకుంటుంది. అల్లాహ్ తాలా ఈ జల్సా యొక్క సుస్థిరమైన ఉత్తమ ఫలితాలను అనుగ్రహించుగాకా!. అహ్మదీయులకు కూడ వాస్తవరూపంలో శాశ్వతముగా ప్రయోజనాలను పొందు భాగ్యమును కల్పించుగాకా!. దుఆలు చేస్తూ ఉండండి. అల్లాహ్ తాలా తన అనుగ్రహం మరియు కారుణ్యపు దుప్పటిని ఎల్లప్పుడు మనపై కప్పి ఉంచుగాకా!. చివరిగా నేను ఒక మృతుడిని గూర్చిన ప్రస్తావన చేయుదును. ఆ తరువాత జనాజ నమాజ్ చదివించుతాను. ఇన్నా అల్లాహ్. ఇమాం ముహమ్మద్ బేలూ సాహెబ్ స్వీడన్‌కు చెందినవారు. కొన్ని రోజుల క్రితం వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

స్వీడన్ జమాఅత్ సదర్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసారు: వారు బైఅత్ చేసిన ఘట్టం ఇలా గలదు. 1966లో నైజీరియాకు చెందిన ఒక అహ్మదీ మిత్రుడు ఇమాం ఈసా అబ్దుల్లాహ్ బిన్ లైల్ గారు వారి ఇంటికి అతిథిగా వచ్చారు. ఆ నగర వాసులకు ప్రచారం చేశారు. మృతుడు ఇమాం ముహమ్మద్ బేలూ సాహెబ్ గారికి అందరి కంటే ముందుగా బైఅత్ చేయు భాగ్యం లభించినది. ఆ రోజులలో వర్తమాన ఖలీఫాతో గాని, ప్రధాన కేంద్రకార్యాలయముతో సంప్రదింపులు కొనసాగేవి కావు. అయినా కూడ వారు జమాఅత్‌పై స్థిరముగానే ఉన్నారు. వారిపై తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైనది. ఇమాం ముహమ్మద్ బేలూ గారు అహ్మదీయులకు నమాజ్ చదివించేవారు. గడ్డి మరియు ఆకులతో ఏర్పాటు చేసుకున్న ఒక గుడిసెను మస్జిద్‌గా వినియోగించుకునేవారు. దానిని అహ్మదీయేతరులు కాల్చివేశారు. నిప్పు పెట్టారు. అహ్మదీయులను ఆ గ్రామం నుండి వెళ్ళగొట్టారు. అందువలన ఆ అహ్మదీయులు దక్షణం వైపు ప్రస్థానం చేసి వెళ్ళిపోయారు. అక్కడ కూడ వారు ఒక గుడిసెను ఏర్పాటు చేసుకోని దానిని మస్జిద్‌గా వినియోగించుకునేవారు. అక్కడ కూడ వ్యతిరేకత ఎదురైనది. వ్యతిరేకులు ఆ మస్జిద్‌ను కూడ కాల్చివేశారు. అహ్మదీయులను అక్కడి నుండి వెళ్ళగొట్టారు. ఆ అహ్మదీయులలో కొందరు అక్కడి నుండి దూర ప్రాంతానికి వెళ్ళిపోయారు. మిగిలిన అహ్మదీయులు డోయం నగరానికి వెళ్ళిపోయారు. వారిలో ఇమాం బేలూ సాహెబ్ గారు కూడ ఉన్నారు. ఆ నగరంలో వారు జామిఅ బక్త్ ర్రిజాఅ ప్రిన్సిఫల్ అయినా అబ్దుల్లాహ్ బిన్ అవజ్ ఖాసీం సాహెబ్ గారి వద్ద అతిథులుగా ఉన్నారు. కాని ఆ ప్రిన్సిఫల్ గారి కుటుంబీకులు వ్యతిరేకించి అక్కడి నుండి కూడ అహ్మదీయులను వెళ్ళగొట్టారు. పాపం ఈ అహ్మదీయులు అక్కడి నుండి కూడ వెళ్ళిపోయారు. చివరికి వారు నైజీరియాలోని ఇమాం ఈసా అబ్దుల్లాహ్ బిన్ లైల్ గారి వద్దకు వెళ్ళాలని నిశ్చయించుకున్నారు. వారి వలనే వీరు అహ్మదీయ్యత్‌ను స్వీకరించారు. కావున ఈ పేద అహ్మదీయుల బృంధం భార్య పిల్లలతో కలిసి గాడిదలపై ఇతర జంతువులపై ప్రయాణిస్తూ, వారిలో అధికులు కాలినడకన నడుస్తూ నైజీరియాకు చేరుకున్నారు. వారి వద్ద ఎలాంటి ఆహార సామాగ్రి లేకుండెను. వీజాకు చెందిన కాగితాలు కూడ లేకుండెను. ప్రయాణం చాలా కఠినముగా కొనసాగుచున్నది. వారి వద్ద కేవలం విశ్వాస ధనమే ఉన్నది. వారు తమ విశ్వాసాన్ని కాపాడుకున్నారు. ఆ ఉత్సాహం, సంతోషంతోనే ఈ ప్రస్థాన ప్రయాణంను ప్రారంభించారు. ఎట్టి పరిస్థితులలో కూడ తమ ధర్మమును వీడలేదు. చివరికి వారు నైజీరియాకు చేరుకున్నారు. అక్కడ ఇమాం ఈసా బిన్ లైల్ గారి వద్ద 13 సంవత్సరాలు ఉన్నారు. ఆ తరువాత ఒక కలను ఆధారం చేసుకోని ఇమాం ఈసా గారు వారిని తిరిగి స్వీడన్‌కు వెళ్ళమని సలహా ఇచ్చారు. ఈ విషయం వారికి నచ్చలేదు. అందుకు ఇమాం గారు వారితో ఇది మన అల్లాహ్ నుండి అందిన ఆదేశం అని తెలియజేశారు. అందుకు వారు బరువైన మనస్సుతో స్వీడన్‌కు తిరిగి ప్రయాణమైయ్యారు. ఇమాం ఈసా గారికి కలలో వీరు 3 సంవత్సరాల తరువాత స్వీడన్‌కు చేరుకుంటారు అని తెల్పడం జరిగింది. 3 సంవత్సరాల కాలం పూర్తి అయినా తరువాత ఈ అహ్మదీ ముహాజిర్లు తిరిగి తమ స్వస్థలాలకు చేరుకున్నారు. అందరి కంటే ముందుగా ఇమాం ముహమ్మద్ బేలూ గారు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. స్వీడన్‌లో వీరు తమ స్వస్థలమైన కునైజాకు చేరుకోని నివాసం ఉన్నారు. ఇది 2010 నాటి సంఘటన. ఆ అహ్మదీయులు స్వీడన్‌కు చేరుకున్న తరువాత నైజీరియాలో బూకోహరామ్ పేరు గల ఒక సంస్థ ఏర్పాటు అయ్యింది. నైజీరియా నుండి తిరిగి పంపించడంలోని దైవ ఆంతర్యమేమిటో అప్పుడు వారికి అర్థమైనది. వారు తిరిగి కునైజాకు చేరుకున్న తరువాత మరల వ్యతిరేకత ఎదురైనది. వారు ఏర్పాటు చేసుకున్న చిన్నపాటి మస్జిద్‌ను మరల తగలబెట్టారు. వారి ఇళ్ళపై దాడులు జరిగాయి. వారికి వ్యతిరేకముగా కేసులు వేశారు. వారిని తమ గ్రామాల నుండి మరల వెళ్ళగొట్టారు. అలా చివరికి నేడు కొనసాగుతున్న యుద్ధం ప్రారంభమైనది. దాని వలన స్వీడన్ దేశ పరిస్థితులన్నియు దిగజారిపోయాయి. ఎవరు కూడ ఆ దేశంలో సురక్షితముగా లేరు. ఈ అహ్మదీయులు కూడ తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం చెల్లాచెదురైనారు. శాంతి భద్రతల కోసం స్వీడన్‌లోని వివిధ ప్రాంతాలలో తల దాచుకున్నారు. నేడు కూడ వీరు అనేక ప్రాంతాలలో చాలా పేదరికంతో జీవనం కొనసాగిస్తున్నారు. అల్లాహ్ తాలా మృతుడి స్థాయిని, అంతస్థును పెంచుగాకా!. మిగిలిన అహ్మదీయుల విశ్వాసాలను పటిష్టం చేయును గాకా!. అల్లాహ్ తాలా వారి పరిస్థితులను మార్చుగాకా!. నేను ముందుగా తెల్పినట్లుగా వారి దేశంలో చాలా అల్లకల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. అల్లాహ్ తాలా ఆయా పరిస్థితులను చక్కదిద్దుగాకా! అల్లాహ్ తాలా ఆయా ప్రజలపై కరుణించుగాకా! ఒకరికి మరొకరి హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!. ముసల్మానులు ముసల్మానుల సోదరులుగా మారి వారి వారి హక్కులను చెల్లించుదురు గాకా!. ఇస్లామీయ దేశాలలో నెలకొన్న విపత్కర పరిస్థితులను దూరం చేయుగాకా!. అహ్మదీయులకు వాస్తవరూపంలో శాంతి భద్రతలతో జీవనం కొనసాగించు భాగ్యంను కల్పించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 20 సెప్టెంబర్ 2024, పేజి 2-6)**

---

**సదర్ అంజుమన్ అహ్మదియ్య, అంజుమన్ తహ్‌రీకే జదీద్, అంజుమన్ వఖ్ఫే జదీద్ ఖాదియాన్ సంస్థల యందు తోటమాలి/ వంటమనిషి/ రొట్టెలు చేయువ్యక్తి/ వాచ్‌మెన్/ సెక్యూరుటి వంటి సేవా కల్పన ప్రకటన...**

**4వ స్థాయి సేవాఅభ్యర్థుల నిబంధనలు..**

(1) అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండాలి. (2) అభ్యర్థలకు ఖచ్చితమైన విద్యా అర్హత ఏమి లేదు. కాని విద్యావంతులకు ప్రాధాన్యత నివ్వబడను.(3) జనన ధృవపత్రం తప్పకుండా జత చేయవలెను. (4)ఈ ప్రకటన తరువాత 2 మాసాలలోపు పంపబడిన అభ్యర్థనలనే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. (5) కేంద్ర సేవాభర్తిల కమిటి ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన వారే ఇట్టి సేవకు అర్హులు. (6) ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులై తరువాత నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో వైద్య పరీక్షలు జరుపబడును. అట్టి పరీక్షలలో ఆరోగ్యవంతులుగా సిఫారిస్సు చేయబడిన వ్యక్తులనే కమిటి ఎంపిక చేస్తుంది.(7) ఎంపిక తరువాత ఖాదియాన్‌లో నివాస ఏర్పాట్లను అభ్యర్థులే స్వయముగా ఏర్పర్చుకోవలెను. (8) ఖాదియాన్‌కు వచ్చిపోయే ప్రయాణ ఖర్చులను కూడ అభ్యర్థులే భరించవలెను.


**(నోట్: ఇంటర్వ్యూల తేదిలను తరువాత ప్రకటించడం జరుగుతుంది. )**

**మిక్కిలి సమాచారం కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**

**నజారత్ దీవాన్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ (143516)**

**ఫోన్ నెం॥ 09682627592, 09682587713.**

**ఆఫీస్ : 01872 - 501130**






## మస్జిద్ ఫజల్ లండన్ - శంకుస్థాపన, నిర్మాణము, ప్రారంభోత్సము.

**(మన్సూర్ అహ్మద్ మస్రూర్, సంపాదకులు బదర్ వార పత్రిక ఖాదియాన్)**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారు 6 జనవరి 1920 సోమవారం రోజున అహ్మదియ్య జమాఅత్ సభ్యుల పేరున ఒక సందేశాన్ని వ్రాసి పంపించారు. ఆ సందేశంలో హుజూర్ రజి లండన్‌లో ఒక మస్జిద్‌ను నిర్మించవలసిన ప్రాముఖ్యత మరియు అవసరంను గూర్చి ప్రజలకు తెలియ జేస్తూ 30 వేల రూపాయలను ప్రోగు చేయమని ఒక పథకమును ప్రకటించారు. కేవలం ఖాదియాన్‌కు చెందిన జమాఅత్ సభ్యులు 12వేల రూపాయాలను చందా రూపంలో చెల్లించారు. అదే విధముగా గుర్దాస్పూర్, అమృతసర్ మరియు లాహోర్ నుండి కూడ 30 వేల రూపాయాలు ఏకమవుతాయి. అప్పుడు మిగిలిన జమాఅత్ ఈ పుణ్యకార్యం నుండి దూరముగా ఉంటారనే ఈ విశ్వాస ప్రతిమ చూసిన తరువాత హుజూర్ రజి గారు 30 వేలకు బదులుగా ఒక లక్ష రూపాయాలను ప్రోగు చేయాలని ప్రకటించారు. అల్లాహ్ చేసిన ఘనకార్య మేమనగా, ఆ సమయంలో అతడు హుజూర్ రజియల్లాహు అన్‌హు గారికి 1924లో యూరప్ ప్రత్యేకించి లండన్‌కు ప్రయాణించు భాగ్యమును కల్పించాడు. పైగా మసీహ్ ఖలీఫా మసీహ్ ఉత్తరాధికారిగా యూరప్, సిరియా పర్యటించును. తద్వార అనేక భవిష్యవాణులు వారి ఉనికి ద్వారా పూర్తి గావించబడాలని పూర్వము నుండే నిర్ణయించబడినది. అందువలన అల్లాహ్ తాలా హుజూర్ రజి గారి చేతుల ద్వారనే మస్జిద్ ఫజల్‌కు శంకుస్థాపన చేయించాడు. కావున 6 జనవరి 1920 నాటి హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారి ఈ చారిత్రాత్మక సందేశం, అది కూడ మస్జిద్ ఫజల్ లండన్ కొరకు చందాల కోసం చేసిన సందేశంను అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 22 జనవరి 1920లో చూడవచ్చును.

జనవరి 9 వ తేది, శుక్రవారం రోజున ఈ అంశంపైనే హుజూర్ రజియల్లాహు అన్‌హ్ గారు జుమా ప్రసంగాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో మరల లండన్‌లో మస్జిద్ నిర్మాణపు ప్రాధాన్యతను, అవసరాన్ని జమాఅత్ సభ్యులకు తెలియ జేశారు. ఇందుకోసం హుజూర్ రజి చందాను ప్రకటించారు. ఆ జుమా ప్రసంగంలోని కొన్ని అంశాలను హుజూర్ రజియల్లాహ్ అన్‌హు గారి పదాలలోనే ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. జుమా ప్రసంగం ప్రారంభంలో హుజూర్ రజియల్లాహు అన్‌హు ఇలా తెలిపారు.

" అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన, అతడు అనుగ్రహించిన భాగ్యం వలన మనం ఒక లక్ష్యాన్ని కల్గియున్నాము. మిత్రులకు తెలిసినట్లుగానే ప్రత్యేకించి లండన్ నగరంలో గాని, లేదా లండన్‌కు అత్యంత సమీపంలో గాని ఒక మస్జిద్‌ను నిర్మించాలి. ఇందుకోసం నేటి నుండి 3 రోజుల ముందు మఘ్రిబ్ నమాజ్ తరువాత నేను ఖాదియాన్‌లో ఒక పథకమును గూర్చి ప్రకటన చేశాను. ఆ తరువాత మొన్న కూడ నేను మిత్రులందరిని సమావేశ పర్చి వారికి కూడ ఈ పథకమును గూర్చి తెలియజేశాను. శుక్రవారం రోజు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడ జుమా నమాజ్ కోసం వస్తుంటారు. కావున నేను వారికి కూడ తెలియపర్చడం కోసం మరియు ఇప్పటి వరకు ఈ పథకమును గూర్చి వినని వారి కోసం లేదా విన్నా కూడ శ్రద్ధతో ఆలకించని , పూర్తిగా అర్థం చేసుకోని వారి కోసం, పూర్తిగా అర్థం చేసుకున్న తరువాత కూడ ఆయా కార్యక్రమము చేపట్టుటకు చూపవలసిన ఆసక్తిని ఇంకా చూపని వారి కోసం, ఇలా అందరి కోసం పూర్తి అర్థమయ్యే విధముగా నేను ఈ రోజు జుమా ప్రసంగంలో ఆ పథకమును గూర్చి ఆసక్తి కల్పించాలనుకుంటున్నాను. "

మరల ఇలా తెలిపారు. " నేను ఈ పథకము (అనగా మస్జిద్ నిర్మాణ పథకము)ను ముందుగా ఇక్కడి (అనగా ఖాదియాన్‌కు చెందిన ) మిత్రుల ముందు ప్రస్తావించాను. ఫలితముగా ఇప్పటి వరకు 11 వేల రూపాయాల చందా ప్రోగు అయినది. ఒక విధముగా చెప్పదలచినచో ప్రపంచ అహ్మదీయులందరి కోసం నిర్ణయించిన చందా బడ్జెట్‌లో 3వ వంతు చందాను ఖాదియాన్ సభ్యులు చెల్లించారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. పైగా కేంద్రములో ఉన్న జమాఅత్ సభ్యులు స్వచ్ఛతలో ఏ మాత్రం వెనకంజలోలేరు అనుటకు ఇదొక గొప్ప నిదర్శనం. సుస్థిరతను కల్గియుండే జమాఅత్‌లలో ప్రత్యేకముగా కేంద్రములో ఉండే జమాఅత్ సభ్యులలో స్వచ్ఛత నిండి ఉండడం అనేది ఒక విధానం. నిజానికి స్వచ్ఛత కేంద్రీయ సభ్యుల నుండే వెలువడుతుంది. "

మరల ఇలా తెలిపారు. " ఈ కార్యక్రమము అల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకే కొనసాగుతుందనుటలో నాకు ఏ మాత్రం సంశయం లేదు. ఇప్పటి వరకు మూడు ప్రధాన కార్యక్రమాలలో నాకు అల్లాహ్ తాలా యొక్క అస్థిత్వం కనిపించింది. ..... మూడవ సారి ఈ రోజు నాకు దైవ అస్థిత్వం కనిపించింది. దీని వలన ఈ కార్యమును అల్లాహ్ స్వీకరించాడు అని నేను నమ్ముచున్నాను. నాకు గుర్తున్న విషయమేమనగా, నేను లండన్ మస్జిద్‌కు చెందిన వ్యవహారమును అల్లాహ్ తాలాకు అప్పగిస్తున్నాను. ఈ క్రమంలో నేను మోకాళ్ళపై కూర్చున్నాను. అప్పుడు అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులు **"జద్"** తో పని చేయాలి. **"హజల్"** తో పని చేయకూడదు అని అన్నాడు. జద్ అనే పదం నాకు చాలా బాగా గుర్తున్నది. అందుకు వ్యతిరేక పదం హజల్. ఆ స్థితిలోనే నా మనస్సులో ఈ భావాన్ని కల్గించడం జరిగింది. దీని అర్థమేమనగా, జమాఅత్ సభ్యులు ఈ పనిని చాలా శ్రద్ధతో, సత్సంకల్పంతో చేయవలెను. హాస్యస్పదంగా మరియు గొప్పల కొరకు చేయకూడదు. అందువలన ప్రతి సభ్యుడు మంచి ఉద్దేశములో ఈ కార్యములో భాగస్వామ్యము కావలెను. ప్రదర్శన పూరిత ఆలోచనలను పూర్తిగా మనస్సులో నుండి తొలిగించుకోవలెను. ... కావున జమాఅత్ సభ్యులందరు పవిత్ర సంకల్పాలను కల్గియుండవలెను. అల్లాహ్ తాలా ఈ పని చేడిపోకుండా చూడమని, ఇందుకు సత్ఫలితములను అనుగ్రహించమని దుఆలు కూడ చేయవలెను. అంతేగాకాకుండా ఓ అల్లాహ్! ఈ మస్జిద్ నీ ఆరాధన కొరకు, నీకు ఆమోధయోగ్యమైన స్థలంలో నిర్మింపజేయుము. ప్రపంచానికి ప్రధాన కేంద్రము కావలెను. ప్రజలలో ఇస్లాం సందేశాన్ని వ్యాపింప జేయుటకు మాధ్యముగా నిలబెట్టుము, మా ప్రయత్నాలను వృధా చేయకుము. కేవలం ఇటుకలతో కూడిన నిర్మాణంగానే మిగలకూడదు అని దుఆ చేయవలెను. అదే విధముగా ఓ అల్లాహ్! మా సంకల్పములను చక్కదిద్దుము. మాకు ధైర్యమును ప్రసాదించుము. మేము నీ ప్రీతి కొరకే ఈ పనిని చేయువారలము కావలెను. ఇస్లాం కొరకు ఉన్నతమైన ఫలములను నొసంగుము. ఇస్లాం ప్రపంచంలో వ్యాపించుచుండగా చూచు భాగ్యమును మాకు అనుగ్రహించుము. ఆమీన్ సుమ్మ ఆమీన్.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 22 జనవరి 1920)**

ఇప్పుడు మేము మస్జిద్ యొక్క శంకుస్థాపన, నిర్మాణం మరియు ప్రారంభోత్సవం వంటి ఘట్టాలను గూర్చిన వార్తలను అల్ ఫజల్ నుండి క్రమ పద్దతిలో పేర్కొంటాము.

### శంకుస్థాపనకై నిర్ణయము.

లండన్ నుండి హుజూర్ రజియల్లాహు అన్‌హు గారి టెలిగ్రాం హజ్రత్ మౌలాన షేర్ అలీ సాహెబ్ రజియల్లాహు అన్‌హు గారికి చేరుకున్నది. :

" పట్నీ లో మస్జిద్ యొక్క శంకుస్థాపన చేయాలని తీర్మాణించడం జరిగింది. ప్రస్తుతం బెర్లిన్ ఫండ్ నుండి రూపాయలను అప్పుగా తీసుకోవడం రిగింది. ఏ లక్ష్యాల కోసం అల్లాహ్ తాలా నన్ను ఈ దేశాలకు పంపించాడో వాటిలో ఒక లక్ష్యం లండన్‌లో మస్జిద్‌కు శంకుస్థాపన చేయడమని కూడ నేను భావిస్తున్నాను. " **(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 23 అక్టోబర్ 1924, పేజి 1)**

### అక్టోబర్ 19వ తేదిన శంకుస్థాపన చేయాలనే నిర్ణయం:

16 అక్టోబర్ 1924, మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు లండన్ నుండి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారు ఈ క్రింది టెలిగ్రాంను హజ్రత్ మౌలానా షేర్ అలీ సాహెబ్ కు పంపించారు. ఈ టెలిగ్రాం 17 అక్టోబర్ 1924కు బటాలకు, ఆ తరువాత అదే రోజున ఖాదియాన్‌కు చేరుకున్నది.

హుజూర్ రజియల్లాహు అన్‌హు ఇలా పేర్కొన్నారు:

" అల్లాహ్ తాలా దయానుగ్రహాలతో లండన్‌లో ప్రథమ మస్జిద్ యొక్క శంకుస్థాపన అక్టోబర్ 19వ తేది, ఆదివారం రోజున సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. అహ్మదీయులందరికి దుఆలు చేయమని విన్నవించడం జరుగుతుంది. " **(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 21 అక్టోబర్ 1924, పేజి 2)**

ఖాదియాన్‌కు చెందిన మస్జిద్‌లన్నింటిలో దుఆ ప్రకటన.

అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ యొక్క మొదటి పేజీలోని శాశ్వత పేర " మదీనతుల్ మసీహ్ " లో ఈ వార్త ఇలా ప్రచురించబడింది.

" మస్జిద్ ఫజల్ లండన్ శంకుస్థాపన కార్యక్రమమును పురస్కరించుకొని అక్టోబర్ 19వ తేదిన రాత్రి 9 గంటల 30 నిమిషాలకు దారుల్ అమాన్‌కు చెందిన అన్ని మస్జిద్‌లలో ఎంతో భక్తి శ్రద్ధలతో దుఆలు చేయడం జరిగింది. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 23 అక్టోబర్ 1924, పేజి 1)**

**శంకుస్థాపన ఘట్టము, హుజూర్ రజి గారి ఉపన్యాసం, అతిథులు పాల్గొనడం మరియు అభిప్రాయాలను వ్యక్తపర్చడం.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా అక్టోబర్ 19, 1924 సోమవారం రోజున, 63 మీలర్జ్ మార్గంలో సాయంత్రం 4 గంటలకు లండన్‌కు చెందిన ప్రథమ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తూ పునాది రాయిని వేశారు. ముందుగా మస్జిద్ ఇమాం గారు అతిథులను స్వాగతిస్తూఒక సంక్షిప్త ప్రసంగం చేశారు. ఆ తరువాత అక్కడికి చేరుకున్న సభ్యులందరు శంకుస్థాపన వైపు బయలు దేరినారు. అచట పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేయడం జరిగింది. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారు ఉపన్యసించారు. ఆ ఉపన్యాసంలో "మస్జిద్ అల్లాహ్ యొక్క గృహము. కావున ఇక్కడ సిద్ధాంతపరమైన విభేదాల కారణంగా ఇతరులకు బాధ కల్గించడం లేదా వెనకకు మస్జిద్ నుండి బయటికి పంపించు హక్కు ఎవరికి ఉండదు. అంతేగాకా ఈ మస్జిద్‌ను ఏకేశ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించుటకు మరియు స్తోత్రించుటకు మాత్రమే నిర్మించడం జరుగుతుందని, ఈ మస్జిద్ నిర్వాణ కొరకు అవసరమైన నిబంధలను ఉల్లంఘించ కుండా, ఈ మస్జిద్ నిర్మాణంను చేపట్టిన వారి ప్రార్థనలలో ప్రమేయం చూపించకుండా స్వచ్ఛతతో అల్లాహ్ తాలాను ఆరాధించుటకు వచ్చేవారిలో ఎవరిని కూడ మేము అడ్డుకోము అనే విషయాన్ని ప్రపంచ వ్యాప్తముగా ప్రకటించాలని నేను కోరుకుంటున్నాను " అని తెలిపారు.

ఆ తరువాత హుజూర్ ఇలా తెలిపారు. " ఈ మస్జిద్ అన్ని రకాల తగాదల నుండి దూరం చేస్తుందని, ప్రజలలో శాంతి భద్రతలను, ప్రేమానురాగాలను పెంపొందించుటకు దోహద పడుతుందని కూడ నేను విశ్వసించుతున్నాను, బలంగా నమ్ముతున్నాను. అహ్మదియ్య జమాఅత్ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సామాజిక పరమైన, రాజకీయ పరమైన తగాదలు, పోరాటాలు అంతమయ్యే వరకు మరియు ప్రేమానురాగాల వాతవరణం ఏర్పడు వరకు అన్ని రకాల త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉన్నదని కూడ తెల్పుచున్నాను. " ఆ కార్యక్రమంలో అనేక జాతులకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఉదా॥ ఆంగ్లేయులు, జపానీలు, జర్మనీయులు, సర్వేనీయులు, జీకుస్లేవీయనులు, ఇస్తోనీయులు, ఈజిప్టీయనులు, అమెరికనులు, ఇటాలీయనులు, హంగ్రీయులు, భారతీయులు ఉన్నారు. అదే విధముగా వివిధ మతాలకు చెందినవారు కూడ ఉన్నారు. ఉదా॥ క్రైస్తవులు, ముసల్మానులు, ఫారసీయులు, యూదులు. వాస్తవానికి ఆ రోజు వర్షం పడుతుందని వాతవరణ శాఖ హెచ్చరించినను సుమారు 200లకు పైబడిన ప్రముఖులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. వారిలో చాలా మంది ఆంగ్లేయులే. వారిలో ఈ క్రింద పేర్కొనబడిన వారు చాలా ముఖ్యులు. సర్ అలెగ్జండర్ డీక్, వర్డ్‌జోత్‌కు చెందిన మేయర్, లేడీ బాసూక్, మిస్సెస్ ఎన్ సీ సీన్, డాక్టర్ లేవన్ మరియు లేడీ లేవన్‌లు. వీరే కాకుండా ఇతర రాజ్యాలకు చెందిన ప్రముఖ ప్రతినిధులు కూడ పాల్గొన్నారు. వారిలో బ్రేయిన్ హ్యాషీ మరియు అతని కుమార్తే, జర్మనీ రాయభారి, ఎస్తోనియా మరియు సరోయాకు చెందిన మంత్రులు, జెకొస్లోవియాకు చెందిన ప్రతినిధులు, టర్కీ మరియు అల్బానియా, ఫన్ల్యాండ్‌లకు చెందిన మంత్రులు తమ లేఖల ద్వారా సానూభూతిని, అభినంధనలను తెలియజేశారు. వారు అనారోగ్య కారణాల వలన రాలేకపోయామని తెలిపారు. ఇంగ్లాండ్‌కు చెందిన మూడు రాజకీయ పార్టీల నాయకులు కూడ తమ లేఖల ద్వారా అభినందనలు తెలిపారు. ఎన్నికల కారణంగా ప్రచార కార్యక్రమాలలో ఉన్నందున రాలేకపోతున్నామని తెలిపారు. ప్రధాన మంత్రికి ఆహ్వానం పంపినందుకు వారు మస్జిద్ ఇమాం మరియు అహ్మదియ్య జమాఅత్‌కు కృతజ్ఞతలు తెల్పుచూ ఆ రోజు తాను ఇంగ్లాండ్‌లో ఉండనందుకు, కార్యక్రమములో పాల్గొనలేక పోతున్నందుకు విచారం తెలిపారు.

తమ ఉపన్యాసం తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారు శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో 12 మంది కంటే ఎక్కువ ఫోటోగ్రాఫర్లు కార్యక్రమము ఫోటోలు తీశారు. ఆ తరువాత ముందుగా మౌనంగా ఉన్నటువంటి సినిమా కంపెనీలు తరువాత దుఆ చేస్తుండగా ఫోటోలు తీసుకున్నారు. దుఆ తరువాత అతిథులకు టీ ఇవ్వడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ శంకుస్థాపన చేసిన తరువాత (హజ్రత్ మౌలానా షేర్ అలీ సాహెబ్ గారు జమాఅత్ తరుపున శుభాంకాంక్షలు తెల్పుచూ హుజూర్ పేరున పంపిన ) టెలిగ్రామును గట్టిగా చదివి వినిపించడం జరిగింది. సభికులందరిలో ఎంతో ఆసక్తి పుట్టుకొచ్చింది. ప్రజలు చాలా సమయం వరకు అక్కడే నిలబడి ఉండిపోయారు. వారిలో అధికులు మంత్రులే ఉన్నారు. వారు హుజూర్ తో మరియు హుజూర్ గారి బృంధ సభ్యులతో ముచ్చటిస్తూ నిలబడి ఉన్నారు. వారు జమాఅత్‌ను గూర్చి తమ అమితమైన ఆసక్తిని వ్యక్తపరిచారు. వర్డ్‌జోర్త్‌కు చెందిన మేయర్ ఇలా అన్నారు. "ఈ కార్యక్రమములోని ఏ భాగముపై అయినా ఏ మతస్థులకు ఏ విధమైన అభ్యంతరం ఉన్నాకూడ అభ్యంతరం తెల్పు మతం మతమే అనబడబదు. ఈ ఉపన్యాసంను లిఖించునట్టి దేవదూత శాశ్వతముగా ఉండునట్టి నల్లటి సిరాలో ముంచిన కలంతో లిఖించును. " అదే విధముగా జకూస్లోవియాకు చెందిన ప్రతినిధి ఇలా తెలిపారు. " ఇలాంటి చిత్ర విచిత్రమైన అభిప్రాయాలను మొదటిసారిగా వినే అవకాశం నాకు లభించింది. నాకు ఎంతో సంతోషం కల్గింది".

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 25 అక్టోబర్ 1924)**

హుజూర్ రజియల్లాహుఅన్‌హు గారు ఆంగ్లములో ఉపన్యాసంను చదివి వినిపించారు. అట్టి ఉపన్యాసం యొక్క పూర్తి ఉర్దూ అనువాదంను 20 నవంబర్ 1924 నాటి అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్‌లో 4వ పేజిలో చూడవచ్చును.

**లండన్‌లో మస్జిద్ యొక్క శంకుస్థాపన కార్యక్రమం:**

పై శీర్షికతో అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 15 నవంబర్ 1924 నాటి పత్రికలో 6వ పేజిలో వార్తలను ప్రచురించింది.

19 అక్టోబర్ 1924వ తేదిన సాయంత్రం 4 గంటలకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ లండన్‌లో అహ్మదియ్య మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తూ, పునాది రాయిని వేశారు. ఈ మస్జిద్ లండన్, ఇంగ్లాండ్‌లోనే కాదు యూరప్ మొత్తంలో ప్రప్రథమ మస్జిద్‌గా నిలువబోతున్నది. ఎందుకనగా ఇంతకు ముందు ఏదైన మస్జిద్ ఇంగ్లాండ్‌లో ఉన్నా కూడ దానిని మాత్రం ముసల్మానులు నిర్మించలేదు. వోకింగ్‌లో ఉన్నటు వంటి మస్జిద్‌ను డాక్టర్ మాంటజ్ గారు ఒక మ్యూజియంగా మాత్రమే కట్టించారు. (అనగా అక్కడి ప్రజలకు మస్జిద్ ఎలా ఉంటుందో చూపెట్టడానికి మాత్రమే) అంతేగాని నమాజ్‌లు చేయడం కోసం నిర్మించినది కాదు. మొత్తానికి అహ్మదియ్య మస్జిద్ ప్రప్రథమ ఇస్లామీయ మస్జిద్. ఈ మస్జిద్‌కు ఉన్నటు వంటి శిలాఫలకంలో ఈ విధముగా ఉన్నది. ఈ శిలాఫలకంపై స్వయముగా హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహ్ తమ చేతులతో లిఖించిన మరియు ఆంగ్ల అనువాదంను కూడ చెక్కించారు. (ఇర్ఫానీ గారు)

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం:
నహ్‌మదుహూ వనుసల్లి అలా రసూలి హిల్ కరీం.
అల్లాహ్ తాలా యొక్క దయానుగ్రహాలతో
అతడే సహాయకుడు.

**ఖుల్ ఇన్న సలాతీ వ నుసుకీ వ మహ్‌యాయ వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్.**

నేను మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని అహ్మదియ్య జమాఅత్ ఇమాంను, మా ప్రధాన కేంద్రకార్యాలయము ఖాదియాన్, (పంజాబ్) భారతదేశంలో ఉన్నది. అల్లాహు ప్రీతిని పొందుటకై, అల్లాహ్ ప్రస్తావన ఇంగ్లాండ్‌లో విస్తరించుటకు, మాకు చేకూరిన శుభముల నుండి ఇంగ్లాండ్ ప్రజలు కూడ పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఈ రోజు అనగా 11 రబీఉల్ అవ్వల్ 1343 హిజ్రిన ఈ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తున్నాను. అదే విధముగా నేను చేయు దుఆ ఏమిటనగా, అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్ సభ్యులకు చెందిన పురుషులు మరియు స్త్రీల యొక్క చిన్న చిన్న ప్రయత్నాలను స్వీకరించుగాకా! ఈ మస్జిద్ ఎల్లప్పుడు నమాజు చేయువారితో నిండి ఉండునట్లు చూడుగాకా!, ఈ మస్జిద్‌ను ఎల్లప్పుడు ధార్మికత మరియు ధర్మకార్యములను చేపట్టు మరియు సామరస్యత, సమన్యాయములను వ్యాపింపజేయునట్టి కేంద్రముగా తీర్చుదిద్దును గాకా!, అదే విధముగా ఈ ప్రాంతంను హజ్రత్ ముహ్మద్ ముస్తఫా ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు దైవ ప్రవక్త ముహమ్మద్ (స) గారి ప్రతిచాయ అయినా

హ॥జ్రత్ అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గార్ల వెదజల్లు తేజస్సులను ఈ దేశంలో మరియు ఇతర దేశాలలో కూడ విస్తరింపజేయునట్టి ఆధ్యాత్మిక సూర్యుడిలా ప్రకాశింపజేయును గాకా!. ఓ అల్లాహ్! ఇలాగే చేయుము. 19 అక్టోబర్ 1924. కృతజ్ఞతలు"

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 15 నవంబర్ 1924, పేజి 6)**

**మస్జిద్ కొరకు హుజూర్ రజియల్లాహు అన్హు గారి దుఆ.**

హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్ము గారు వీనిస్ (ఇటలీ)లో విమానం ఎక్కడానికి కొన్ని గంటల సమయం ముందు అల్ ఫజల్ లో ప్రచురించడం కోసం తమ శుభప్రదమైన చేతితో మస్జిద్ ఫజల్ లండన్‌ను గూర్చి వ్రాసినటు వంటి ఒక పేరాగ్రాఫ్ పాఠకుల ముందు ప్రవేశపెట్టుతున్నాము. హుజూర్ ఇలా వ్రాసారు:

" ఓ అల్లాహ్! నీవు లండన్‌లో శంకుస్థాపన చేసినటు వంటి ఈ మస్జిద్‌కు శుభములు కలుగజేయుము!, ఈ మస్జిద్‌ను త్వరగా పూర్తి చేయు భాగ్యమును ప్రసాదించుము!, ఈ నిర్మాణము విషయంలో కూడ నీ అనుగ్రహాన్ని ప్రసాదించుము!, దీనిని అత్యంత శుభకరమైన ప్రాంతమును చేయుము!, ప్రజలకు ఈ మస్జిద్ ద్వార ఏ మాత్రం చెడు లేదా అసంతృప్తి లేనటువంటి స్వచ్ఛమైన పుణ్యఫలములను, స్వచ్ఛమైన సంతృప్తిని అనుగ్రహించుము!.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 30 ఏప్రిల్ 1925, పేజి 2)**

**నిర్మాణపనుల ప్రారంభోత్సవం:**

లండన్ మస్జిద్‌కు చెందిన నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుంది.

అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 3 అక్టోబర్ 1925 నాటి పత్రికలోని పేజి 2లో ఈ వార్త ప్రచురించబడింది.

" అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన అహ్మదియ్య మస్జిద్ లండన్ యొక్క నిర్మాణ పనులు ప్రారంభించడమైనది. ఆ విషయాన్ని రిపోర్టర్లు ఈ క్రింది పదాలలో పత్రికలకు పంపించారు.

"లండన్ 18 సెప్టెంబర్ ఈ రోజు ఉదయం ఈ ప్రప్రథమ మస్జిద్ నిర్మాణ పనులు సౌత్ ఫీల్డ్ లండన్‌లో ప్రారంభమైనాయి. ఈ మస్జిద్ శంకుస్థాపన గత వసంత ఋతువులో హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహ్ (అయ్యదహుల్లాహ్ బినస్రిహిల్) గారు తమ శుభప్రదమైన చేతులతో చేశారు. ఈ సందర్భమును పురస్కరించుకొని ఇమాం జమాఅత్ అహ్మదియ్య లండన్ గారు నిర్మాణ పనులు ప్రారంభించుటకు ముందే అన్ని సమాజాల మూల స్థాపకులైన హ॥జ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారు కాబా నిర్మాణం చేస్తున్నప్పుడు చదివినటు వంటి అరబి భాషలో గల జుమా ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఆ తరువాత ఇమాం జమాఅత్ అహ్మదియ్య లండన్ మరియు ఇతర అహ్మదీయ ప్రముఖులు తమ చేతులతో అర గంట పాటు పునాదులకు త్రవ్వారు. దానికి తోడుగా హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహి అజ్మయీన్‌లు మదీనా మస్జిద్‌ను నిర్మిస్తున్నప్పుడు చదివినటు వంటి నిర్ణయిత దుఆలను చదువుతూ ఉన్నారు.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 3 అక్టోబర్ 1925, పేజి 2)**

అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ , 22-24 అక్టోబర్ 1925 పేజి 1లో గౌరవనీయులైన అబ్దుర్రహ్మాన్ నెయ్యర్ గారు ఈ రిపోర్టును ప్రచురించారు.

" అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన 28 సెప్టెంబర్ 1925 సోమవారం రోజున 11 గంటలకు లండన్ మస్జిద్ యొక్క పునాధులను త్రవ్వే కార్యక్రమమును ప్రారంభించారు. ఆ సమయంలో పత్రికా ప్రతినిధులు హాజరైనారు. పనులు ప్రారంభించడానికి ముందు ఆ సమయంలో ఎవరికైతే అల్లాహ్ అక్కడ ఉండే భాగ్యాన్ని కల్పించాడో ఆయా సభ్యులందరు కిబ్లా వైపు ముఖము త్రిప్పి దుఆలు చేశారు. నేను దుఆలు చదువుతూ ఉనాను. సభ్యులు ఆమీన్ పలుకుతూ ఉనారు. ఆ తరువాత మేము చేతులో గుణం పట్టుకొని త్రవ్వడం ప్రారంభించాము. మేము భూమిని త్రవ్వుచూ వెళ్ళాము. ఆ క్రమంలో మేము హ॥జ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు హ॥జ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాంలు ఖాన కాబా పునాదులు త్రవ్వుచున్నప్పుడు మరియు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్-ఏ-నబ్వీ ని నిర్మించుచున్న సమయంలో చేసిన దువాలను పఠిస్తూ ఉన్నాము. కొందరు మిత్రులు భూమిని త్రవ్వుచూ ఉన్నారు, మరికొందరు మట్టిని ఎత్తి వేరొకచోట పోస్తున్నారు. వారు ఈ క్రింది పంక్తులను చదువుతూ ఉండేవారు.

**హాజాల్ హిమాలు లా హిమాల ఖైబరు**

**హాజ అబర్రు రబ్బనా వ అత్హరు**

సౌందర్యం మరియు అలంకరణ ప్రాయమైన లండన్ నగరంలో ఇలా తమ చేతులతో మట్టిని ఎత్తడం, మరొక చోట పోయడం వంటి దృశ్యాలు ఒక ప్రత్యేక దృశ్యంగా కనివిందు చేయసాగింది. ప్రత్యేకించి ఒక ఆంగ్లేయ మహిళ (మిసెస్ అజీజొద్దీన్ ) గారు కూడ మేము పనులు చేస్తున్నట్లుగానే ఆమే కూడ పనులు చేయసాగింది. లండన్‌కు చెందిన అనేక వార్త పత్రికలు మేము పనులు చేస్తున్న విభిన్న ఫోటోలను పత్రికలలో ప్రచురించాయి. ఆ కార్యక్రమమును గూర్చి కొన్ని పత్రికలు వారు సంక్షిప్తముగా, మరికొంత మంది పత్రికల వారు వివరముగా ప్రచురించారు. ...మస్జిద్ పునాదులను తమ స్వహస్తాలతో త్రవ్విన ప్రముఖ వ్యక్తుల పేర్లు ఈ క్రింది విధముగా ఉన్నాయి. (1) షేక్ యాకూబ్ అలీ ఇర్ఫాన్ (2) సయ్యద్ వజారత్ హుస్సేన్ సాహెబ్ (3)షేక్ జఫర్ హఖ్ ఖాన్ సాహెబ్ (4) మలిక్ ముహమ్మద్ ఇస్మాయీల్ సాహెబ్ (5) ఖాన్ అబ్దుర్రహీమ్ ఖాన్ ఖాలిద్ సాహెబ్ (6) మిస్టర్ జిబ్రాయీల్ మార్టన్ సాహెబ్ (7) మిస్టర్ షర్ఫోద్దీన్ సాహెబ్ (8) మిసెజ్ అజీజోద్దీన్ సాహెబ్ (9) మిస్టర్ హేరీ హింటన్ సాహెబ్ (10) అబ్దుల్ అజీజ్ అబ్దుల్లాహ్ మాలిక్ హోటల్ లండన్ (11) మిస్టర్ కందన్ లాల్ సాహెబ్ . మీరు ముఫ్తి గారి సమయంలో బైఅత్ చేశారు. (12) మలిక్ గులాం ఫరీద్ సాహెబ్ (13) భవదీయుడు అబ్దుర్రహీం దర్ద్ .

(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 22-24 అక్టోబర్ 25 పేజి 1)

**లండన్ ప్రప్రథమ మస్జిద్ ప్రస్తావన..**

**లండన్‌కు చెందిన ప్రముఖ పత్రికలలో.**

అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 14 నవంబర్ 1925 నాటి 3వ పేజిలో ఈ క్రింది శీర్షికలతో మూడు పత్రికలు వార్తలను ప్రచురించాయి. (1) డేలీ గ్రాఫిక్ (2) టైమ్స్ ఆఫ్ లండన్ (3) డేలి టెలిగ్రాఫ్ . పేజిలు సరిపోనందున ఇక్కడ మేము కేవలం డేలీ గ్రాఫిక్ పత్రిక యొక్క వార్తనే ప్రస్తావించుతున్నాము.


" నిన్న ఈ మస్జిద్‌కు చెందిన పునాదులను త్రవ్వుచుండగా ఆ సందర్భమును పురస్కరించుకొని ముసల్మానుల ఆధ్యాత్మిక ఉప్పొంగిపోసాగింది. అట్టి ఆధ్యాత్మిక యొక్క ఒక చిన్న మహత్యమును ఇలా గలదు. దేవుని గృహమును నిర్మించడం కోసం ప్రజలు కూలీల వలే స్వయముగా మట్టిని ఎత్తిపోశారు. ఇతర పనులు కూడ చేశారు. భారతదేశపు ప్రజలు కాకుండా ఈ పనిని చేసిన వారిలో ఒక ఆంగ్లేయ సంతతికి చెందిన వారు కూడ వారితో కలిసి పని చేశారు. తెల్లటి వెంట్రుకలు ఉన్నప్పటికి, వృద్ధాప్యంనకు చేరినప్పటికి ఎంతో ఉత్సాహంగా భారతీయ సోదరులు చేస్తున్నట్లుగా పనులు చేయసాగారు. "

**నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి:**

**మెహ్‌రాబ్‌కు చెందిన గోడల నిర్మాణం పూర్తి అయినది.**

" మస్జిద్ నిర్మాణం" పేరుతో ఆకర్షణీయమైన శీర్షికతో అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 8 జనవరి 1926 పేజి 2లో ఈ వార్తను ప్రచురించడం జరిగింది.

" మస్జిద్ నిర్మాణం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన కొనసాగుతున్నది. మెహ్‌రాబ్‌కు చెందిన గోడల నిర్మాణం కూడ సుమారుగా పూర్తి దశకు చేరుకున్నది.


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఉత్తర దక్షిణ దిక్కులకు చెందిన గోడల నిర్మాణం కూడ కొనసాగుతున్నది. గోపురంను నిర్మించడం కోసం ఇనుముతో తయారు చేసిన పెద్ద గార్డర్‌ను అమర్చడం జరిగింది. సుమారుగా 1/3 వంతు మస్జిద్ నిర్మాణ పనులు పూర్తి అయినాయి. వాతవరణం అనుకూలంగా ఉన్నచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఫిబ్రవరి లేదా మార్చి వరకు ఈ నిర్మాణం పూర్తి అవుతుంది. ”

**(అల్ ఫజల్ ఖాదయాన్ దారుల్ అమాన్ 8 జనవరి 1926 పేజి 2)**

నిర్మాణమవుతున్న మస్జిద్, నెమ్మది నెమ్మదిగా పెరుగుతున్న నిర్మాణ పనులు.

అలహాబాద్‌కు చెందిన ఆంగ్లేయ పతిక్ర పయనియర్ తన 20 జనవరి 1926 నాటి పత్రిక సండే ఎక్స్‌ప్రెస్‌లో ఈ విధముగా ప్రచురించింది.

“ సౌత్ ఫీల్డ్ (నజద్ వ ముబలడన్) కు చెందిన బృంధవనంలో లండన్‌లోని ప్రప్రథమ మస్జిద్ నెమ్మది నెమ్మదిగా నిర్మాణ పరంగా ఎదుగుతున్నది. ఈ మస్జిద్‌ను మునల్మానులలోని అహ్మదీయ వర్గం వారు తమ మతప్రయోజనాల కోసం నిర్మిస్తున్నారు. ఇంగ్లాండ్‌లో మొత్తం ముసల్మానుల సంఖ్యను చూసినట్లయితే సుమారుగా 1000 మంది వరకు ఉంటారు. వారిలో అధికులు ఆంగ్లేయ సంతతికి చెందిన ముసల్మానులే. ఈ మస్జిద్‌ను నిర్మాణ పరంగా చూసినట్లయితే నమాజీలను ఏకం చేయడం కోసం పైకి ఎక్కి అజాన్ ఇవ్వడానికి ఎలాంటి మినారను నిర్మించలేదు. అజాన్ ను కూడ మస్జిద్‌లోని ఒక దివిటి నుండే ఇవ్వనున్నారు. ”

(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 5 ఫిబ్రవరి 1926)

మస్జిద్ కోసం కార్పేట్
ఖాన్ బహాదుర్ అహ్మద్ అలాద్దీన్ జిందాబాద్.

పైన పేర్కొనబడిన శీర్షికతో అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 2 జులై 1926 నాటి మొదటి పేజిలో షేక్ యాకూబ్ అలీ సాహెబ్ ఇర్ఫాన్ రజయల్లాహు అన్‌హు గారి తరుపున ఈ వార్తను ప్రచురించడం జరిగింది.

“లండన్‌కు చెందిన ప్రప్రథమ మరియు ఏకైక మస్జిద్ నిర్మాణం సుమారుగా ఇప్పటి వరకు పూర్తిగావించబడింది. అతి త్వరలో ప్రారంభోత్సవం కూడ జరుగనున్నది. లండన్ మరియు యూరప్‌లో ఈ మస్జిద్‌ను గూర్చి ఎంతటి ఆశ్చర్యంలో ఉన్నారనగా రెండు పదుల సంఖ్యలోని పత్రికలు అనేకసార్లు రకరకాల కోణాలలో ఫోటోలను మరియు వాటికి చెందిన ప్రధాన అంశాలను ప్రచురించాయి. పత్రికలు ప్రతినిధులు, పరదేశీయ పర్యాటకులు కూడ సందర్శించుటకు వస్తున్నారు. వారి ఒక ప్రత్యేకమైన ప్రభావానికి గురవుతున్నారు. సిలువారాధలో మునిగిన ఈ ప్రపంచ కేంద్రములో ఈ మస్జిద్ అల్లాహ్ యొక్క ప్రప్రథమ గృహముగా, ఇస్లాం వైభవాన్ని, గౌరవాన్ని మరియు హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సౌందర్యమును, ప్రతాపంను ప్రకటించు కేంద్రముగా నిలుస్తుందనుటలో ఎలాంటి సందేహం లేదు. .....

గౌరవనీయులైన సేట్ అహ్మద్ అలాద్దీన్ సాహెబ్ గారికి మస్జిద్ నిర్మాణం పూర్తి అయ్యిందని తెల్పుచూ కార్పేట్ కోసం ప్రోత్సహపరుచగా, సత్కార్యములు, సౌభాగ్యములను చేపట్టుటకు ఎల్లప్పుడు తమ మనస్సును తెరచి ఉంచి, చేతులను పొడిగించే స్వభావం గలవారు, నా ప్రోత్సాహాన్ని వినగానే టెలిగ్రాం ద్వారా లండన్ మస్జిద్ కార్పేట్ కొరకు 100 ఫౌండ్లను చెల్లిస్తున్నట్లుగా సమాచారంను అందించారు. ..... చాలా విలువైన కార్పేట్లు మరియు కార్పేట్ దుప్పట్లు మస్జిద్‌కొరకు వస్తున్నాయి. కాని సేట్ అలాద్దీన్ గారు అందిస్తున్న కార్పేటుకు ఉన్నంత విలువ వాటికి లేవు. ...... అంతేగాకా మస్జిద్‌కు చెందిన ఒక సంవత్సర విద్యుత్ చార్జీలను చెల్లించుటకు హైదరాబాద్ జమాఅత్ ముందుకు వచ్చినది. అల్లాహ్ తాలా ఈ మిత్రులందరి మనస్సులను మరియు వారి గృహాలను తన తేజస్సుతో నింపుగాకా!. ఆమీన్!.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 2 జులై 1926, పేజి 1)**

**నిర్మాణం పూర్తిఅయినది:**

“ లండన్‌లో నిర్మించిన ప్రప్రథమ మస్జిద్ అహ్మదియ్య జమాఅత్ సభ్యుల త్యాగము మరియు అంకితభావమునకు నిలువెత్తు నిదర్శనం. ఆ మస్జిద్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి హస్తాలతో అక్టోబర్ 1924లో శంకుస్థాపన చేయబడినందున ఎంతో ప్రత్యేకమైనది, గర్వించ దగినది. ఆ మస్జిద్ ఎంతో ప్రముఖులను, మంత్రులను, వ్యాపారవేత్తలను తన శంకుస్థాపన కార్యక్రమమునకు ఆకర్శించినది. అల్ హందులిల్లాహ్, సుమ్మ అల్ హందులిల్లాహ్ ఎవరి పేరునైతే మారు మ్రోగించుటకు నిర్మించబడినదో ఆ నిర్మాణం పవిత్రుడైన ఆ అల్లాహ్ దయానుగ్రహాలతో నిర్మాణ పనులను పూర్తి చేసుకున్నది.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 8 అక్టోబర్ 26, పేజి 2)**

**మస్జిద్ ప్రారంభోత్సవం:**

అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 12 అక్టోబర్ 1926నాటి పత్రికలోని 3 పేజిలో అల్ ఫజల్ ఎడిటర్ గారు మస్జిద్ ప్రారంభోత్సవ శుభవార్తను అందిస్తూ ఇలా వ్రాసారు:

“ఓ అహ్మదీయ జమాఅత్ యువకులారా!, ఓ అహ్మదియ్య జమాఅత్ యువతులారా! ఓ అహ్మదియ్య జమాఅత్ బాలబాలికలారా! ఓ అహ్మదియ్య జమాఅత్ వృద్ధులారా! మీకు శుభాకాంక్షలు, వేలవేల శుభాకాంక్షలు. 3అక్టోబర్ 1926వ తేదిన ఎంతో వైభవముగా, ఎంతో ఘనంగాఅల్లాహ్ ముందు సాష్టాంగం చేయువారి కోరకు ఈ రోజు ఆ మస్జిద్‌ను ప్రారంభించడం జరిగింది. మస్జిద్‌ను తెరవడం జరిగింది.

లక్నో నుండి ప్రచురించబడే హదమ్ పత్రిక 7 అక్టోబర్‌న ఈ ప్రారంభోవత్సంను గూర్చి ఈ విధముగా ప్రచురించింది:

“ లండన్ 3 అక్టోబర్. ముసల్మానులకు చెందిన అహ్మదియ్య జమాఅత్ వర్గము లండన్‌లో తమకంటూ ఒక ప్రధానమైన కేంద్రమును స్థాపించాలని చాలా సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే దేవుడా దేవుడా అని పలుకుతూ ఉండడం వలన చాలా రోజుల నిరీక్షణ తరువాత ఈ రోజు ఆ కోరిక నెరవేరింది. సౌత్ ఫీల్డ్ ప్రాంతంలో ఉన్నటు వంటి నైరుతి లండన్‌లో నిర్మించినటు వంటి మస్జిద్‌ను అసంఖ్యాక ముసల్మానులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రముఖులు, వ్యాపార వేత్తల ఆధ్వర్యంలో ప్రారంభించబడింది.

అమీర్ ఫైసల్ బిన్ సుల్తాన్ ఇబ్నే సఊద్ చేతుల మీదిగా ఈ మస్జిద్ ప్రారంభోత్సవం జరిపించాలని చివరికి వరకు భావించారు. కాని అమీర్ సాహెబ్ గారి తండ్రి గారు వారిని ఆ కార్యక్రమములో పాల్గొనకూడదని అడ్డుకున్నట్లుగా తెల్పునట్టి ఇమాం మస్జిద్ మౌలానా దర్ద్ గారి నోటిస్ మస్జిద్ ద్వారం వద్ద ప్రజలు చదివిని నిరాశ చెందారు. చివరికి ఈ ప్రారంభోత్సవం షేక్ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ మాజి మంత్రివర్యులు పంజాబ్ రాష్ట్రం గారి చేతుల మీదిగా జరిగింది. ఆకాశం పూర్తిగా స్పష్టముగా లేకున్నను అక్కడక్కడ మబ్బులు మాత్రం చెదిరినట్లుగా కనిపిస్తున్నాయి. కొన్ని సార్లు సూర్యుడు బయటికి కనిపించేవాడు. కొన్ని సార్లు మబ్బుల చాటున దాక్కునేవాడు. ప్రారంభోత్సవం కార్యక్రమము మొదలు కావడానికి కొన్ని గంటల ముందు మినారలు ఉన్నటు వంటి మస్జిద్ భాగం మొత్తం లైట్లతో పెళ్ళి కూతురును అలంకరించినట్లుగా అలంకరించడం జరిగింది. దారిన వెళ్ళే ప్రజలందరు ఆశ్చర్యముతో అలా నిలబడి చూస్తూ ఉండిపోయారు.

షేక్ అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ కంటే ముందు కార్యక్రమానికి మహారాజ బర్దువాన్ విచ్చేశారు. వారిని ప్రజలు ఎంతో సంతోషముతో స్వాగతించారు. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు రాజకుమారులైన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారు భారతదేశం నుండి టెలిగ్రాం ద్వారా పంపించిన సుదీర్ఘ సందేశాన్ని ఇమాం మస్జిద్ గారు చదివి వినిపించారు. అంతేగాకా ప్రపంచ నలుమూలల నుండి వచ్చినటు వంటి సందేశాలను కూడ చదివి వినిపించారు. మస్జిద్ ఇమాం గారు ఒక సుదీర్ఘమైన ఉపన్యాసం చేశారు. అందులో అమీర్ ఫైసల్ గారు పాల్గొనక పోవడం కల్గినటు వంటి ఒక అపోహను తొలిగించు అంశంను వివరించారు.

షేక్ అబ్దుల్ ఖాదిర్ గారు ఎప్పుడైతే మస్జిద్ తలుపులను తెరిచారో అప్పుడే అల్లాహు అక్బర్ అనే మనస్సును పులకరింపజేయునట్టి నినాదాలు ఆకాశాన్ని మిన్నంటాయి. ఆ తరువాత సభ్యులందరు మస్జిద్‌లోకి ప్రవేశించారు. అక్కడ ఉపన్యాసాలు కొనసాగాయి. షేక్ అబ్దుల్ ఖాదిర్ గారు అమీరే ఫైసల్ గారు పాల్గొనలేక పోయినందున చింతిస్తూ ఇలా అన్నారు. నిజానికి నేను అహ్మదీయుడినికాను, కాని నేను ఎంతో సంతోషంగా ఈ మస్జిద్‌ను ప్రారంభిస్తున్నాను అని అన్నారు. ఆ తరువాత వారు తమ ఉపన్యాసంలో అధిక భాగం అహ్మదియ్య జమాఅత్ యొక్క ప్రత్యేకతలను, సేవా కార్యక్రమాలను గూర్చి తెలిపారు. ఆపై ఇలా అన్నారు. వివిధ వర్గాలు లేని మతమేదియు ప్రపంచలేదు లేదు. కావున ఇస్లాం మతం కూడ వర్గరహితతకు అతీతం కాదు.

మహారాజా బర్దువాన్ గారు ఇలా తెలిపారు. నిజానికి నేను ముసల్మానుడిని కాను అయినా కూడ ఈ కార్యక్రమములో పాల్గొనడంను నా బాధ్యతగా భావించాను.

నిజం చెప్పాలంటే ఇది నా కర్తవ్యం. .... ఉపన్యాసాల తరువాత తేనేటి విందును ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మొదటిసారిగా లండన్‌లో అల్లాహ్ అక్బర్ అనే నినాదాలు మిన్నంటాయి. అనగా బిలాల్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతినిధి అయినటువంటి అజాన్ పలుకులు " అల్లాహు అక్బర్ " మిన్నాంటాయి. అప్పుడు ముసల్మానులు వజూ చేసుకోని ఒకే వరుసలో నిలబడినారు.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ 12 అక్టోబర్ 1926, పేజి 12)**

కలకత్తా సీనిమా హాల్‌లో మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రదర్శించడం.

సయ్యద్ కరీం బక్ష్ అహ్మది, నివాసం కలకత్తా గారి వైపు నుండి ఈ వార్త ప్రచురించబడింది.

" ఈ వారం కలకత్తాలోని అన్ని పెద్ద పెద్ద సీనిమా హాల్లలో అహ్మదియ్యా మస్జిద్ లండన్ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చూపిస్తున్నారు. ఇందుకు శీర్షికగా " లండన్‌లో ఇస్లాం" అని నిర్ణయించారు. అందులో ఖాన్ బహాదుర్ అబ్దుల్ ఖాదిర్ గారిని స్వాగతించడం, మస్జిద్ తలుపులు తెరవడం, ప్రజలు ఏకం కావడం వంటి దృశ్యాలను చూపించారు. నేను నిన్న ఇక్కడి గ్లోబ్ థియేటర్‌లోకి వెళ్ళాను. అచట ముసల్మానుల సమూహం ఉన్నది. మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చూపించినప్పుడు ప్రజలు సంతోషంతో చప్పట్లు కొట్టారు. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 23 నవంబర్ 1926, పేజి 2)**

యూరప్‌కు చెందిన రెండు పదుల సంఖ్యలోని వార్త పత్రికలు కూడ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గూర్చి ప్రచురించాయి. పేజిలు తక్కువగా ఉన్నందున వలన మేము ఆ వార్తా కథనాలను ఇక్కడ వదిలివేస్తున్నాము. ఆసక్తి కల్గిన సభ్యులు అల్ ఫజల్ లో ఆ వార్తలను చదవవచ్చును.

**ఎంతో ఘనంగా ప్రారంభోత్సవమైన అహ్మదియ్య మస్జిద్ లండన్.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారు ఇలా తెలిపారు:

" లండన్‌లో మస్జిద్ నిర్మాణం జరుగకూడదని అల్లరి మూకలు ప్రయత్నించాయి. కాని అల్లాహ్ తాలా వారి ముఖాలు తెల్లబోయేలా చేసి, కేవలం మస్జిద్ నిర్మాణం చేపట్టడమే కాకుండా, నిర్మాణం పూర్తి అయినా తరువాత ఎంతో వైభవముగా ప్రారంభోత్సవ కార్యక్రమ సామాగ్రిని కూడ ఏర్పాటు చేశాడు. గతంలో ఎన్నడు ఇలాంటి ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగలేదని ప్రతి ఒక్కరు అంగీకరించారు. సుమారు 200లకు పైబడిన యూరప్ వార్తా పత్రికల వారు ఎంతో గొప్పగొప్ప పదాలలో ప్రస్తావనను ప్రచురించారు. ఆ పత్రికలన్నియు ఇంగ్లాండ్‌కు చెందినవే. అవియే గాకుండా ఇతర దేశాల నుండి ప్రచురించబడే పత్రికలు కూడ మస్జిద్ ప్రారంభోత్సవ వార్తలను ప్రచురించాయి. వాటి కటింగ్స్ కూడ చేరుతున్నాయి. ఈ విధముగా చూసినచో ఇప్పటి వరకు సుమారుగా 25 కోట్ల మంది ప్రజల వరకు " లండన్‌లో ఒక మస్జిద్‌ను నిర్మించడం జరిగింది, దానిని ప్రారంభించారు కూడ, ఏ అహ్మదియ్య జమాఅత్ ఈ మస్జిద్‌ను నిర్మించినదో ఆ జమాఅత్‌ను మిర్జా గులాం అహ్మద్ గారు స్థాపించారు. పైగా వారు, అల్లాహ్ తాలా తమను మసీహ్ మౌవూద్‌గా మరియు ప్రవక్తగా అవతరింపజేశాడని, ఇస్లాంను వ్యాప్తింపజేయడమే తమ కర్తవ్యమని ప్రకటించుకున్నారు. " అనే సందేశం ప్రపంచలో ఉన్నటు వంటి ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒకరి వరకు చేరింది. స్వయముగా ఇంగ్లాండ్‌కు చెందిన పత్రికల వారు, ఇతర వర్గాలకు చెందిన ప్రజలు వ్యక్త పర్చు అభిప్రాయమేమనగా, ఇప్పుడు మనకు లభించిన పబ్లిసిటిని చూసినచో ఒకవేళ మనం ఇందుకోసం రెండు కోట్ల రూపాయలను ఖర్చు చేసినా కూడ మనకు ఇంతటి పబ్లిసిటి లభించి ఉండేదికాదు. నిజానికి మరికొందరు ఏమన్నారనగా, రెండు కోట్ల రూపాయలు కాదు, రెండు కోట్ల పౌండ్‌లను ఖర్చు చేసినా కూడ మస్జిద్ కోసం ఖర్చు చేసినందున వచ్చిన పబ్లిసిటి వచ్చేది కాదు. పైగా ఆ మస్జిద్ ప్రారంభోత్సవంలో గొప్ప గొప్ప నాయకులు, ప్రముఖులు , పార్లమెంట్ సభ్యులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, మంత్రులు, నవాబ్‌లు, ఇతర ప్రముఖులు, వ్యాపార వేత్తలు వంటి వారు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేవలం పాల్గొనడమే కాకుండా , అత్యున్నత స్థాయికి చెందిన ప్రజలు ఎంతో ఆసక్తిని కనబర్చినారు. సంతోషాన్ని వ్యక్త పర్చినారు. మరికొందరు ఈ కార్యక్రమములో పని చేయడాన్ని కూడ అదృష్టముగా భావించుకున్నారు. ఎంతో ఉత్సాహంతో ముందుకు అన్ని రకాల పనులు చేశారు. భారతదేశానికి చెందిన గొప్ప గొప్ప వారు కూడ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఒక విధముగా చెప్పదలచినచో మహారాజ బుర్ద్వాన్ కూడ పాల్గొన్నారు. పైగా వారు తమ అభిప్రాయాలను వెల్లడించుటకు అవకాశాన్ని కల్పించమని అనుమతిని కోరారు. ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారు ఇలా అన్నారు. నేను హైందవుడిని. కాని నేను ఈ కార్యక్రమములో పాల్గొనడాన్ని నా బాధ్యతగా భావించాను. అంతేగాకా 11 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. జర్మనీ, ఇటలీ, చీన్ వంటి దేశాల నుండి మంత్రులు కూడ వచ్చారు. మస్జిద్‌కోసం సమకూర్చిన ధనం ఎక్కడ? అని ప్రశ్నించేవారికి నేను ఇచ్చే సమాధానం ఇదే. మీరు వినండి!. ఆ ధనం ఇక్కడ ఖర్చు చేయబడింది.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 9 నవంబర్ 1926)**

మస్జిద్ ప్రారంభోత్సవంను పురస్కరించుకోని హుజూర్ రజియల్లాహు అన్‌హు గారు పంపిన సందేశాన్ని కూడ అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్ పత్రిక 26 అక్టోబర్ 1926నాటి సంచికలోని 3వ పేజిలో ప్రచురించినది. అక్కడ చూడవచ్చును.

**ముసల్మానుల అసఫలీకృత ప్రయత్నాలు:**

హుజూర్ రజియల్లాహు అన్‌హు గారు ఇంగ్లాండ్‌కు చెందిన వార్త పత్రికలు గొప్పదనం మరియు విస్తృత ప్రచురణలను గూర్చి ప్రస్తావించిన తరువాత ఇలా తెలిపారు.

" 15 సంవత్సరాలుగా ముసల్మానులు ప్రయత్నిస్తున్నారు, ముస్లిం దేశాల ప్రభుత్వాలు కూడ వారికి మద్దతు పలికాయి. సంపన్నులు కూడ ఇందుకోసం సిద్ధముగా ఉన్నారు. కాని ఇవన్ని ఉన్నప్పటికి వారు ఏమి చేయలేక పోయారు. ఎలాంటి మస్జిద్‌ను కూడ వారు నిర్మించలేక పోయారు. కాని అహ్మదీయులు ఎప్పుడైతే మస్జిద్‌ను నిర్మించాలని సంకల్పించుకున్నారో వెంటనే ఒక మస్జిద్‌ను అక్కడ నిర్మించారు. టర్కీకి చెందిన మాజి చక్రవర్తి సుల్తాన్ అబ్దుల్ హమీద్, భారత దేశానికి చెందిన అనేక మంది సంపన్నులు, ఇతర ముస్లిం ప్రభుత్వాలు, ముసల్మాను రాజులు అందరు లండన్‌లో తప్పకుండా ఒక మస్జిద్‌ను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారు. కాన్ని అన్ని రకాల సామాగ్రి ఉన్నప్పటికి, వసతులు ఉన్నప్పటికి నిర్మించలేక పోయారు. కాని అహ్మదీయులు మస్జిద్ నిర్మించాలని సంకల్పించుకోగానే ఆలస్యం చేయకుండా నిర్మించి చూపారు అని, గొప్ప గొప్ప పత్రికలు అవి కూడ ఒకటి రెండు కాదు చాలా పత్రికలు ప్రచురించాయి. "

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 9 నవంబర్ 1926)**

చివరిలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పదాలలో ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను. హుజూర్ ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా ఈ మస్జిద్ హక్కును చెల్లించు భాగ్యము కల్పించుగాకా!, అన్ని మస్జిద్‌ల హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!. .....తమ ప్రార్థనల హక్కును చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!, అల్లాహ్ తాలా సందేశాన్ని వ్యాపింప జేయు హక్కును నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!, ఇస్లాం ప్రచార హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!. అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేసి తీర్చిదిద్దిన ముసల్మానుల వలే నిజమైన ముసల్మానులుగా మారునట్టి భాగ్యమును కల్పించుగాకా!. అతడే ఈ కాలంలో హుజూర్ (స) గారి నిజమైన శిష్యుడిని ఇస్లాం పునరుద్ధరణ కోసం, ప్రపంచంలో ఇస్లాం మరియు ఏకేశ్వరుడైన అల్లాహ్ ప్రభుత్వాన్ని నెలకొల్పడం కోసం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకమును ప్రపంచంలో ఎగరవేయడం కోసం అవతరింప జేశాడు. అల్లాహ్ తాలా మనందరికి ఇట్టి భాగ్యమును కల్పించు గాకా! ఆమీన్.

---

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

## చిన్న చిన్న విషయాలకే విడాకులు తీసుకోవడం సరికాదు.

**(హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు 21 జూన్ 1946)**

తష్హవూద్, తవూజ్ మరియు ఫాతిహా అధ్యాయణం పఠనానంతరం ఇలా తెలిపారు: "మానవ జీవితమనే ప్రధాన ఘట్టానికి భార్యభర్తలు భాగస్వాములుగా ఉంటారు. మానవులు ప్రాపంచిక జీవనం కొనసాగించుటకు కావసిన అతి ప్రధానమైన మాధ్యమం భార్యభర్తల అనుబంధం. అట్టి అనుబంధం నుండే మానవుడు మనశ్శాంతిని, ప్రశాంతతను పొందుతాడు. భార్యభర్తల అనుబంధం వలన లభించునట్టి మనశ్శాంతి, ప్రశాంతత మానవునికి మరేచోట లభించదు. అందుకే అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో ఈ వ్యక్తులను ఒకరు మరొకరికి మనశ్శాంతి మరియు ప్రశాంతను చేకూర్చు కారకులుగా నిర్ధారించాడు. అందుకే భగవంతుడు ఆదమ్ (అ) (పురుషుల) కొరకు హవ్వాను (స్త్రీ)ని సృష్టించాడని, తద్వారా ఆమే ఆదమ్‌కు మనశ్శాంతి, ప్రశాంతతను చేకూర్చుటకు కారణమైనదని బైబిల్‌లో పేర్కొనడం జరిగింది. అనగా హవ్వా లేకుండా ఆదమ్ (అ)కు మనశ్శాంతిగాని, ప్రశాంతత గాని మరెక్కడ లభించదని అర్థం. కాని ఈ ఇరువురు వ్యక్తులు కొన్నిసార్లు ఒకరు మరొకరికి మనశ్శాంతిని, ప్రశాంతతను చేకూర్చుటకు బదులుగా తగాదలు, గొడవలకు కారకులవుతారు. మనశ్శాంతి, ప్రశాంతతకు బదులుగా మానవులకు అందుకు భిన్నముగా అనగా భర్తకు భార్య, భార్యకు భర్త ఈ ప్రపంచంలోనే అందరికన్న ఎక్కువ బాధించువారిగా తయారు అవుతారు. ప్రపంచంలో వేలాది కుటుంబాలు వారి భార్యల కొరకు చాలా నీచమైన నరకపు కుంపటిలా ఉంటాయి. వేలాది భార్యలు తమ భర్తల కోసం నీచమైన నరకపు కుంపటిలా ఉంటారు. ఇలాంటి పరిస్థితులలో ఇస్లాం మనకు ఒక ఉన్నతమైన మార్గదర్శకం చేసింది. నిజానికి ఆయా ఆదేశాల దృష్ట్యా చూసినచో మనము ఏ మాత్రం ఆందోళన, ఆవేధన చెందవలసిన అవసరమే ఉండదు. కాని ఇక్కడ ఉత్పమన్న మవుతున్న ప్రశ్న ఏమిటనగా, ఇట్టి ఇస్లామీయ బోధనలను ఆచరించుటకు ఎంత మంది సిద్ధముగా ఉన్నారు?. ముస్లిమేతరులు ముందుగానే ఇస్లామీయ బోధనలపై ఆరోపణలు చేస్తుంటారు. ఇస్లామీయ బోధనలను స్వీకరించిన ముసల్మానులు కూడ ఇస్లామీయ బోధనల ఆచరణ నుండి చాలా దూరం వెళ్ళిపోయారు. వారు ఖుర్‌ఆన్ బోధనల వైపు రావడానికి ఏ మాత్రం సుముఖముగా లేరు. పైగా వారు ఇతర న్యాయ స్థానాల ద్వారా తమ సమస్యలకు పరిష్కారమును అన్వేషిస్తుంటారు. ఒకవేళ ఏ భార్య, భర్తకు ఏదేని విషయంలో ఏదేని తగాద వచ్చినచో వారికి మీరు ఖుర్‌ఆన్ బోధనల ఆధారంగా మీ సమస్యను పరిష్కరించు కోండి అని సలహా ఇచ్చినచో వారి బంధువులు మధ్యలో దూరి ఆయా భోధనల ప్రకారం ఆచరించినచో మిగిలిన జీవితానికి ఆధారం ఏముంటుంది, మేము వాటిని ఆధారం చేసుకోని ఏ విధముగా తీర్మాణం చేసుకోవాలి అని అంటారు. అలా చూసినచో వారి దృష్టిలో ఖుర్‌ఆన్ కరీం ఒక గాధలతో కూడిన గ్రంథము మాత్రమే. దానిని గ్రంథాలయంలో అలంకరణ కోసం అమర్చునట్టిగా భావిస్తుంటారు. అంతేగాని దానిని ఆచరించుటకు మాత్రం సిద్ధముగా ఉండరు. ఎవరైతే ఖుర్‌ఆన్ బోధనలు ఆచరణయోగ్యం కావని భావిస్తుంటారో అలాంటి వారు ఇస్లాం పరిధిలో ఎందుకు ఉంటారు?. అలాంటి వారు ఇస్లామీయ బోధనలను విడిచిపెట్టవలెను. అతని దృష్టిలో ఆచరణయోగ్యమైన మతము ఏదైన ఉన్నచో దానిని ఎంచుకోవాలి. తద్వారా అతని మనస్సు అయినా స్వేచ్ఛగా ఉంటుంది. ఎప్పుడైతే అతడు ఇస్లామీయ బోధనలను తప్పుగా, ఆయిష్టముగా చూస్తాడో అప్పుడు అతడు ఆ మతాన్ని ఎందుకు వదిలి వేయడం లేదు?. ఇంకా ఎందుకు తన మనస్సును చంపుకోని ఇష్టంలేని మతాన్నే పట్టుకోని వ్రేలాడుతున్నారు?.

నేను నా జమాఅత్ సభ్యులకు తెలియ జేయున దేమనగా, మన జమాఅత్‌లో కూడ గతంలో కన్న ఎక్కువగా భార్యభర్తల గొడవలు అవుతున్నాయి. గొడవల విషయానికి వచ్చినచో గొడవ పడడం తప్పుకాదు. ఎందుకనగా ఇది మానవ స్వభావంలోనే ఉన్నది. భార్యభర్తల మధ్య అప్పుడప్పుడు అలకలు, కోపాలు రావడం సహజం. కాని గొడవలు, అలకలు, కోపతాపాలు మొదలైన తరువాత ఇస్లామీయ బోధనలను లెక్కచేయక పోవడం చాలా పెద్ద తప్పు. ఇలాంటి పరిస్థితులలో ప్రజలు సాధారణముగా ఇస్లామీయ బోధనలను పట్టించుకోక పోవడమే కాకుండా చాలా దౌర్జన్యానికి పాల్పడుతుంటారు. ఈ క్రమంలో ఇస్లామీయ బోధనలను పూర్తిగా వదిలి వేయడాన్ని నేను గమనిస్తున్నాను. ఇలాంటి పరిస్థితి నాకు చాలా బాధను కల్గిస్తుంది. మన కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శం ఎంతో ఉత్తమమైనది. మనం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసినట్లయితే హుజూర్ (స) కేవలం ఒక భర్తయే గాకుండా వారు ఒక ప్రవక్త కూడ. హుజూర్ (స) ఒక వ్యవహారకర్త, ఒక నాయకుడు. కాని ఈ స్థితి గతులన్నియు ఉన్నప్పటికి హుజూర్ (స) ఒకానొక స్థితిలో తమ ప్రియమైన ఒక శ్రీమతికి ఒక విషయాన్ని తెలిపి, దానిని ఎవరికి చెప్పకూడదని అన్నారు. కాని హుజూర్ (స) గారి ఆ శ్రీమతి ఆ విషయాన్ని తమ స్నేహితురాలికి అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇతర సతీమణులకు చెప్పారు. అందుకు అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా హుజూర్ (స)కు " నీ ఫలాన శ్రీమతి ఫలాన రహస్య విషయాన్ని ఫలాన ఫలాన నీ ఇతర శ్రీమతులకు కూడ తెప్పింది" అని తెలిపాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ శ్రీమతిని హెచ్చరించుటకు ఇకపై తాను మస్జిద్‌లోనే ఉంటాను, ఇక నేను ఏ శ్రీమతి ఇంటికి వెళ్ళను అని నిర్ణయించుకున్నారు. హుజూర్ (స) మస్జిద్ ప్రాంగణంలోనే తమ కంటూ ఒక గుడారమును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హుజూర్ (స) ఆదేశం మేరకు ఒక గుడారమును ఏర్పాటు చేయడమైనది. హుజూర్ (స) ఆ గుడారములోనే ఉన్నారు. మక్కా వారు తమ భార్యలతో సున్నితముగా వ్యవహరించేవారు కాదు. పంజాబీయులు కూడ తమ భార్యలను చక్కబెట్టుకోవడం కోసం ఒకే వైద్యాన్ని అచరిస్తుంటారు. అదేమనగా కర్ర చేతపట్టుకొని విపరీతముగా కొడుతారు. అదే విధముగా మక్కా వారు కూడ వారి భార్యలతో కఠినముగా వ్యవహరిస్తుంటారు. వారి భార్యలకు ఏ విషయంలో కూడ సలహా ఇచ్చే హక్కు ఉండేది కాదు. పురుషుల ముందు మాట్లాడేవారు కాదు. మక్కా కంటే మదీనాలో కొంత వరకు మహిళలకు స్వేచ్ఛ ఉండేది. ఆ తరువాత అల్లాహ్ తాలా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మహిళలకు కల్పించిన స్వతంత్ర్యం పూర్వపు స్వతంత్ర్యం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఉంటుంది. మొత్తానికి మదీనాకు చెందిన మహిళలు అప్పుడప్పుడు తమ భర్త ముందు మాట్లాడేవారు. కాని మక్కా వారిలో అదే విధముగా కఠినత్వం కొనసాగేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో గుడారం వేయించుకున్నందున హుజూర్ (స) తమ సతీమణులకు విడాకులు ఇచ్చి ఉంటారు అని అనుచరులలో గుసగుసలు మాట్లాడుకోవడం మొదలైనది. ఈ క్రమంలోనే ఒక అనుచరుడు ఆందోళన చెందుతూ హజ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి మదీనా నుండి రెండు మూడు మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక గ్రామంలో నివాసం ఉండేవారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. ఆ రోజులలో మా జీవితం చాలా కష్టముగా కొనసాగేది. అందువలన మేము ప్రతిరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమావేశాలలో పాల్గొనలేక పోయేవారము. ఇందుకోసం మేము వంతులు వేసుకునేవారము. ఒక అనుచరుడు వెళ్ళి ఆ రోజు మొత్తం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ఉండేవారు. రాత్రివేళ తిరిగి వచ్చి ఆ రోజు విషయాలన్నింటిని తమ మిత్రులకు తెలియజేసేవారు. మరుసటి రోజు ఆ అనుచరుడు పనికి వెళ్ళేవాడు. ఆ బృంధానికి చెందిన రెండవ అనుచరుడు మరుసటి రోజు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధికి వెళ్ళేవారు. హుజూర్ (స) నేర్పిన, మాట్లాడిన విషయాలన్నింటిని వినేవారు, తిరిగి రాత్రికి తమ మిత్రుల వద్దకు వచ్చి వారికి ఆ విషయాలను వినిపించేవారు. ఆ ఘటన చోటు చేసుకున్న రోజు హజ్రత్ ఉమర్ రజి గారి మిత్రుని వంతు. ఆ మిత్రుడు మదీనా నుండి తిరిగి వచ్చి, హజ్రత్ ఉమర్ రజి తో ఇలా అన్నారు. ఓ ఉమర్ ! మదీనాలో ఏమి జరిగిందో నీకు తెలుసా?. హజ్రత్ ఉమర్ రజి ఏమి జరిగింది? అని అడిగారు. అందుకు ఆ అనుచరుడు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారు తమ పవిత్ర సతీమణులకు విడాకులు ఇచ్చారు. ఆ అనుచరుడి మాట వినగానే హజ్రత్ ఉమర్ రజి చాలా ఆందోళన చెందారు. ఎందుకనగా, రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివాహంలో హజ్రత్ ఉమర్ రజి గారి కుమార్తె హజ్రత్ హఫ్సా రజి గారు కూడ ఉన్నారు. హజ్రత్ ఉమర్ రజి మదీనాకు చేరుకున్నారు. చేరుకోవడంతోనే హజ్రత్ హఫ్సారజి గారి ఇంటికి వెళ్ళారు. వారు రజి ఇంటికి చేరుకునే సమయానికి హజ్రత్ హఫ్సా రజి గారు ఏడుస్తూ కూర్చున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఇంట్లోకి ప్రవేశిస్తూనే హజ్రత్ హఫ్సా రజితో ఇలా అన్నారు. మూర్ఖురాలా! నేను ముందు నుండే నీకు హెచ్చరిస్తూ

వస్తున్నానా? లేదా? " నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించుము, నీవు హజ్రత్ ఆయిషా రజి వ్యవహరించినట్లుగా వ్యవహరించకుము. ఆయిషా రజి గారి స్థాయి వేరు, నీ స్థాయి వేరు కదా!. కాని నీవు నా మాటలు పట్టించుకునే దానివి కాదు. ఇప్పుడు ఏమైందో చూడు" అని అన్నారు. ఆ తరువాత హజ్రత్ హఫ్సా రజితో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సతీమణు లందరికి విడాకులు ఇచ్చారని తెలిసింది ఇది నిజమేనా? అని అడిగారు. అందుకు హజ్రత్ హఫ్సా రజి " లేదు, విడాకులు ఇవ్వలేదు కాని కోపంతో వెళ్ళిపోయారు " అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి అక్కడి నుండి బయలుదేరి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిధికి చేరుకోని గుడారంలోకి వచ్చుటకు అనుమతిని కోరారు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి గుడారంలోకి రావడానికి అనుమతిని ఇచ్చారు. అప్పుడు ఉమర్ రజి గుడారంలోకి వెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు. నేను గుడారంలోకి వెళ్ళిచూడగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చాప పై పడుకోని ఉన్నారు. ఆ చాప ఎత్తుపల్లాలు గా ఉన్నది. నేను వెళ్ళడంతో హుజూర్ (స) చాప పై కూర్చున్నారు. కాని హుజూర్ (స) గారి వీపు భాగంలో చాప అచ్చులు పడ్డాయి. నేను హుజూర్ (స)తో ఇలా అన్నాను. ఓ రసూలుల్లాహ్! విశ్రాంతి మరియు విలాసవంతమైన సామాగ్రి కైసర్ మరియు కిస్రాల వద్ద ఉన్నాయి. వారు తమ జీవితమును ఎంతో సు:ఖముగా, సౌకర్యవంతముగా జీవిస్తున్నారు. కాని మీ కోసం విశ్రాంతి తీసుకునే ఏ సామాగ్రి కూడ లేదు. మీ కోసం ఈ చాప ఉన్నది. దీని గుర్తులు కూడ మీ శరీరంపై కనిపిస్తున్నాయి. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు. నేను ఈ విషయాన్ని ఉద్దేశపూర్వకముగానే అడిగాను. ఎందుకనగా ఒకవేళ హుజూర్ (స) కోపంగా ఉన్నచో వారి కోపం ఈ విషయంతో దూరమవుతుంది అని నేను భావించాను. నా మాట విని హుజూర్ (స) నవ్వారు. నేను ఆ సమయాన్ని అదృష్టముగా భావించి, ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ ! మీరు మీ సతీమణు లందరికి విడాకులు ఇచ్చారు అని అనుకుంటున్నారు. ఇది నిజమేనా?. అందుకు హుజూర్ (స) లేదు, నేను విడాకులు ఇవ్వలేదు అని అన్నారు. మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ! నీవు ఆయిషా రజి వలే నడుచు కోవద్దు అని, మిమ్ములను గౌరవించాలని, మీతో మర్యాదగా ప్రవర్తించాలని నేను హఫ్సాకు నచ్చజెబుతూనే ఉన్నాను. మరల ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మా మక్కా ప్రజల ముందు మా భార్యలు మాట్లాడేవారు కాదనే విషయం మీకు తెలియనిది కాదు. ఒకరోజు ఏదో విషయంలో నా భార్యకు నాకు సలహా ఇవ్వడానికి ప్రయత్నించినది. అందుకు నేను నీ స్థాయి ఏమిటో చూసుకో, నాకు సలహా ఇవ్వడం నీ పనియా? అని వారించాను. కాని మా మహిళలను నెమ్మది నెమ్మదిగా ఈ మదీనా మహిళలు మార్చివేశారు. ఒక రోజు నేను మరల ఏదో విషయం మాట్లాడుతుండగా నా భార్య మరల నాకు సలహా ఇవ్వడానికి ప్రయత్నించినది. ఆమేను నేను అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఆమే నాతో " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఇంట్లో హుజూర్ (స) సతీమణులు హుజూర్ (స)కు సలహాలు ఇస్తుంటారు. అలాంటప్పుడు మీరు ఎవరు మమ్ములను అడ్డుకోవడానికి" అని సమాధానం ఇచ్చింది. ఈ విధముగా హజ్రత్ ఉమర్ రజి ఎంతో సున్నితముగా హుజూర్ (స)కు మీరు మహిళలకు స్వతంత్ర్యమును కల్పించారు. కావున ఒకవేళ వారు ఏదైన పొరపాటు చేసినచో వారు క్షమించబడుటకు అర్హులు కదా! అని గుర్తుచేశారు. ఏది ఏమైనప్పటికి మొత్తానికి రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం అలా మహిళల హక్కులను ఎంతో గొప్పగా కాపాడినారు. చివరికి హుజూర్ (స) తమ చివరి ప్రసంగంలో కూడ మహిళలతో ఉత్తమముగా వ్యవహరించండి, మీ బానిసలను మీ సోదరుల వలే భావించండి, వారి శక్తిని మించి వారితో పని చేయించుకోవద్దు అని పదే పదే చెప్పారు.

మొత్తానికి మహిళల హక్కులను ఇస్లాం కాపాడినంతగా మరే మతం కాపాడ లేదు. కాని మానవుడు సమ్మెళిత స్వభావం కల్గినవాడు కావున అతనిలో అనేక రకాల అలవాట్లు, కోరికలు ఉంటాయి. అందువలన అప్పుడప్పుడు భార్యభర్తలలో కూడ చిన్నపాటి విభేదాలు కల్గుతుంటాయి. మరియు వారి అనుబంధాలు ఒకే స్థితిలో ఎప్పుడు ఉండవు. ఒకవేళ ఈ విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నచో ఇలాంటి పరిస్థితిలో భర్త భార్యకు విడాకులు ఇవ్వవచ్చును లేదా భార్య భర్త నుండి విడాకులు తీసుకోవచ్చును అని ఇస్లాం ఆదేశిస్తున్నది. కాని ఈ విడాకులు తీసుకోవడానికి ముందు కొన్ని ఆదేశాలను కూడ పాటించాలని సూచించింది. వాటిని పాటింప జేయడం భర్త, భార్య మరియు ఖాజీల బాధ్యతగా నిర్ధారించింది. తద్వారా ఈ విడాకులు సర్వసాధారణం కాకూడదని భావించింది. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. **ఇన్న అబ్ఘజల్ హలాలి ఇన్దల్లాహి త్తలాఖు** అనగా ధర్మబద్ధమైన వాటిలో కూడ అల్లాహ్ తాలాకు అన్నిటికంటే అయిష్టమైనది విడాకులు.

ధర్మబద్ధమైన వాటిలో అల్లాహ్‌కు అత్యంత అయిష్టమైనది విడాకులే అయినప్పుడు ఒక విశ్వాసి, పైగా మనస్సు నిండా అల్లాహ్ అభిమానంను నింపుకున్న వాడు దాని దారిదాపులకు ఎలా వెళ్ళుతాడు?. అది అల్లాహ్ తాలాకు అత్యంత అయిష్టమని తెలిసిన తరువాత. ధర్మబద్ధమైన ప్రతి పనిని చేసితీరాలనే నిబద్ధత ఎక్కడా లేదు. మీలో ప్రతి ఒక్కరికి బనారస్, కలకత్తా, మద్రాస్, ముంబైకు వెళ్ళడం ధర్మబద్ధమని తెలుసు. కాని ఎంత మంది ఆయా ప్రాంతాలను చూడడానికి వెళ్ళారు?. ఒకవేళ ధర్మబద్ధమైనది అంటే దానిని తప్పకుండా చేయాలని భావించినచో ఆయా ప్రాంతాలను పర్యటించడం కోసం డబ్బులేకుండా ఉన్నటు వంటి ప్రజలు వారు తమ ఆస్తులను విక్రయించేవారు. ఆపై ఆ ధర్మబద్ధమైన పనిని తప్పకుండా పూర్తి చేసేవారు. కాని ప్రజలు అలా నడుచుకోక పోవడం ద్వార తెలియునదేమనగా, ధర్మబద్ధమైన దానిని తప్పకుండా నెరవేర్చవలసిన అవసరం లేదని వారు అర్థం చేసుకున్నారు. సమయం, సందర్భం, ప్రాంతం వంటి వాటిని కూడ తప్పకుండా పరిగణలోకి తీసుకోవలసి ఉంటుంది. ఒకవేళ ఒక ధర్మబద్ధమైన పనిని చేసినచో అయిష్టత ఏర్పడుచున్నచో అట్టి పనిని వదిలివేయడమే చాలా ఉత్తమం. ఉదా॥ ఉల్లిపాయలు తినడం ధర్మబద్ధమే. కాని మస్జిద్‌కు ఉల్లిపాయలు తిని రావడాన్ని నిషేదించడం జరిగింది. ఎందుకనగా అక్కడి ప్రజలకు ఉల్లివాసనతో ఇబ్బంది కల్గుతుంది. అదే విధముగా ఆకుపచ్చ, పసుపు పచ్చ రంగులు గల దుస్తువులను ధరించడం వంటివి మానవుని కొరకు ధర్మబద్ధమైనవి. కాని ఏ మిత్రుడైన ఈ పసుపు పచ్చ రంగు చొక్కా కొనుగోలు చేయమని చెప్పినచో ఆ రంగు నాకు నచ్చలేదని అతడు సమాధానం ఇవ్వవచ్చును. ఇప్పుడు ఒకరికి అది ధర్మబద్ధమే కావచ్చును. అతని ఇష్టానికి అనుగుణముగా ఉండవచ్చును. అతని మనస్సును ఆకర్షించవచ్చును. (కాని అందరికి ఇష్టం ఉండదు కదా!). అదే విధముగా చూసినచో అల్లాహ్ తాలా ధర్మబద్ధమైన మరియు పరిశుభ్రమైన పదార్థాములను భుజించుము అని ఆదేశించాడు. అయినా కూడ కొందరు వంకాయ తినరు, కొందరు సోరకాయ తినరు, ఒకవేళ వారిని మీరు ఎందుకు వంకాయను తినరు? అని అడిగినచో, అది నాకు ఇష్టం లేదు అని అతడు సమాధానం ఇవ్వవచ్చును. మరొకవ్యక్తిని మీరు ఎందుకు సోరకాయను తినరు? అని అడిగినచో అతడు నా భార్యకు ఆ కూర ఇష్టం ఉండదు అని చెప్పవచ్చును. అదే విధముగా ఎవరైన ఇంటిని నిర్మించుకొనుచున్నచో వారు తమ అభిరుచి మేరకు, తమ ఇష్టానుసారంగా నిర్మించుకోవచ్చును. కొందరు ఒకే భవనంలా నిర్మించుకుంటారు. కొందరు రెండు అంతస్థుల భవనాన్ని నిర్మించుకుంటారు, మరి కొందరు మూడు అంతస్థుల భావనాన్ని నిర్మించుకుంటారు. కొందరు ఇంటిలో పూల తోటను పెంచుకుంటారు. మరి కొందరు పూల తోటను ఇష్టపడరు. ఇప్పుడు ఇవన్నియు ధర్మబద్ధమైనవే. కాని అందరు వాటి అన్నింటిని ఆచరించరు. దాని అర్థమేమనగా, ధర్మబద్ధమైన ప్రతి పనిని తప్పకుండా చేయాలని అర్తం కాదు. కాని ఎప్పుడైతే భార్యకు విడాకులు ఇచ్చే పరిస్థితియే వచ్చినచో వెంటనే భార్యకు విడాకులు ఇవ్వడం ధర్మసమ్మతమే కదా? అని మాట్లాడుతుంటారు. వెంటనే ముందు వెనక ఆలోచించకుండా విడాకులు ఇస్తుంటారు. నిజానికి ధర్మబద్ధమైన ఎన్నో విషయాలను మానవుడు కొన్నింటిని తన కోసం, మరికొన్నింటిని తన మిత్రుల కోసం, ఇంకా కొన్నింటిని సమాజం కొరకు అప్పుడప్పుడు వదిలివేస్తుంటాడు. వాస్తవానికి ఇలాంటి సందర్భాలలో ఇక విశ్వాసి ఆయా ధర్మబద్ధమైన వాటిని తన అల్లాహ్ కొరకు వదిలి వేయుటకు సిద్ధపడుతుంటాడు. పైగా ఈ పని చేసినచో నా అల్లాహ్ నా పట్ల అయిష్టతను చూపుతాడు కావున నేను ఈ పనిని చేయను అని ఆలోచిస్తాడు.

అందుకే విడాకులను సర్వసాధారణం చేయడం ధర్మం, మార్గదర్శకం అనిపించుకోదు. నిజానికి విడాకుల నుండి కాపాడుటకు చేయు ప్రయత్నమే ధర్మం, మార్గదర్శకం అవుతుంది. ధర్మబద్ధమనగా, నీవు కోరుకున్నచో ఆ పనిని చేయవచ్చును. చట్టపరంగా ఎలాంటి అటంకం ఉండదు. కాని మీరు ఇతరుల మనోభావాలను, ఇతర అభిప్రాయాలను, ఇతరుల ప్రేమను, ఇతరుల అభిమానంను కూడ దృష్టి యందుంచుకోవాలి. ఏ ధర్మబద్ధమైన పనులు చేయడం వలన ఇతరుల అభిప్రాయాలు, ఇతరుల మనోభావాలు, ఇతరుల ప్రేమాభిమానాలు దెబ్బతింటాయెూ ఆ పనులు సంపూర్ణమైన ధర్మబద్ధత పనులు కాజాలవు. అవి ఒకవైపు ధర్మబద్ధమై ఉండవచ్చును కాని మరోవైపు అధర్మబద్ధమై ఉండవచ్చును.

# జుమా ప్రసంగము

ఈ రోజులలో వివిధ జమాఅత్‌లలో ముస్లిహ్ మౌవూద్ రోజును పురస్కరించుకొని అనగా అల్లాహ్ తఆలా హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఒక వాగ్దాత కుమారున్ని అందించెదను అనే వార్త కల్గియున్న భవిష్యవాణిని ఆధారం చేసుకొని సభలు నిర్వహించ బడుచున్నవి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఏదో ఒక సామాన్యమైన ఆత్మను కోరలేదు. ఒక సంకేతమును కోరడం జరిగింది. అందుకు సమాధానంగా అనేక విశిష్టతలు గల కుమారుని జననంను గురించి అల్లాహ్ తఆలా వార్తనందించెను. దీర్ఘ ఆయుష్షు పొందు, చాలా వివేకము, విజ్ఞత గల, అద్భుత వైభవము, గొప్ప స్థాయి, అంతస్థులు పొందు మహా గొప్ప కుమారుని గురించి వార్త అందించబడెను. జాతులు అతనిచే శుభములు పొందును. అతడు బాహ్యాంతర విద్యలతో పూరించబడును. దైవ శాసనము అనగా పవిత్ర ఖుర్ఆన్ ఘనత, ఆంతర్య జ్ఞానము అతనికి ప్రసాదించబడును. ఈ దైవ ప్రసాదిత జ్ఞానము వలన అతడు పవిత్ర ఖుర్ఆన్‌నకు గొప్ప సేవలందించు అనుగ్రహము పొందును. తద్వారా దైవ శాసన స్థాయి ప్రపంచమునకు తెలిసిపోవును. అతడు ఖైదీలకు ఊరట కల్పించును. అప్పుడు ప్రపంచములో విధ్వంసమేర్పడును. అనగా అతని జీవితములో ప్రపంచ యుద్ధములు సంభవించును. అవి ప్రపంచమును దహనం చేయును. అతడు భూమి అంచుల వరకు ఖ్యాతి గడించును."

ఈ కాలములో వారు చేసిన ధార్మిక సేవలు, వారి ఉత్సాహము, వివేకము, ఆధ్యాత్మిక పెరుగుదలను చూచి "అతడు వేగంగా పెరుగును" అను భవిష్యవాణి పదాలు వారి పట్ల పూర్తి అగుచున్నట్లు వారే అందకు అర్హులని కనిపించుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇదే ధార్మిక ఉత్సాహమును చూచిరి. ఒక సందర్భములో వారి(అ)ట్లనిరి. మహ్మూద్‌లో కనిపించుచున్న ధార్మిక ఉత్సాహము వలన అతని కొరకు కొన్ని సార్లు నేను దుఆ చేస్తాను."

వారు మరల రోధించునట్టి మరొక సందర్భము కూడ గలదు. ఆ సందర్భమును విన్నచో పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు. ఎలాంటి బాధ లేకున్నను అంతగా రోధించే వ్యక్తిత్వం గల వారిని చూసినచో ఈ బాలునికి ఏమైంది?, రాత్రి వేళ మేల్కొనుచు రాహస్యముగా నమాజ్‌లు చేస్తూ తన పోషకుని సన్నిదిలో కన్నీలు పెట్టుకుంటూ తమ అమాయక కన్నీటితో సజ్దా ప్రదేశాన్ని తడుపుతూ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది?. అని పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.

ఈ రోజులలో వివిధ జమాఅత్‌లలో ముస్లిహ్ మౌవూద్ రోజును పురస్కరించుకొని అనగా అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు ఒక వాగ్దాత కుమారున్ని అందించెదను అనే వార్త కల్గియున్న భవిష్యవాణిని ఆధారం చేసుకొని సభలు నిర్వహించ బడుచున్నవి. ఆ కుమారునికి ప్రత్యేక విశిష్టతలు ప్రసాదించబడునని కూడ అల్లాహ్ తఆలా తెలిపెను. అతడు ధార్మిక సేవకుడగును. దీర్ఘ ఆయుష్షును పొందును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యసాధనను పూర్తి చేయును. 20 ఫిబ్రవరి 1886 తేదీన ఈ భవిష్యవాణి చేయబడెను. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు సహకరించినాడనుటకు, మరియు వారి సత్యతకు ఈ భవిష్యవాణి ఒక గొప్ప సాక్ష్యము. ఆ బాలుడు నిర్ణయించబడిన సమయానికే అనగా 12 జనవరి 1889 తేదీన జన్మించెను. ఆ బాలునికి మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ అని నామకరణం చేయడమైనది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పరమపదించిన తర్వాత అల్లాహ్ తఆలా వీరిని ఖలీఫాగా నియమించెను.

ఇప్పుడు నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు గారి కొన్ని జీవిత ఘట్టాలను, వారే ఆ భవిష్యవాణికి అర్హులైన వారని నిర్ధారించే కొన్ని కథనాలను మీ ముందు ప్రస్తావించెదను. కాని అంతకన్న ముందు ఈ భవిష్యవాణి ప్రాముఖ్యత, నిజాయితిలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఉపదేశములను మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను. ఈ భవిష్యవాణి కేవలం ఒక కుమారుడికి సంబంధించినది మాత్రమే కాదు. ఇదొక ఒక అద్భుత ఆధ్యాత్మిక విప్లవమునకు నాంది పలుకబోవుచున్న ఒక గొప్ప కుమారుని జననంను గురించి చేయబడిన ఈ భవిష్యవాణి ఇది. ఈ అంశంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమపై ఆరోపణలు సంధించు వారికి ఇచ్చినటువంటి సమాధానాలను నేను మీముందు వినిపిస్తాను. వాటిని వారి (అ) పదాలలో చదివి వినిపించెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. "ఇక్కడ కన్నులు తెరచి చూడదలచిన దేమనగా ఇది కేవలం భవిష్యవాణి మాత్రమే కాదని, కనికరము గల అల్లాహ్, కరుణామయుడు, దయాసాగరుడైన మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సత్యము, వైభవమును బహిర్గతపరచుటకు దీనిని ఒక ఆకాశ సంకేతముగా చూపెను. వాస్తవానికి ఈ సంకేతము ఒక చనిపోయిన వారికి ప్రాణం పోయడం కన్న వంద రెట్లు ఎక్కువైనది, గొప్పది, ఉన్నతమైనది, పరిపూర్ణమైనది, అద్భుతమైనది, సంపూర్ణమైనది. ఎందుకనగా శవమునకు ప్రాణం పోయడంలోని వాస్తవమేమనగా అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆ చేసి ఒక ఆత్మను తిరిగి రప్పించుటయే అగును. హజ్రత్ మసీహ్ మరియు ఇతర ప్రవక్తలు కూడ ఇలా చనిపోయిన వారిని మరల బ్రతికించినట్లు బైబిల్‌లో లిఖించబడినది. మన వ్యతిరేకులకు ఇందుకు కావలసిన ఆధారములు అధికముగా లభించును. న్యాయబద్ధముగా చూసినచో, ఆలోచనల పరంగా, ఆధారాల పరంగా చూసినను అలా బ్రతికించిన వారు కేవలం కొన్ని నిమిషాల వరకు మాత్రమే జీవించి ఉంటారు. మరల వారు తమ బంధువులను రెట్టింపు దు:ఖమునకు గురి చేసి ఈ ప్రపంచములో నుండి వెళ్ళిపోవుదురు. అలాంటి వారు ప్రపంచమునకు వచ్చినచో వారితో ప్రపంచానికి ఎలాంటి లాభము ఉండదు, స్వయముగా వారికి కూడ ఎలాంటి సుఖ శాంతులు లభించవు. వారి బంధువులకు కూడ స్వచ్ఛమైన ఆనందము లభించదు. కావున ఒకవేళ హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం దుఆల వలన ఏ ఆత్మ అయినా తిరిగి వచ్చినచో వాస్తవానికి అలాంటి ఆత్మ వచ్చినను, రాకున్నను సమానమే అగును. ఒకవేళ ఆ ఆత్మ తిరిగి వచ్చి చాలా సంవత్సరముల వరకు శరీరంలో ఉన్నచో అట్టి అసమర్థ ఆత్మ వలన ఒక ప్రాపంచిక, దుష్టస్వభావం కలిగి ప్రజలలో ఒకడిగా ఉన్నటు వంటి ఒక వ్యక్తికి ఎలాంటి లాభంను చేకూర్చగలదు. కాని ఈ ఇచట మాత్రం ....... " వారు (అ) భవిష్యవాణిని గూర్చి తెల్పుచున్నారు. ఒకవేళ గతంలో ప్రవక్తల ఆత్మలు తిరిగి వచ్చినచో లేదా ఒక మృతిని శరీరంలోకి ఆత్మ తిరిగి వచ్చినచో అది కేవలం తాత్కాలికము మాత్రమే. వారందరు కేవలం ఒక సాధారణ వ్యక్తులుగానే ఉండేవారు. కాని వారు (అ) ఇట్లు తెల్పిరి. "......ఈ విషయములో దైవానుగ్రహంతో, ఉపకారంతో హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం శుభముతో దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన అల్లాహ్ తఆలా నా దుఆలను స్వీకరించి ఒక శుభకరమైన ఆత్మను నాకు ప్రసాదించునని వాగ్దానము చేసెను. ఫలితముగా ఆ ఆత్మ బాహ్యాంతర శుభములు ప్రపంచమంతటా వ్యాపిచెందును. కావున చూడడానికి ఈ సంకేతము మరణించిన వారికి ప్రాణం పోసిన దానితో సమానముగా కనిపించినను కాని పరిశీలన దృష్టితో చూసినచో మృతులకు జీవం పోసిన దాని కన్న ఎన్నో రెట్లు గొప్పది. మృతుని ఆత్మ కూడ దుఆ వలన తిరిగి వస్తుంది. కావున ఇక్కడ కూడ దుఆలతోనే ఒక ఆత్మను యాచించడం జరిగింది. " వారు (అ) ఇట్లనిరి. బాలుని కొరకు దుఆ చేయడం జరిగింది. ఆ దుఆలతోనే ఒక ఆత్మను యాచించడం జరిగింది. " కాని ఆ ఆత్మకు ఈ ఆత్మకు లక్షల మైళ్ళ వ్యత్యాసం గలదు. ముసల్మానులలో అంతర్గతముగా భ్రష్టత్వమును స్వీకరించిన వారికి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అద్భుతాల వెలుగులను చూసినచో ఆనందం కలుగదు. ఇలా ఎందుకు జరిగింది?. అని బాధ పడుతుంటారు. " (మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 114-115 ఇష్తిహారాత్ వాజిబుల్ ఇజ్‌హార్ 22 మార్చి 1886).

తబ్లీఘ్ రిసాలత్‌లో వారు (అ) ఇట్లు తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ఏదో ఒక సామాన్యమైన ఆత్మను కోరలేదు. ఒక

సంకేతమును కోరడం జరిగింది. అందుకు సమాధానంగా అనేక విశిష్టతలు గల కుమారుని జననంను గురించి అల్లాహ్ తఆలా వార్తనందించెను. దీర్ఘ ఆయుష్షు పొందు, చాలా వివేకము, విజ్ఞత గల, అద్భుత వైభవము, గొప్ప స్థాయి, అంతస్థులు పొందు మహా గొప్ప కుమారుని గురించి వార్త అందించబడెను. జాతులు అతనిచే శుభములు పొందును. అతడు బాహ్యాంతర విద్యలతో పూరించబడును. దైవ శాసనము అనగా పవిత్ర ఖుర్ఆన్ ఘనత, ఆంతర్య జ్ఞానము అతనికి ప్రసాదించబడును. ఈ దైవ ప్రసాదిత జ్ఞానము వలన అతడు పవిత్ర ఖుర్ఆన్‌నకు గొప్ప సేవలందించు అనుగ్రహము పొందును. తద్వారా దైవ శాసన స్థాయి ప్రపంచమునకు తెలిసిపోవును. అతడు ఖైదీలకు ఊరట కల్పించును. అప్పుడు ప్రపంచములో విధ్వంసమేర్పడును. అనగా అతని జీవితములో ప్రపంచ యుద్ధములు సంభవించును. అవి ప్రపంచమును దహనం చేయును. అతడు భూమి అంచుల వరకు ఖ్యాతి గడించును." (సవానే ఫజలే ఉమర్ (రజి) సంపుటి 1, పుట 53-54).

మనము చూసినచో హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) కాలంలోనే అంతర్జాతీయ వినాశకాలు ప్రపంచ యుద్ధముల రూపంలో బహిర్గతమయ్యాయి. పెద్ద పెద్దవి రెండు ప్రపంచ యుద్ధాలు సంభవించినవి. మరల వారు ఖ్యాతి గడించు అంశంను చూసినచో వారు తమ జీవితంలో నూతన మిషన్ హౌజ్‌లు, ప్రచార కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూలలో ఇస్లాం సందేశంను అందించి భూమి అంచుల వరకు ఖ్యాతిని గడించిరి. ఈ భవిష్యవాణి ప్రకారంగా చూసినచో ఈ పరంపర నేటికి కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు నేను ముందుగా తెల్పినట్లు హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జీవిత చరిత్రలోని కొన్ని అంశాలను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.

వారి విద్యాభ్యాసము గుర్చి చూసినచో, పవిత్ర ఖుర్ఆన్ అనువాద రహితముగా చదివిన తర్వాత వారు పాఠశాలలో చేరి సంప్రదాయ విద్యాభ్యాసము చేయు అనుగ్రహమును పొందిరి. ఇంటి వద్ద కూడ ఉపాధ్యాయులచే ఉర్దు, ఆంగ్లము గురించి ప్రత్యేక తరగతుల ద్వారా విద్యనభ్యసించిరి. ఇందుకోసం పీర్ మన్జూర్ అహ్మద్ రజియల్లాహు తాలా అనుహు గారు కొంత కాలం వారికి ఉర్దు బోధించిరి. అనగా ఇంటి వద్ద ప్రత్యేక తరగతులు బోధించుటకు నియమించిన ఉపాధ్యాయులలో పీర్ మన్జూర్ అహ్మద్ గారు ఒకరు. వీరు చాలా కాలం వరకు ఉర్దును బోధించిరి. కొంత కాలం వరకు మౌల్వీ షేర్ అలీ రజియల్లాహు గారు వారికి ఆంగ్ల పాఠములు కూడ బోధించిరి. కాని ఈ తరగతులన్ని ఏ ప్రాంతములో ఏ పరిస్థితులలో బోధించబడ్డాయో తెల్పుతూ హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఫజలే ఉమర్ చరిత్రను వ్రాసిన సందర్భములో ఈ విధముగా తెల్పిరి. ఇది కూడ ఒక అద్భుతము. విద్యాభ్యాసము ఏ విధముగా కొనసాగుచుండెనో స్వయముగా హ్రజత్ సాహెబ్జాదా మిర్జా మహమూద్ అహ్మద్ గారి పదాలలో విన్నచో ఇంకా బాగుండును. మనం హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ పదాలలోనే విందాము. వారిట్లు వ్రాసిరి. "నా విద్యాభ్యాస విషయంలో హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారు అందరికంటే ఎక్కువ ఉపకారము చేసిరి. వారు వైద్యులైనందున నేను పుస్తకమును ఎక్కువ సమయం చూడలేనని వారికి తెలిసియుండెను. కావున వారు అవలంభించిన పద్ధతి ఏమనగా నన్ను వారు తమ వద్ద కూర్చోబెట్టుకొని మియా నేను చదువుతాను, నీవు వినమని నాతో అనేవారు. దీనికి కారణమేమనగా బాల్యములో నా కనులలో గడ్డలైనవి. వరుసగా 3,4 సంవత్సరములు నా కనులు మండుచుండేవి. ఈ గడ్డల వలన నా చూపు శాశ్వతంగా పోవునని వైద్యులు కూడ చెప్పిరి. అందుకని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా ఆరోగ్యము కోసం ప్రత్యేకించి దుఆలు చేయడం ప్రారంభించిరి. పైగా వారు (అ) ఉపవాసములు కూడ ఉండేవారు. ఆ సమయంలో వారు (అ) ఎన్ని ఉపవాసాలు ఉన్నారో నాకు ఖచ్చితముగా గుర్తుకు లేదు. బహుశా మూడు లేదా ఏడు ఉపవాసాలు వారు (అ) ఉండవచ్చును. వారు చివరి ఉపవాసమును వారు (అ) విడిచి పెట్టు సమయంలో అనగా వారు ఇఫ్తార్ చేయుసమయంలో ఏదో ఒక పదార్థంను వారు తమ నోటిలో వేసుకొనిరి. ఒక్కసారిగా నేను కన్నులు తెరచి చూడసాగాను. నాకు కనిపిస్తుందని కూడ నేను అరిచాను. కాని ఈ వ్యాధి ముదిరినందున, వరుసగా ఈ వ్యాధి తిరగబడినందున నా ఒక కన్ను చూపు పూర్తిగా తగ్గిపోయినది. ఇందువల్లనే నా ఎడమ కన్నులో చూపు లేదు. నేను దారి చూడగలను కాని పుస్తకము చదవలేను. రెండు మూడు ఫీట్ల దూరంలో ఎవరైన తెలసిన వారు కూర్చొని ఉన్నచో వారిని నేను చూడగానే గుర్తుపట్టగలను. కాని పరిచయం లేని వ్యక్తి ఎవరైన కూర్చొని యున్నచో అతనిని గుర్తించడం చాలా కష్టమవుతుంది. కేవలం కుడి కన్ను మాత్రం పనిచేయుచున్నది. అయినా కూడ అందులో గడ్డలు ఉన్నాయి. అవి ఎంతగా బాధిస్తాయనగా ఎన్నో రాత్రులు నేను నిద్రపోకుండా గడిపాను. నా చదువు నా ఇష్టాను సారంగా కొనసాగుతుందని, ఇతడు ఎంతవరకు చదువ దలచినచో అంత వరకే చదువించడం, ఒకవేళ చదవలేని స్థితి ఏర్పడినచో అతనిపై ఒత్తడి చేయకుము. ఎందుకనగా ఇతని ఆరోగ్యం చదువుకునేంత భారంను మోయలేదని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపాధ్యాయులకు ముందే తెలియజేసినారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పదే పదే నాతో ఇట్లనేవారు. నువ్వు పవిత్ర ఖుర్ఆన్ అనువాదము, బుఖారి హ్రజత్ మౌల్వీ గారితో చదువుకొనుము. వైద్యము మన వంశ వృత్తి అయినందున కొంచెం వైద్యము కూడ చదువుకో అని వారు నాకు చెప్పియుండిరి.". వారిట్లనిరి. "మాస్టర్ ఫఖీరుల్లాహ్ గారు మాకు గణితము బోధించేవారు. పిల్లలకు బోధించుటకు వారు బోర్డుపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవారు. కాని నాకు చూపు తక్కువగా ఉండడం వలన అవి నాకు కనిపించేవి కావు. ఎందుకనగా నా చూపుకన్న దూరంగా బోర్డు ఉండేది. పైగా నేను చాలా సేపు కేవలం బోర్డునే చూసుకుంటూ ఉండాలంటే అదికూడ సాధ్యమయ్యేది కాదు. ఎందుకనగా కన్నులు ఇబ్బందికి గురి అయ్యేవి. అందుకోసం నేను క్లాస్‌లో కూర్చోవడంను వృదా అని భావించేవాడిని. ఇష్టం వచ్చినప్పుడు స్కూల్‌కు వెళ్ళేవాడిని, ఇష్టం వచ్చినప్పుడు స్కూల్ వదిలిసేవాడిని. ఈ క్రమంలోనే మాస్టర్ ఫఖీరుల్లాహ్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం వద్దకు వచ్చి హుజూర్! ఇతడు బొత్తిగా చదవడం లేదు, పాఠశాలకు క్రమంగా రావడం లేదని నా గురించి ఫిర్యాదు చేసిరి. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇంకా ఇట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం వద్దకు మాస్టర్ గారు వచ్చి ఈ ఫిర్యాదు చేసినప్పుడు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం ఇప్పుడు ఎంత కోపము చేస్తారోనని భయపడి నేను దాక్కొంటిని. కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం ఈ ఫిర్యాదు విని ఇట్లనిరి. మీరు బాలుని బాగోగులు చూస్తున్నందున మీకు కృతజ్ఞతలు. అప్పుడప్పుడు ఇతడు పాఠశాల వస్తున్నాడని విని నాకు ఆనందము కలుగుచున్నది. ఇతడు అప్పుడప్పుడు పాఠశాల రావడం చాలా మంచి విషయము. ఎందుకనగా ఇతని ఆరోగ్యము వలన ఇతను చదువుకొనుటకు అనర్హుడు. అనంతరం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సం చిరునవ్వుతో ఇట్లనిరి. ఇతనిచే కిరాణ దుకాణము తెరిచే ఉద్ధేశము లేదు, అలాంటప్పుడు ఇతనికి గణితము నేర్పించి చేసేదేమిటి? గణితము ఇతనికి వచ్చినా రాకపోయినా ఇబ్బందేమి లేదు. అనంతరం ఇట్లనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం లేదా వారి అనుచరులు ఏ గణితము నేర్చుకున్నారు. ఇతడు పాఠశాలకు వచ్చినచో మంచిది. రానిచో ఇతన్ని బలవంతము చేయరాదు. ఇది విని మాస్టర్ గారు తిరిగి వెళ్లిపోయిరి. ఈ వెసులుబాటుతో నేను మరింత అలసటను ప్రదర్శించినాను. కావున పాఠశాలకు పోవడమే మానేసితిని. నెలకొక్కసారి లేదా రెండుసార్లు పోయేవాడిని. ఈ విధంగా నేను చదువుకున్నాను. వాస్తవానికి నా పరిస్థితి మంచిగా లేకుండెను. బాల్యములో కంటి నొప్పితో పాటు కాలేయము కూడ చెడిపోయెను. ఆరు నెలల వరకు వరుసగా నాకు పెసరి పప్పు రసము లేదా ఆకు కూరల రసము త్రాగించేవారు. దీనికి తోడు పిత్తాశయము కూడ పెరిగిపోయెను. నా పిత్తాశయము చోట రెడ్ ఆయుడ్ ఆఫ్ మర్కరితో మర్ధన చేసేవారు. ఇదే విధంగా స్వరంపై కూడ మర్ధన చేసేవారు. ఎందుకనగా నాకు స్వరములో కూడ గడ్డలయ్యేది. సారాంశమేమనగా కనులలో గడ్డలు, కాలేయ వ్యాధితో పాటు జ్వరము ఒకసారి మొదలైనచో ఆరు నెలల వరకు తగ్గేది కాదు. ఇతడు చదువుకున్నంత చదువుకోవడమే మేలు. చదువు గురించి ఇతన్ని బలవంతము చేయరాదని ఉపాధ్యాయులు నిర్ణయించుటను చూచినచో నా విద్య సామర్థత ఏమిటో ప్రతి ఒక్కరు అంచనా వేయవచ్చును."

మరల ఇట్లనిరి. "ఒకసారి మా తాతాగారు (అమ్మతండ్రి) హ్రజత్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అనుహు గారు నాకు ఉర్దు పరీక్ష పెట్టిరి." హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ గారు ఈ విధముగా వ్రాసిరి," ఇప్పటికి నా వ్రాత చాలా గజిబిజిగా ఉంటుంది. ఆ కాలంలో ఇంకా గజిబిజిగా ఉండేది. నేను ఏమి వ్రాసానో వారు అర్థం చేసుకొనుటకు చాలా ప్రయత్నం చేశారు. కాని నా వ్రాతను వారు అర్థం చేసుకోలేక పోయారు. " నా బాల్యంలో నాతోటి పిల్లల వ్రాత నాకన్న చాలా బాగుండేది. నా వ్రాత కేవలం నా కుమార్తె అయిన అమతుర్రషీద్ వ్రాతను పోలి ఉంటుంది. ఆమే వ్రాసిన దానిని అర్థం చేసుకోలేక ఒకవేళ అమతుర్రషీద్‌యే స్వయముగా ఏమి వ్రాసినదో చదివి వినిపించినచో ఒక రూపాయి బహుమానంను కూడ ప్రకటించాము. అదే పరిస్థితి ఆ కాలంలో నాది కూడ ఉండేది. కొన్ని సార్లు నేను వ్రాసిన దానినే నేను చదువలేక పోయేవాడిని. మీరు సాహెబ్ నా పరీక్ష పేపరును చూడగానే చాలా ఆవేశంనకు లోనై ఎంతో కోపంతో ఇది చదువురాని వారు వ్రాసే వ్రాతలు అని మందలించిరి. వారు చాలా ఆవేశపరులు. ఆ ఆవేశంతోనే వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరుకొనిరి. ఆ సమయంలో నేను కూడ ఇంట్లోనే ఉన్నాను. పైగా వారంటే మొదటి నుండి నాకు భయము ఉండేది. కావున వారు హ్రజత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం వద్దకు ఫిర్యాదు చేయుటకు వచ్చినప్పుడు ఇప్పుడు ఏమి జరుగుతుందో అని చాలా భయం వేసింది. మొత్తానికి మీరు సాహెబ్ గారు వచ్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో మహమూద్ చదువు విషయంలో మీరు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆవేధనను వ్యక్తపర్చిరి. ఆపై ఇట్లనెను. నేను అతనికి ఉర్దులో పరీక్ష పెట్టాను. అతని వ్రాతను చూడండి ఎవరికి కూడ సరిగా అర్థం కావడం లేదు. అంతే ఉత్సామాంతో వారు మరల హ్రజత్ మసీహ్ మౌవూద్‌తో ఇట్లనిరి. మీరు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. పిల్లవాడి వయస్సు వృధా అవుతున్నది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీర్ సాహెబ్ గారు ఈ విధముగా ఆవేశంతో ఉండడంను చూసి వెంటనే మౌల్వీ సాహెబ్‌ను పిలిపించమని ఆదేశించిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఏదేని సమస్య ఎదురైనచో వెంటనే మౌల్వీ సాహెబ్‌ను అనగా హ్రజత్ ఖలీఫతుల్

మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహును పిలిపించేవారు. హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు నాపై చాలా ప్రేమను చూపించేవారు. మౌల్వీ సాహెబ్‌గారు వెంటనే వచ్చిరి. అలవాటు ప్రకారం తలను క్రిందికి దించి ఒక ప్రక్కకు నిలబడిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో ఇట్లనిరి. మౌల్వీ సాహెబ్! నేను మిమ్ములను ఎందుకు పిలిపించాను అంటే మహమూద్ వ్రాసిన వ్రాతను ఎవరు చదువలేక పోవుచున్నారట. కావున అతనిని మళ్ళి పరీక్షించాలని నేను భావిస్తున్నాను అని తెల్పిరి.” వీరు (రజి) మరల ఇట్లనిరి. “ ఆ తరువాత హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పెన్ను తీసుకొని ఒకటి రెండు వరసలు వ్రాసి దానిని చూసి వ్రాయమని నాకు ఇచ్చిరి. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాతో తీసుకునే పరీక్ష ఇదియే. నేను ఎంతో జాగ్రతగా దానిని చూస్తు వ్రాసుకుంటు వెళ్ళాను. మొదటిది ఆ వరసలు చాలా పెద్దవి ఏమి కావు. రెండవది నేను చూసి వ్రాయడం. చూసి వ్రాయడం చాలా సులువు. ఎందుకనగా అసలు ముందు ఉంటుంది. అందుకే నేను చాలా నెమ్మదిగా జాగ్రతగా చూసి వ్రాసాను. అలీఫ్ మరియు బ వంటి పదాలు చాలా బాగా వ్రాసాను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా వ్రాతను చూసి ఇలా అనిరి. మీర్ సాహెబ్ గారి మాటల వలన నాకు చాలా ఆందోళన కల్గింది. వాస్తవానికి ఈ బాలుని వ్రాత నా వ్రాతను పోలి యున్నది. హ్రజత్ కలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) మొదటి నుండి నాన్ను పొగుడే పనిలో ఉండిరి. కావున వారు కూడ ఇట్లనిరి. హుజూర్ ! మీర్ సాహెబ్ గారు చాలా తొందర పడుతుంటారు. వాస్తవానికి మహమూద్ వ్రాత చాలా బాగుంది.

హ్రజత్ ఖలీఫా అవ్వల్ నాతో సదా ఇట్లనేవారు. నీవు స్వయంగా చదువుకొనుటకు నీ ఆరోగ్యము సహకరించదు. కనుక నువ్వు నావద్దకు వచ్చినచో నేను చదువుతాను నువ్వు వినవచ్చును. ఈ విధముగానే వారు చాలా కష్టపడి నాకు మొదట ఖుర్‌ఆన్ నేర్పించిరి. అనంతరం బుఖారి చదివించిరి. వారు నాకు కొద్ది కొద్దిగా ఖుర్‌ఆన్ నేర్పలేదు. వారు అవలంభించిన పద్ధతి ఏమనగా వారు ఖుర్‌ఆన్ చదువుచు అనువాదము కూడ చెప్పేవారు. ఏదైనా అనివార్యమైన విషయము యున్నచో వివరించేవారు. లేనిచో త్వర త్వరగా చదువుతూ పోయేవారు. వారు మూడు నెలల్లో నాకు ఖుర్‌ఆన్ మొత్తం నేర్పించిరి. ఆ తరువాత మధ్య మధ్యలో సెలవులు ఇచ్చేవారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత హ్రజత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) నాతో ఇట్లనిరి. మియా! కనీసం బుఖారి అయినా నావద్ద పూర్తిగా నేర్చుకొనుము. వాస్తవానికి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి వద్ద ఖుర్‌ఆన్ మరియు బుఖారి నేర్చుకొమ్మని నాకు సూచించిన విషయమును నేను వారితో ముందుగానే చెప్పాను. ఈ క్రమంలోనే నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సజీవంగా ఉన్న కాలం నుండే వారి వద్ద ఖుర్‌ఆన్ మరియు బుఖారి నేర్చుకోవడం ప్రారంభించాను. కాని మధ్య మధ్యలో క్లాసులకు వెళ్ళక పోవడం వలన పూర్తి కాలేకపోయింది. అదే విధముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశంతోనే నేను వారి వద్ద వైద్య విద్యను కూడ చదువుకున్నాను. ఈ వైద్య విధ్య నేను మరియు మీర్ ఇస్‌హాఖ్ గారు ఒకే రోజు నేర్చుకోవడం ప్రారంభించాము. మరల వారు (రజి) ఇట్లు తెల్పిరి. మీర్ సాహెబ్ చూసిన ఒక పని మా ఇంట్లో చాలా చెప్పుదగినదిగా మారింది. రెండవ రోజు (అనగా మొదటి రోజు పాఠం నేర్చుకున్న తరువాత రోజు) మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ (రజి) గారు తమ తల్లి గారితో ఇలా విన్నవించుకొనిరి. అమ్మా జాన్ ఉదయం నన్ను త్వరగా నిద్ర లేపుము. ఎందుకనగా మౌల్వీ గారు వైద్యశాలకు చాలా ఆలస్యముగా వస్తున్నారు. కావున నేను త్వరగా వెళ్ళి రోగులకు మందులు ఇచ్చెదను అని అనిరి. వాస్తవానికి వారు కేవలం ఒక రోజు మాత్రమే వైద్య పాఠం నేర్చుకొనిరి.

మొత్తానికి నేను వారి (రజి) నుండి వైద్య అభ్యాసం కూడ చేశాను, పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ కూడ చదివాను. వారు (రజి) పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణను కేవలం రెండు నెలల్లో నాకు నేర్పించిరి. వారు (రజి)నన్ను తమ వద్ద కూర్చోబెట్టుకొని ఒకసారి అర్ధ భాగము మరోసారి మొత్తం భాగము అనువాదముతో సహా చదివి వినిపించేవారు. కొన్ని సూక్తులకు వివరణ కూడ చెప్పేవారు. ఇదే విధముగా బుఖారి కూడ రెండు, మూడు నెలల్లో ముగించిరి. వారు (రజి) ఒకసారి రమజాన్ మాసంలో పూర్తి ఖుర్‌ఆన్ పాఠములను బోధించిరి. అందులో నేను కూడ పాల్గొన్నాను. కొన్ని అరబ్బీ పత్రికలు కూడ నేను వారి (రజి) ద్వారా చదువడం నేరుకున్నాను. ఈ విధముగా నా విద్యాభ్యాసము కొనసాగెను. కాని నేను నా విద్యాభ్యాసం పూర్తి చేసిన రోజులలోనే అల్లాహ్ తాలా ఒక స్వప్నంను నాకు చూపించెను. ” అది నా విజ్ఞాన అభివృద్ధికి చెందినది. (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 104-109)

వారి (రజి) విజ్ఞానమును, వారు విద్యను నేర్చుకున్న విధానంను మనము చూసే ఉన్నాము. కాని అల్లాహ్ తఆలా వారికి చదివించినట్లు వారి ఉపన్యాసములు, వారి ప్రసంగములు, వారి రచనలు, వారు చేసిన పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణలు సాక్ష్యముగా యున్నవి. నిజానికి ఇది చాలా గొప్ప నిదర్శనం. భవిష్యవాణికి సత్య నిదర్శనం. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములో 1906 సం॥లో జరిగిన జల్స సాలానాలో వారు మొదటి సారి ప్రజల సమక్షములో ఉపన్యాము చేసిరి. వారు చేసిన విజ్ఞాన మరియు వికాసవంతమైన ఉపన్యాసం ప్రజలపై ఎంతటి ప్రభావాన్ని చూపిందో తెలుసుకొనుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రముఖ అనుచరులు, వక్త, కవి అయినటు వంటి హ్రజత్ ఖాజి ముహమ్మద్ జహూరుద్దీన్ అక్మల్ గారి మాటలలో విన్నచో మనకు అర్ధమవుతుంది. వారిట్లు తెల్పిరి. “ప్రవక్తృత్వ బురుజుపై గల ప్రకాశవంతమైన నక్షత్రము, సందేశహరునిచే వెలువడిన గొప్ప వజ్రము మహ్‌మూద్ సల్లమహుల్లాహ్ గారు అన్యారాధన అనే అంశముపై ప్రసంగించుటకు నిలిచినప్పుడు ఎంత సాహిత్యము ప్రవహించుచుండెనో ఏమి చెప్పగలను. ఇంత చిన్న వయసులో ఇంత పరిపక్వత చెందిన ఆలోచనలు నిజంగా మహిమ కంటే తక్కువేమి కాదు. నా దృష్టిలో ఇది కూడ హుజూర్ అలైహిస్సలాం సత్యమునకు ఒక నిదర్శనము. మసీహ్ అలైహిస్సలాంచే చక్కదిద్దబడిన వజ్రము గొప్ప స్థాయికి చేరినదని ఈ ఒక్క ఉపన్యాసం ద్వారనే ఇట్టే అర్ధమవుచున్నది. ఆధ్యాత్మిక విశిష్టతల గురించి వారు ఎంతో అద్భుతంగా ప్రసంగించారు.”
(అల్ హఖమ్, జనవరి 10, 1907, జూబ్లీ సంఖ్య 1939) (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 121-122)

ఈ కాలములో వారు చేసిన ధార్మిక సేవలు, వారి ఉత్సాహము, వివేకము, ఆధ్యాత్మిక పెరుగుదలను చూచి “అతడు వేగంగా పెరుగును” అను భవిష్యవాణి పదాలు వారి పట్ల పూర్తి అగుచున్నట్లు వారే అందకు అర్హులని కనిపించుచుండెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఇదే ధార్మిక ఉత్సాహమును చూచిరి. ఒక సందర్భములో వారి(అ)ట్లనిరి. మహ్‌మూద్‌లో కనిపించుచున్న ధార్మిక ఉత్సాహము వలన అతని కొరకు కొన్ని సార్లు నేను దుఆ చేస్తాను.” (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 26).

ఇవి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదాలు. నిశ్చయముగా ఏ కుమారుడిని గూర్చి భవిష్యవాణి చేయడం జరిగిందో ఆ కుమారుడు ఇతడే కావాలని, అతనిపై నీ దయానుగ్రహపు వర్షం అధికము కావాలని, అన్ని శుభవార్తలు అతని హక్కులో పూర్తి కావాలని అల్లాహ్ తాలాతో దుఆ చేసి ఉండవచ్చును.

హ్రజత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ్రాబె రచించిన జీవిత చరిత్రలో ఒక చోట వారిట్లు వ్రాసిరి. ప్రథమ ఖిలాఫత్ ఆరంభములో హ్రజత్ మిర్జా బషీరుద్దీన్ గారి వయసు 19 సం॥లుండెను. హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు పరమపదించినప్పుడు వారు తమ 26వ సం॥లోకి అడుగుపెట్టిరి. ఈ నవయువకునిగా వారి చేసిన ప్రసంగములు, రచనలోనుండి కొన్నింటిని ఉదాహరణలుగా ప్రవేశపెట్టెదను. వారి ఆలోచనలు, భావాలలో ఒక గొప్ప ఆలోచనాకర్తకు వుండాల్సిన పరిపక్వత వచ్చెను. వారి పదాలు విచిత్రమైన ప్రభావము, వినమ్రత, తియ్యదనము కలిగి వుండేవి. మాటలలో కృత్రిమము కనిపించేది కాదు. రచనలు కూడ అనవసర విషయాలతో పవిత్రముగా యుండేది. ఉపన్యాసము సహజ పద్ధతిలో కొనసాగేది. రచనలో సాహిత్యము ఉప్పొంగేది. ఈ రెండు పవిత్ర ఖుర్‌ఆన్ విజ్ఞాన, జ్ఞాన నీటితో నిండి మనసు, మెదడును పదును చేసేది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత 19 సం॥ల వయసులోనే వారు చేసిన మొదటి ఉపన్యాసము గురించి హ్రజత్ మౌల్వీ షేర్ అలి రజియల్లాహు తఆలా ఇట్లనిరి. ఈ వ్యాసములో నేనొక సంఘటన హ్రజత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు మొదటి ప్రసంగము గురించి చెప్పదలచతిని. వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత మొదటి జల్స సాలానాలో ఉపన్యసించిరి. హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) అనుహు గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత నిర్వహించిన మొదటి జల్సా సాలానలో ప్రసంగించిరి. ఈ జల్సా మదర్స అహ్మదియ్య ప్రాంగణములో నిర్వహించబడెను. వేదికపై హుజూర్‌కు కుడి వైపున హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు ఆసీనులై యుండిరి. ప్రస్తావించ దగ్గ రెండు విషయములు ఈ ఉపన్యాసము గురించి గలవు. మౌల్వీ షేర్ అలీ గారు ఈ విధముగా వ్రాసారు. మొదటి విషయమేమనగా అప్పుడు వారి ధ్వని, వారి పద్ధతి, వారి స్వరము, వారి ఉపన్యాస విధానము పూర్తిగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధ్వని, ఉపన్యాస పద్ధతితో ఎంతగా పోలియుండెననగా కొద్ది కాలము క్రితమే మాతో దూరమైన హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జ్ఞాపకమొచ్చిరి. గ్రామోఫోన్ ద్వారా దూరమున్న వ్యక్తి పిలుపు వినిపించినట్లే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధ్వని వాగ్దత్త కుమారుని పెదవులచే వినిపించుచున్నందున అక్కడున్న సభికులందరు కంటతడి పెట్టిరి. కంటతడిపెట్టిన వారిలో నేను కూడ యుంటిని. ఒకవేళ మానవుని ఆత్మ మరొకరిలో ప్రవేశించునది నిజమే అయినచో ఆ సమయంలోహ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆత్మ హుజూర్ (రజి)పై అవతరిస్తూ ఉండవచ్చును. తద్వారా ఇతడే నా వాగ్దాత కేమారుడని, ఇతడిని ఒక కరుణామయ సంకేతముగా అనుగ్రహించడం జరిగిందని, అతడు అందచందాలలో నీ పోలికను పోలి ఉండునని తెల్పినట్లు నిరూపిత మవుచుండెను.

రెండవ విషయమేమనగా జీవితాంతం పవిత్ర ఖుర్‌ఆన్ గురించి గ్రహించిన, పవిత్ర ఖుర్‌ఆన్ తమ ఆధ్యాత్మిక ఆహారముగా మార్చుకున్న వ్యక్తి అనగా హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ఉపన్యాసము ముగిసిన తర్వాత ఇట్లనిరి. మియా గారు వెలువడించిన విశ్లేషణ నా కొరకు కూడ క్రొత్తగా యుండెను. మౌల్వీ గారు ఇట్లు వ్రాసిరి. ఇది జమాఅత్ సభ్యుల ముందు వారి (రజి) చేసిన మొదటి ఉ

పన్యాసం, వారు తమ మొదటి ఉపన్యాసంలోనే పవిత్ర ఖుర్ఆన్ యొక్క విజ్ఞాన వివేకములతో నిండి యుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తరువాత వారు ఈ అశేష విజ్ఞానాన్ని ప్రసంగించిరి. దీనిని గూర్చి ఖుర్ఆన్ విజ్ఞానం గల మహాత్ముడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు వంటి వారు కూడ ఎంతో క్రొత్తగా ఉన్నాయని కూడ అంగీకరించినారు. ఈ విజ్ఞానము ఈ నవయువకునికి ఎవరు నేర్పించినారు. ఈ విజ్ఞానం, వివేకం ఆ కాలంలో ఈ నవ యువకునికి ఎవరు నేర్పించారు. ఖుర్ఆన్‌లో హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం గురించి తెల్పినవాడే అతనికి నేర్పించెను. وَلَمَّا بَلَغَ اَشُدَّهٗۤ اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا ؕ وَكَذٰلِكَ نَجْزِى الْمُحْسِنِيْنَ (యూసుఫ్:23) అనగా "అతడు యుక్త వయస్సునకు చేరినప్పుడు మేమతనికి వివేకము, జ్ఞానము ప్రసాదించితిమి. మేలు చేయువారికి మేము ఈ విధముగనే ప్రతిఫలము నొసంగెదము" అని చెప్పిన అల్లాహ్‌యే నేర్పించెను. వారు సాధారణ వివేకము, విజ్ఞాన విషయములు మాత్రమే చెప్పలేదు. పవిత్ర ఖుర్ఆన్ విభిన్న విజ్ఞానములను వారు వెల్లడించిరి. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. لَا يَمَسُّهٗۤ اِلَّا الْمُطَهَّرُوْنَ అనగా పవిత్రులు తప్ప దానిని ఎవరు ముట్టుకోలేరు. బాల్యపు దశ దాటగానే పవిత్ర ఖుర్ఆన్ నూతన, మహిమాన్విత విజ్ఞానములను ప్రజల ముందు చెప్పడం మొదలు పెట్టిరి. బాల్యమును కూడ అల్లాహ్ తఆలా ప్రత్యేక శిక్షణలో వారు గడిపినారని, బాల్యము నుండే వారు పవిత్రులలో చేరిరనుటకు ఇదొక స్పష్టమైన సాక్ష్యము. (సవానే ఫజలే ఉమర్ సంపుటి1, పుట 217-219).

వారి జీవితంను గూర్చి ఒక అహ్మదీయేతర పత్రిక కారుడి అభిప్రాయమును చదవండి. ఈ విషయాన్ని ప్రస్తావించుటకు ముందు వారు ఆ పత్రికా కారుడిని గూర్చి ఇలా వ్రాసిరి. " మార్చి 1913లో ఒక అహ్మదీయేతర పత్రికాకారుడు ముహమ్మద్ అస్లం సాహెబ్ అమృతసర్ గారు ఖాదియాన్‌కు వచ్చిరి. కొన్ని రోజులు బస చేసి తిరిగి వెళ్ళిపోయిరి. వారు జమాఅత్‌ను చాలా దగ్గరగా ఆధ్యాయణం చేసిన తరువాత వారు ప్రభావంతులై ఒక అభిప్రాయమును వెల్లడించిరి. వారు హజ్రత్ సాహెబ్జాదా వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి. హజ్రత్ సాహెబ్జాదా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ గారిని కలిసి చాలా సంతోషమైనది. సహెబ్జాద గారు చాలా సున్నిత స్వభావులు, నిరాడంబర జీవితమును కొనసాగించువారు. ఉత్సాహవంతులు, చాలా వరకు సమస్యలను అర్థం చేసుకొను వారు. ఇది గాకుండా సాహెబ్జాదా గారితో నేను భారతదేశ భవిష్యత్తును గూర్చి చర్చించుకున్నప్పుడు వారు గతంలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పరిణామాలను దృష్టియందుంచుకొని వారు తమ అభిప్రాయమును తెల్పినారు. ఆ అభిప్రాయం ఎంతో అమోఘమైనది." ఇది ఖిలాఫత్‌కు పూర్వపు జరిగిన విషయం. 1913లో జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (రజి) కాలంలో జరిగిన అంశం ఇది. మరల వారిట్లు వ్రాసిరి. " సాహెబ్జాదా సాహెబ్ గారు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో కనీసం ఒక వారం రోజులైన ఖాదియాన్‌లో ఉండమని కోరడమైనది. వారు పదే పదే కోరినప్పటికి నేను వారి కోరికను మన్నించలేక పోయాను. కాని సాహెబ్జాద గారి ఆ దూరదృష్టి, కరుణ స్వభావంను చూసి నేను ధన్యుడనైనాను. సాహెబ్జాదా సాహెబ్ గారి కృషి, నిష్టాపరత, వారి విశాల దృక్పథం, నిరాడంబరత ఎల్లప్పుడు నాకు గుర్తుంటాయి." (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 324)

బాల్యములో వారి ప్రార్థన ప్రామాణికము ఎట్లుండెను. దీని గురించి వారి బాల్య ఉపాధ్యాయులైన హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ (రజి)గారు తమ అభిప్రాయములను వ్యక్త పర్చుతూ తమ పదాలలో ఇలా తెల్పినారు. వారిట్లనిరి. " ఈ భవదీయుడు 1890 చివరిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినాడు కావున ఆనాటి నుండి హుజూర్ గారి గృహమునకు ప్రతి రోజు రాకపోకలు కొనసాగిస్తూ ఉండేవాడిని. నేను ధైర్యవంతుడైన హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ (రజి) గారిని బాల్యం నుండే వారు ఏ విధముగా మొహమాటంగా ఉండేవారు, ఎంత స్వచ్ఛతతో ఉండేవారు, వారి నిజాయితి, వారికి ధర్మము పట్ల గల ఆసక్తిని ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక కార్య కలాపాలలో బాల్యం నుండే వీరు ఎంతో ఆసక్తిని చూపేవారు. నమాజ్‌ల కొరకు వీరు పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో జామి మస్జిద్‌కు వెళ్ళేవారు, జుమ ప్రసంగములు వినేవారు. వారు పది సంవత్సారాల వయస్సులో ఉండగా చోటు చేసుకున్న ఒక విషయం నాకు నేటికి గుర్తున్నది. వారు మస్జిద్ అక్సాలో నమాజ్ కొరకు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట నిలబడి ఉన్నారు. సజ్దాలో చాలా బాగా ఏడ్చారు. బాల్యం నుండే వారికి అల్లాహ్‌పై అతని ప్రవక్తలపై చాలా ప్రేమాభిమానాలు గౌరవాలు ఉండేవి." (సవానే ఫజలే ఉమర్, సంపుటి 1, పుట 116-117)

వారు మరల రోధించునట్టి మరొక సందర్భము కూడ గలదు. ఆ సందర్భమును విన్నచో పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు. ఎలాంటి బాధ లేకున్నను అంతగా రోధించే వ్యక్తిత్వం గల వారిని చూసినచో ఈ బాలునికి ఏమైంది?, రాత్రి వేళ మేల్కొనుచు రాహస్యముగా నమాజ్‌లు చేస్తూ తన పోషకుని సన్నిదిలో కన్నీలు పెట్టుకుంటూ తమ అమాయక కన్నీటితో సజ్దా ప్రదేశాన్ని తడుపుతూ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది?. అని పెద్దలు కూడ ఆశ్చర్యమును వ్యక్తపర్చుదురు.

హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ రహ్మహుల్లాహు తాలా గారు జీవిత చరిత్ర రచించుచున్నప్పుడు ఇలా వ్రాసిరి. ఈ ఆశ్చర్యమునే షేక్ గులాం అహ్మద్ వాఇజ్ రజియల్లాహ్ అనుహు గారి హృదయంలో కల్గినది. వారు ఒక నూతన అహ్మదీయ ముస్లిములు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తములపై బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించిరి. స్వచ్ఛతలో, విశ్వాసంలో ఎంతటి ప్రగతిని సాధించారనగా వారు ఆరాధనలలో, దుఆలలో ఎంతో గొప్ప స్థాయికి చేరుకొనిరి. వారికి సత్య స్వప్నములు కూడ వచ్చేవి. దైవ సువార్తవాణులు కూడ అందేవి. మహోన్నతులలో వారు కూడ లెక్కించబడుదురు. షేక్ గులాం అహ్మద్ గారు ఇట్లు తెల్పిరి. "నేటి రాత్రి నేను మస్జిద్ ముబారక్‌లో గడపాలని, తద్వారా ఒంటరిగా నా యజమానితో తోచినది యాచించుతానని నిర్ణయించుకొని మస్జిద్‌లో ప్రవేశించితిని. కాని నేను మస్జిద్‌లోకి ప్రవేశించేసరికి ఒక వ్యక్తి సాష్టాంగములో వుండడంను చూచితిని. అతడు ఎంతో దుఃఖముతో దుఆ చేయుచుండెను. అతని ఈ దుఃఖము వలన నేను నమాజ్ చదవలేక పోతిని. ఆ వ్యక్తి దుఆ కూడ నాపై ప్రభావము చూపుచుండెను. అందువలన నేను కూడ దుఆ చేయడం ప్రారంభించాను. ఆ దుఆలో నేను ఓ అల్లాహ్! ఈ వ్యక్తి అడుగుచున్నది ఇతనికి ఇచ్చివేయమని కోరుకున్నాను. తల లైకి లేపినచో ఎవరో చూడాలని నేను ఎదురు చూస్తూ చూస్తూ నిలబడి అలసిపోతిని. వారు నా కన్న ఎంత ముందుగా మస్జిద్‌కు వచ్చారో నేను ఖచ్చితముగా చెప్పలేను. కాని వారు తల పైకి లేపగా వారు హజ్రత్ మియాఁ మహ్మూద్ అని నేను గుర్తించితిని. నేను అస్సలాము అలైకుమ్ అని చెప్పి చేయి కలిపి అల్లాహ్ తఆలాతో ఏమి అడిగినారని ప్రశ్నించితిని. వారిట్లనిరి. నా కనుల ముందు ఇస్లాంను బ్రతికించి నాకు చూపమని నేనడిగితిని. అని చెప్పి వారు లోనికి వెళ్లిపోయిరి. ఈ చిన్న వయసులోనే ఇస్లాం విజయ దినమును చూచుటకు వారి హృదయములో ఇంత వ్యాకులత యున్నందునే అది ఫలములు అందించసాగెను. కావున అల్లాహ్ తఆలా వారికి యవ్వనములోనే ఖిలాఫత్ బాధ్యతను అప్పగించెను. (సవానే ఫజలే ఉమర్ (రజి) సంపుటి 1, పుట 151).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి. తష్‌హీజుల్ అజ్‌హాన్‌లో తమ ఒక దుఆను వ్రాసిరి. దీనిని వారు 1909 సం॥లో వ్రాసిరి. వారు ఈ దుఆకు ముందు రమజాన్ మాసపు శుభములను గూర్చి వివరించిన తరువాత ఇలా వ్రాసిరి. " నేను తష్‌హీజుల్ అజ్‌హాన్ కొరకు నా డెస్క్‌లో ఒక వ్యాసమును వేదుకుచుండగా నాకు ఒక కాగితపు ముక్క దొరికింది. అందులో నేను గత సంవత్సరము రమజాన్ మాసంలో చేసిన ఒక దుఆ గలదు. ఈ దుఆ చేయాలని, ఆ తరువాత నా జమాఅత్ సభ్యులతో కూడ ఈ దుఆను చేయించాలని నాలో ఒక గట్టి ఆకాంక్ష కల్గినది. ఎవరి దుఆ ఆమోదించ బడుతుందో, ఏ సమయంలో దేవుని అనుగ్రహం మన జమాఅత్‌పైన ఒక ప్రత్యేక రూపంలో అవతరిస్తుందో ఎవరికి తెలుసు. నేను నా మనస్సులో గల బాధను మీకు తెలియజేయుటకు ఆ దుఆను ఇక్కడ వ్రాస్తున్నాను. ఫలితముగా ఏ ఒక్క స్వచ్ఛ స్వభావుని మనస్సులోనైన ఉత్తేజం ఉప్పొంగునని, వారు తమ సంరక్షకుని ఆస్థానంలో తన కోసం తమ జమాఅత్ సభ్యుల కోసం మనస్ఫూర్తిగా దుఆ చేయుదురని ఆశిస్తున్నాను. ఇదే నా అసలు ఉద్దేశం. ఆ దుఆ ఈవిధముగా గలదు.

ఓ నా యజమాని, సర్వాధికారైన దైవమా!, నా ప్రిమమైన నాయకుడా, నా మార్గదర్శకుడా!, ఓ భూమ్యాకాశముల సృష్టికర్త! ఆదమ్ నుండి హజ్రత్ ఈసా వరకు లక్షల మంది సన్మార్గం చూపువారిని, కోట్లాది మంది మార్గదర్శకులను ఈ భూమండలంపైకి పంపిన ఓదైవమా!, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వంటి ఒక గొప్ప ఆదర్శవంతమైన సందేశహరుడిని అవతరింపజేసిన ఉన్నత, గొప్పస్థాయి గలవాడా! మసీహ్ వంటి ఒక మార్గదర్శకుడిని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసులలో అవతరింపజేసిన ఓ కరుణామయుడా!, ఓ తేజస్సును సృష్టించు వాడా!, ఓ అంధాకారమును అంతం చేయువాడా!, నీ ఆస్థానములో , కేవలం నీ ఆస్థానంలోనే నాలాంటి దీన దాసుడు మోకరిల్లును. నా ఆర్తనాదాలను ఆలకించుము, మరియు స్వీకరించుము అని వేడుకొనును. ఎందుకనగా నీ వాగ్దానాలే నాకు ధైర్యాన్ని చేకూర్చాయి. నీ ముందే కొన్నింటిని యాచించాలని ప్రోత్సహించాయి. నాకు ఉనికే లేకున్నను నీవు కల్పించావు. నాకంటూ రూపం లేకున్నను నీవే రూపాన్నిచ్చావు. నా మనుగడ కోసం కోట్లాది కారకాలను సమకూర్చావు. నా మంచి చెడులను చూసుకోవడం కోసం, నా అవసరాలను గూర్చి నేను తెలుసుకోవడానికి ముందే నాకోసం నీవు కోట్లాది మానవులను సృష్టించావు. నా కోసం బాధపడే మనషులను సృష్టించావు. ఆ తరువాత నాకు ఉన్నత స్థాయిని అందించావు. నా కొరకు సంపదను వృద్ధి చేశావు. ఓనా ప్రాణమా!, ఓ నా ప్రాణమా!, ఆదమ్‌ను నా తండ్రివి కమ్మని, హవ్వాను నా తల్లివి కమ్మని నీవే ఆదేశించావు. నీ ఆస్థానంలో గౌరవించబడే నీ దాసులలో నుండి ఒక దాసుడిని కేవలం నాలాంటి అర్థరహితుడి, అవివేకుడి, అజ్ఞాన మానవుడి కొరకు నీ ఆస్థానములో సిఫారిస్సు చేయుటకు, నా దయను నా వరకు అందించుటకు ఏర్పాటు చేసినావు. నేను పాపత్ముడిని నీవే నా పాపాలను కప్పి పుచ్చావు. నేను దోషిని నీవు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 13-20 - FEB - 2025 Issue No - 07-08

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

నన్ను క్షమించావు. అన్ని కష్టాలలో, దు:ఖాలలో నీవు నాకు తోడుగా నిలిచావు. నేను ఆపదలో చిక్కుకున్న ప్రతిసారి నీవే నాకు సహాయమును అందించావు. నేను మార్గభ్రష్టత్వపు మార్గం వైపు మరలుచుండగా నీవే నా హస్తమును పట్టుకున్నావు. నేను అల్లరి చేసినప్పటికి నీవు మన్నించావు. నేను దూరంగా వెళ్ళినప్పటికి నీవు నాకు దగ్గరికి వచ్చావు. నేను నీ పేరును కూడ మరిచిపోయాను, కాని నీవు నన్ను గుర్తు పెట్టుకున్నావు. నా తల్లి దండ్రులు, బంధువు మిత్రులు, స్నేహితులు కష్టాల కడలిలో ఒంటిరిగా వదిలినప్పుడు నీవే నీ అద్భుత శక్తిని ప్రదర్శిస్తూ నాకు సహకరించావు. నేను బాధపడు చుండగా నీవే నన్ను నవ్వించావు. నేను మనోధైర్యమును కోల్పోయినప్పుడు నీవే నాకు మనోధైర్యమును నింపినావు. నేను ఏడుస్తుండగా నీవే నన్ను ఓదార్చావు. నీ ఎడబాటుతో ఎవరైన ఆందోళన చెందుతారు, కాని నీవే నాకు నీ రూపాన్ని చూపించావు. నీవు నాతో వాగ్దానము చేశావు. వాటిని నెరవేర్చావు. ఏనాడు కూడ నీవు నా వాగ్దానాలను నెరవేర్చుటలో అలసత్వం ప్రదర్శించలేదు. నేను కూడ నాతో వాగ్దానములు చేశాను, కాని వాటిని నెరవేర్చలేదు. అయినా కూడ నీవు వాటిని పట్టించుకోలేదు. నాకన్న పెద్ద పాపాత్ముడు మరొకరు ఉన్నారని నేను భావించడం లేదు. నాలాంటి పాపాత్మునిపై నీవు చూపిన కరుణను మించి ఇతరులపై కరుణను చూపినట్లు నేను ఎక్కడ చూడలేదు. నీలాంటి ప్రేమ స్వభావుడు మరెవరు ఉండరు.” అల్లాహ్ తాలాను ఉద్దేశించి ఇలా అనిరి. “ నీలాంటి ప్రేమ స్వభావుడు మరెవరు ఉండరు. నేను నీ ఆస్థానంలో చేరి ఆర్జించి, వేడుకొనిన ప్రతిసారి నీవు నా పిలుపును ఆలకించి, స్వీకరించావు. నీవు నా ఆవేధ భరిత దుఆను రద్దు చేసినట్లు నేను ఎన్నడు చూడలేదు. కావున ఓ అల్లాహ్! నేను అతి వినయముతో, బాధాతప్త హృదయముతో, నిజమైన వ్యాకులతతో నీ ఆస్థానములో సాష్టాంగము అగుచు ఇట్లు వేడుకొంటున్నాను. నా దుఆను విని నా కోరికను పూర్తి చేయుము. ఓ నా పవిత్రమైన అల్లాహ్! నా జాతి నాశనమగుచున్నది, దానిని రక్షించుము. తమ హృదయములను, మనసులను పవిత్రముగా చేసుకోక, నీ ప్రేమలో లీనము కాని వారు అహ్మదీయుల నబడినను వారితో నాకేమి సంబంధము. కావున ఓ నా పోషకుడా! తమ గుణములు దయామయుడు, పరమకారుణ్యమూర్తిని ఉద్రేకింపజేసి వారిని పవిత్రులగా చేయుము. అనుచరుల వంటి ఉత్సాహము, ఉద్రేకము వారిలో పుట్టించుము. వారు నీ ధర్మము కొరకు కలత చెందేటట్లు చేయుము. వారి కర్మలు వారి మాటల కంటే ఎక్కువ గొప్పగా, పవిత్రముగా కావలెను. వారు నీ ప్రియమైన ముఖము కొరకు త్యాగములు సమర్పింతురు గాక! నబీ కరీం కొరకు త్యాగమగుదురు గాక! నీ మసీహ్ దుఆలు వారి పక్షమున పూర్తి అగుగాక! వారి పవిత్రమైన, స్వచ్ఛమైన బోధన వారి హృదయములో నాటుకుపోవును గాక! ఓ నా అల్లాహ్! వారిని అన్ని రకాల బాధలు, ఇబ్బందుల నుండి రక్షించుము. విభిన్న రకాల ఆపదల నుండి వారిని రక్షించుము. వారిలో గొప్ప గొప్ప సత్యవంతులను పుట్టించుము. నీవు ఇష్టపడిన జాతిగా వారు మారుదురు గాక! నీవు తన కొరకు ప్రత్యేకించుకున్న ....జాతిగా వీరు సిద్ధమగుదురు గాక! షైతాన్ పట్టు నుండి వీరు దూరముందురు గాక! వారిపై సదా దేవదూతలు అవతరించుదురుగాక! ఈ జాతిని ధార్మికముగా, ప్రాపంచికముగా శుభ సూచికమగా మార్చుము. ఆమీన్ సుమ్మ ఆమీన్ యా రబ్బల్ ఆలమీన్. (సవానే ఫజలే ఉమర్ సంపుటి 1, పుట 309-312)

నేను తెల్పినట్లుగా ఇది 1909నాటి దుఆ. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు అనుహు ఖిలాఫత్ కాలంలో వారికి 20 సంవత్సరాల వయస్సు మాత్రమే ఉండెను. ఆ వయస్సులో కూడ వారికి ధర్మము పట్ల, వారి జాతి వారిపట్ల ఒక ఆవేధన ఉండేది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమును వ్యాపింపజేయునట్టి, మరియు వారి స్వచ్ఛమైన దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లక్ష్యమును నేరవేర్చుటకు రాత్రింభవళ్ళను ఏకం చేసి తమ వాగ్దాలన్నింటిని నెరవేర్చి అల్లాహ్ సన్నిదికి తిరిగి చేరుకున్న వారి ఆత్మపై అల్లాహ్ తఆలా వేలాది కరుణలు కురిపించుగాక! వారు చేసిన ఈ బాధతప్త దుఆను అర్థము చేసుకొని, దుఆ చేయు భాగ్యమును, అహ్మది అయిన ఉద్దేశమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!. (ఆమీన్).

(2వ పేజి తరువాత) వారు జన్మించిన తరువాతయే అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను గూర్చి సదుద్దేశమును కల్గియున్న ప్రజలు, మరియు హుజూర్ అలైంహిస్సలాతు వస్సలాం గారి రచనలు, భవిష్యవాణులు, సంకేతాలతో ప్రభావితులైనవారు అల్లాహ్ తాలా హుజూర్‌ను మానవ సంస్కరణార్థం పంపించాడని భావించేవారు. అందుకే తమ మీ బైఅత్‌లోకి తీసుకొమ్మని వారు పదే పదే హుజూర్ (అ)ను అభ్యర్థించేవారు. కాని హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రం “ బైఅత్ తీసుకొనుము అని ఇంకా నాకు ఆదేశం రాలేదు. దేవుని వైపు నుండి బైఅత్ తీసుకోమ్మనే ఆదేశం రానప్పుడు నేను ఎలా బైఅత్ తీసుకోగలను ” అని సమాధానం ఇచ్చేవారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జన్మించిన తరువాత దైవవాణి ద్వారా హుజూర్ (అ)కు బైఅత్ తీసుకొమ్మని అల్లాహ్ తాలా నుండి ఆదేశం అందినది. ఈ క్రమంలో ఈ దైవవాణి అవతరించింది. ఇస్‌నిల్ ఫుల్‌క బి అయునినా వవహ్‌యినా . అప్పుడు హుజూర్ (అ) ఒక ప్రకటనలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా జన్మించిన విషయాన్ని ప్రచురించారు. అంతేగాకా బైఅత్ చేయమని ఆహ్వానిస్తూ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు పునాధి వేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని జన్మించనంత వరకు అల్లాహ్ తాలా బైఅత్ పరంపరను దాటవేస్తూ వచ్చాడు. కాని వారు జన్మించిన వెంటనే బైఅత్ తీసుకొమ్మని ఆదేశించాడు. ఫలితముగా అహ్మదియ్య జమాఅత్‌కు పునాధి వేయడం జరిగింది. అలా వారి జననంతో అహ్మదియ్య జమాఅత్ ప్రారంభమైనది. ఇందులో ఒక విషయాన్ని గూర్చి కూడ సూచించడం జరిగింది. అదేమనగా జన్మించిన నూతన బాలుడికి అహ్మదియ్య జమాఅత్‌కు చాలా లోతైన అనుబంధం ఉన్నది. ఎందుకనగా ఇరువురి ప్రవేశం ఒకేసారి జరిగాయి. కావున తెలుసుకోవలసిన విషయమేమనగా, వారి ఉనికితో అహ్మదియ్య జమాఅత్ విడదీయరాని సత్సంబంధం ఉన్నది. కావున ఇరువురిని ఒకరి నుండి మరొకరిని వేరుగా భావించలేము. చివరిలోనేను ఒక విషయాన్ని ఇక్కడ తెలుపదలుచుకున్నాను. మనం అహ్మదీయేతరులతో “ మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను స్వీకరించడం ఎంత తప్పనిసరి అనగా వారి (అ) వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు పూర్తిగావించబడ్డాయి. పైగా వారి (అ) ఉనికియే హుజూర్ (స) సత్యతకు నిదర్శనం. దీని ద్వారానే మనం ఇస్లాం వ్యతిరేకులకు సత్యనిదర్శనాన్ని చూపిస్తాము. ” అని ఏ విధముగా చెబుతుంటామో,

అదే విధముగా మనం ఘైర్ ముబాయిన్ వ్యక్తులకు కూడ అల్లాహ్ తాలా హజ్రత్ ఫజ్‌లే ఉమర్ం రజి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి పూర్తి గావించబడింది. వారి సత్యనిదర్శనం కోసం ఒక గొప్ప సంకేతం బహిర్గతమైనది. అందువలన మీరు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిని సత్యవంతులని భావిస్తారు కావున ఈ సంకేతపు సత్యతను విశ్వసించండి, ఆపై ప్రపంచానికి కూడ తెలియజేయండి అని చెబుతాము. చూడండి! ఏ విధముగానైతే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్లసలాం గారి అత్యంత గొప్పదైన భవిష్యవాణిని తన మహత్యం ద్వారా పూర్తి చేసి వారి సత్యతకు ఒక ఆధారాన్ని ఇచ్చాడు. అతని ముందే ప్రతి దైవభక్తుని, దైవనిష్టాపరుని, పరిశీలనత్మాకులైన వారి మెడలు సాష్టాంగ పడుతుంటాయి. కాని ఒకవేళ మీరు మొండితనంతో, ఈర్ష్యతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ప్రకాశించు సంకేతాలను వ్యతిరేకించినచో మీరు దేవుని దృష్టిలో “ఏ విధముగానైతే అహ్మదీయేతరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి పూర్తి అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను వ్యతిరేకిస్తూ దేవుని సన్నిధిలో సమాధానం చెప్పవలసి ఉంటుందో, అదే విధముగా మీరు కూడ దేవుని దృష్టిలో సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యనిదర్శనంనకు ఒక వైభవోవంతమైన సాక్ష్యం.

**(అల్ ఫజల్ 20, ఫిబ్రవరి 1944)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz